ఈనాడు
నల్గొండ
సోమవారం 14 ఆగస్టు 2017 16 పేజీలు

కలిసిమెలిసి.. శాంతి కురిసి



కొందరు మతతత్వవాదుల వల్ల దేశంలో శాంతికి అవరోధం కల్గుతోందని జమియతే ఉలమాయే హింద్ జిల్లా అధ్యక్షుడు మౌలానా హెహసానోద్దీన్ ఆందోళన వ్యక్తంచేశారు. ఆదివారం నల్గొండలోని పాత కలెక్టరేట్ నుంచి పెద్ద గడియారం వరకు ముస్లిం సోదరులు శాంతి ర్యాలీ నిర్వహించారు.

-3లో...



నల్గొండలో సినీ ప్రముఖుల సందడి

11లో...



హిమాచల్‌ప్రదేశ్‌లో ప్రమాదం ఇరువురు మృతి

హిమాచల్‌ప్రదేశ్‌లో శనివారం జరిగిన ప్రమాదంలో యాదాద్రి భువనగిరి, నల్గొండ జిల్లాలకు చెందిన ఇరువురు మృతిచెందారు.



కొండల్‌రెడ్డి

వీరు ఎమ్మెల్సీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి చెందిన సంస్థలో మేనేజర్లుగా పనిచేస్తున్నారు. మృతుల్లో ఒకరు బీబీనగర్ మండలం జంపల్లికి చెందిన రాజిరెడ్డి కాగా, మరొకరు నార్కట్‌పల్లి మండలంలోని ఔరవాణి గ్రామానికి చెందిన దుబ్బాక కొండల్‌రెడ్డి. వీరు ప్రయాణిస్తున్న వాహనంపై కొండచరియలు విరిగిపడడంతో ఈ ఘటన జరిగింది.

- వివరాలు ప్రధాన సంచికలో

వర్షపాత లెక్కలు..

- పాత మండలాల్లోని వివరాలే కొత్తవాటికీ వర్తింపు
- ఆటోమేటిక్ యంత్రాల నిర్వహణ గాలికి
- కరవు పరిస్థితులు ఏర్పడితే నష్టపోనున్న రైతులు
- ఉన్నతాధికారులు దృష్టిసారిస్తేనే సమస్యకు పరిష్కారం




ఈనాడు – నల్గొండ

ఉమ్మడి జిల్లాల్లో వర్షపాత నమోదు అశాస్త్రీయంగా జరుగుతోంది. అతివృష్టి, అనావృష్టి పరిస్థితుల్లో కీలకంగా వ్యవహరించే వర్షపాత నమోదు కేంద్రాలు కొత్త మండలాల్లో ఏర్పాటు చేయకపోవడమే దీనికి కారణం. జిల్లాల పునర్విభజనలో భాగంగా పూర్వ నల్గొండ జిల్లా నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి మూడు జిల్లాలుగా విడిపోయింది. పాత 59 మండలాల్లో గుండాల మండలం జనగామ జిల్లాలో కలవగా... ప్రభుత్వం కొత్తగా మరో 12 మండలాలను ఏర్పాటు చేసింది. మండలాలు కొత్తవైనప్పటికీ పాత మండలాల్లోని వర్షపాత వివరాలను కొత్త వాటికి అన్వయిస్తున్నారు. దీంతో మండల కేంద్రంలో వర్షం పడి అదే మండలంలోని గ్రామాల్లో పడకున్నా అది పడినట్లు అధికారులు రికార్డులు తయారు చేస్తున్నారు. జిల్లా, మండలాల పునర్విభజన జరిగి అటుఇటుగా ఏడాది కావస్తున్నా కొత్త మండలాల్లో వర్షపాత నమోదు కేంద్రాలను ఏర్పాటుచేయకపోవడం (మిగతా 7లో)

❐ నల్గొండ జిల్లాలోని దామరచర్ల మండల కేంద్రంలో వర్షం పడితే అక్కడి నుంచి 18 కి.మీ. దూరంలోని కొత్త మండలం అడవిదేవులపల్లిలో కూడా వర్షం పడినట్లే. ఎందుకంటే దామరచర్ల తహసీల్దార్ కార్యాలయంలో ఉన్న వర్షపాత మాపిని గణాంకాలనే అడవిదేవులపల్లికీ వర్తింప చేస్తున్నారు అధికారులు.

❐ సూర్యాపేట జిల్లాలోని మేళ్లచెర్వు మండలం నుంచి కొత్తగా చింతలపాలెం మండలం ఏర్పడింది. ఈ రెండు ప్రాంతాల మధ్య దూరం 10 కి.మీ. మేళ్లచెర్వు మండలంలోని వర్షపాత నివేదికలనే చింతలపాలేనికి అధికారులు అన్వయిస్తున్నారు.



నూతనంగా ఏర్పాటైన మండలాలు

నల్గొండ జిల్లాలో..
మాడ్గులపల్లి, తిరుమలగిరి (సాగర్), కొండమల్లేపల్లి, అడవిదేవులపల్లి, నేరేడుగొమ్ము

సూర్యాపేట జిల్లాలో..
పాలకవీడు, అనంతగిరి, మద్దిరాల, నాగారం, మల్లారెడ్డిగూడెం (చింతలపాలెం)

యాదాద్రి భువనగిరి జిల్లాలో
అడ్డగూడూరు, మోటకొండూరు.

● గుండాల మండలం నూతనంగా ఏర్పాటైన జనగామ జిల్లాలో కలిసింది.



నల్గొండ కలెక్టర్ గౌరవ్ ఉప్పల్

ప్రభుత్వ కార్యక్రమాలపై మరింత దృష్టి

–గౌరవ్ ఉప్పల్, కలెక్టర్, నల్గొండ

“ ఆరోగ్య లక్ష్మీ పథకం అమల్లో మొదటి నుంచి వినూత్న పంథాలో నడుస్తున్నాం. ప్రభుత్వ వైద్యశాలలను బలోపేతం చేయటానికి తీవ్రంగా శ్రమిస్తున్నాం. పేదల నుంచి సంపన్నుల వరకు ఇక్కడే వైద్యం పొందేలా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. రాష్ట్రస్థాయిలో వచ్చిన ఈ అవార్డు నాకు మరింత ప్రోత్సాహాన్నిస్తుంది. రాబోయే రోజుల్లో మరెన్నో కార్యక్రమాలు చేయడానికి దోహదం చేస్తుంది. ”

జిల్లా పాలనాధికారులకు ఎక్సలెన్స్ అవార్డులు ...7లో



నీటి కళ.. మూసీ ఇలా

637 అడుగులకు పెరిగిన నీటిమట్టం


- వివరాలు 16లో

“ మహాత్మాగాంధీ యూనివర్సిటీ.. పేరు గొప్ప...తీరు దిబ్బలా తయారైంది. యూనివర్సిటీ అధికారులు ఎప్పుడు పరీక్షలు నిర్వహిస్తారో... ఎప్పుడు ఫలితాలు ప్రకటిస్తారో వారికే తెలియని పరిస్థితి. ఎంజీయూ పరీక్షల విభాగం పరీక్షల నిర్వహణ, ఫలితాల వెల్లడిలో యేటా వైఫల్యాల పరంపరను కొనసాగిస్తూనే ఉంది. ”

- నల్గొండ (ఎంజీయూ), న్యూస్‌టుడే..

ఏం జరుగుతుందో.. ఏమవుతుందో..?

★ బీఈడీ పరీక్షల నిర్వహణలో ఎంజీయూ అధికారుల వైఫల్యం
★ టెట్‌లో అర్హత సాధించిన విద్యార్థుల భవితవ్యం ప్రశ్నార్థకం
★ ఆందోళనలో రెండో సెమిస్టర్ విద్యార్థులు



మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం పరిధిలో 2015 నుంచి బీఈడీ సెమిస్టర్ విధానం అమల్లోకి వచ్చింది. నాటి నుంచి పరీక్షల నిర్వహణలో ఎంజీయూ పరీక్షల విభాగం విఫలమవుతోంది. 2015-17 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు ప్రస్తుతం నాలుగో సెమిస్టర్‌లో ఉన్నారు. కానీ వీరికి ఆయా సెమిస్టర్‌లో ఉన్న బ్యాక్‌లాగ్ పరీక్షలు రాసేందుకు సప్లిమెంటరీ పరీక్షలు ఇంకా నిర్వహించలేదు. వీరితో పాటు 2016-18 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు ప్రస్తుతం రెండో సెమిస్టర్‌లో ఉన్నారు. వీరికి ఈ ఏడాది మార్చిలోనే ప్రథమ సెమిస్టర్ పరీక్షలు నిర్వహించాలి.. కానీ అధికారులు నేటి (మిగతా 7లో)

బోనభాగ్యాలు



జిల్లాలోని పలు ప్రాంతాల్లో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలను సుందరంగా అలంకరించి ఊరేగించారు. అమ్మవారి ఆలయాల్లో నైవేద్యం సమర్పించారు. పోతరాజు, శివసత్తుల విన్యాసాలు అలరించాయి. - 11లో

వరంగల్‌లో ఆగష్టు 20న మున్నూరుకాపు వధూవరుల వివాహ పరిచయ వేదిక

మున్నూరుకాపు కమ్యూనిటీలో సంబంధాలను అన్వేషించే వారి సౌకర్యార్థం ఈనాడు పెళ్లిపందిరి.నెట్ వరంగల్‌లో ఆగష్టు 20న పరిచయవేదిక నిర్వహిస్తుంది.

వేదిక : హోటల్ వైష్ణవి గ్రాండ్, ఫాతిమా కాంప్లెక్స్, ఫాతిమానగర్, ఖాజీపేట్, వరంగల్.

ప్రత్యేకతలివీ.....

వధువు/వరుడు, వారి ఇష్టాఇష్టాల పరిచయం.

వధువు/వరుడు వివరాలతో కూడిన సి.డి. ఇవ్వబడును.

ఈనాడు పెళ్లిపందిరి.నెట్ వెబ్‌సైట్ ద్వారా మీకు నచ్చిన 10 'కాంటాక్ట్ నంబర్స్' 30 రోజుల కాల వ్యవధిలో పూర్తి ఉచితంగా చూసుకునే అవకాశం.

ఈనాడు పెళ్లిపందిరి.నెట్ ద్వారా వివాహం జరిగిన వారు 3 నెలల లోపు తెలియచేస్తే రూ॥ 2500/- విలువ గల గిఫ్ట్ కూపన్ అందచేయబడును.

పరిచయవేదికకు వచ్చిన వధువు/వరుడుతో కలిపి ముగ్గురు వ్యక్తులకు భోజన వసతి.

రిజిస్ట్రేషన్ల సంఖ్య పరిమితం. రుసుము రూ॥ 2100/-.

రిజిస్ట్రేషన్ కొరకు వచ్చునపుడు వధువు/వరుడుల ఐ.డి.ప్రూఫ్ (ఆధార్ కార్డ్/పాస్‌పోర్ట్/డ్రైవింగ్ లైసెన్స్/ఓటర్ కార్డ్) తీసుకురావాలి.

మరిన్ని వివరాలకు సంప్రదించండి : ఈనాడు ఆఫీస్, ఇంటి నెం. 1-8-205, బాలసముద్రం స్విమ్మింగ్ పూల్ దగ్గర, హన్మకొండ, వరంగల్. ఫోన్స్ : 8008550132, కరీంనగర్ : 8008551132, నిజామాబాద్ : 8008551131, ఖమ్మం : 8008550131, మహబూబ్‌నగర్ : 8008551130, సూర్యాపేట్ : 9177147543, హైదరాబాద్ : 9100058123.

వరుడు లేదా వధువులకు సంబంధించిన కార్డ్ సైజ్ ఫోటో తప్పక వెంట తీసుకురావాలి. నిరంతరం ప్రత్యక్ష సేవలు మరియు సమాచారం కోరువారికి నిర్ణీత రుసుముతో ప్యాకేజీలు కూడా లభ్యమవుతాయి.

రిజిస్ట్రేషన్స్ ఆన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చు.

www.eenadupellipandiri.net

ఆటోను ఢీకొట్టిన కారు

☛ ఐదుగురికి తీవ్ర గాయాలు

తిరుమలగిరి, న్యూస్‌టుడే: కారు ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొట్టడంతో ఐదుగురికి గాయాలైన సంఘటన ఆదివారం ఉదయం తిరుమలగిరిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తిరుమలగిరి నుంచి పాలకుర్తికి నలుగురు ప్రయాణికులను తీసుకొని వెళ్తున్న ఆటోను తిరుమలగిరి వశిష్ఠ పాఠశాల సమీపంలో ఎదురుగా వస్తున్న కారు అతివేగంగా ఆజాగ్రత్తగా ఆటోను ఢీకొట్టింది. ఆటో పల్టీ కొట్టి పక్కనే ఉన్న కంపచెట్లల్లో పడిపోయింది. ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఒకరి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం వరంగల్‌కు తరలించారు. సంఘటనా స్థలాన్ని తుంగతుర్తి సీఐ లక్ష్మణ్, ఎస్సై మహేష్ సందర్శించారు. ఆటోడ్రైవర్ బైరబోయిన నరేష్ తిరుమలగిరి ఠాణాలో ఫిర్యాదు చేశారు.



సాగర్ నీటిపై నైరాశ్యంలో రైతన్నలు

బోర్లు బావులే ఇక శరణ్యం..!

విత్తనాల పైనా నిరాసక్తే..

మిర్యాలగూడ టౌన్, న్యూస్‌టుడే: వర్షాభావ పరిస్థితులు అన్నదాతల ఆశలపై నీళ్లు చల్లుతున్నాయి. జలాశయాల్లో ఆశించిన మేర వరదనీరు రాకపోతుండటంతో రైతన్నలు సాగర్ నీటిపై అనుమానంతో ఉన్నారు. నిన్న మొన్నటి వరకు సాగర్ నీరు వచ్చే అవకాశాలున్నాయనుకున్న రైతులకు పరిస్థితులు పూర్తిగా సన్నగిల్లుతుండటంతో నిర్వేదంలో పడ్డారు. సాగర్ ఆయకట్టులో రైతులు ప్రస్తుత ఖరీఫ్‌లో విత్తనాల కొనుగోలుపై కూడా నిరాసక్తిని కనబరుస్తున్నారు. మిర్యాలగూడ డివిజన్‌కు పలు రకాల ఆరుతడి విత్తనాలు, వరి విత్తనాలను ప్రభుత్వం సరఫరా చేసినప్పటికీ కేటాయించిన విత్తనాల్లో సగం శాతం మేర కూడా ఇప్పటి వరకు రైతులు ఆయా రకాల విత్తనాలను కొనుగోలు చేయలేదు. వరితోపాటుగా జీలుగ, పెసర, కందులు, జనుము వంటి రకాల విత్తనాలను సబ్సిడీపై ఇస్తున్నప్పటికీ రైతులు చాలా వరకు వీటి కొనుగోలుపై ఆసక్తి కనబరచడం లేదు. కాలం కలిసొస్తుందో లేదో అన్న అనుమానాలతో రైతులు చాలా ప్రాంతాల్లో సాగుపట్ల ఆశలు వదులుకుంటున్నారు. బోర్లు బావుల కింద సాగు చేస్తున్న పలు ప్రాంతాల రైతులు స్వర్ణ, సోన వంటి ప్రయివేటు సన్నరకం వరి విత్తనాల పట్ల ఆసక్తి చూపుతున్నారు.

సాగర్ నిండేనా..?

గత రెండు సీజన్లుగా వారబందీ పద్ధతిలో ఇక్కడి ఆయకట్టుకు అధికారులు నీరందించారు. ఈ సారైనా జలాశయంలో సరిపడా నీరు వచ్చి చేరుతుందనుకున్న రైతుల ఆశలపై ప్రకృతి నీరు చల్లుతోంది. సాగర్ నిండేనా అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. కనీస నీటి మట్టానికి దిగువలో సుమారు 500 అడుగులకు చేరువలో సాగర్ జలాశయంలో నీరు పడిపోయి ఉండటంతో సీజన్ ముందుకు సాగేనా అనే సందిగ్ధంలో రైతులు ఉన్నారు.

బోర్లే శరణ్యం:

సాగర్ ఆయకట్టులో ఇక వ్యవసాయ పనులకు బోర్లు, బావులే రైతులకు శరణ్యంగా కనిపిస్తున్నాయి. ప్రస్తుతం ఆయకట్టులో బోర్లు బావుల కింద వ్యవసాయ పనులు జోరుగా సాగుతున్నాయి. వరిసాగుపై ఆసక్తి ఉన్న రైతులు గత కొద్ది రోజులుగా వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. బోర్లు, బావుల సహాయంతో తమకున్న దానిలో కనీసం రెండు మూడు ఎకరాల్లోనైనా వరిసాగు చేపట్టలన్న ఆలోచనతో ఆయకట్టు రైతులు ఉరుకులు పరుగులు పెడుతున్నారు. సాగర్ కాల్వల కింద బోర్ల ఆధారం లేని రైతులు మాత్రం సాగర్ నీటి కోసం ఎదురుచూపులు చూస్తున్నారు. వరి సాగుకు నార్లు పోసుకున్న రైతులు పొలాన్ని దమ్ము చేయడంతోపాటు వరి నాట్లకు పొలాలను సిద్ధం చేస్తున్నారు. కొందరు రైతులు సాగర్ నీటిపై ఆశలు వదులుకొని బోర్లు, బావులను ఆశ్రయిస్తుండగా మరి కొందరు రైతులు సాగర్ నీటి కోసం ఎదురు చూస్తున్నారు. చాలా ప్రాంతాల్లో నీటి ఆధారం లేని రైతులు నూతనంగా బోర్లు వేసుకుంటున్నారు.

ఇదీ కేటాయింపు:

విత్తనం	కేటాయింపు	ఇప్పటివరకు జరిగిన కొనుగోళ్లు
జీలుగ	60 టన్నులు	30 టన్నులు
పెసర	30 మెట్రిక్‌టన్నులు	10 మెట్రిక్‌టన్నులు
కందులు	30 మెట్రిక్‌టన్నులు	5.4 మెట్రిక్‌టన్నులు
జనుము	20 క్వింటాళ్లు	8 క్వింటాళ్లు
వరి	400 మెట్రిక్‌టన్నులు	116 మెట్రిక్‌టన్నులు


సాగర్ ఆయకట్టులో బోర్లకింద వేసుకున్న నారు మడి


ట్రాక్టర్‌తో దమ్ము చేస్తున్న దృశ్యం

బోర్లే శరణ్యం..

గొంగిడి సైదిరెడ్డి, రైతు, నందిపహాడ్



ప్రస్తుతం సాగర్ ఆయకట్టు కింద బోర్లే శరణ్యంగా మారాయి. బోర్లు, బావుల కింద వరిసాగుకు రైతులు సిద్ధ పడుతున్నాం. సాగర్ నీటిపై చాలా వరకు రైతులు ఆశలు వదులుకుంటున్నాం.

ఆశలు లేనట్లే...

శ్రీధర్‌రెడ్డి, ఏడీఏ:



సాగర్ ఆయకట్టులో సాగర్ నీటిపై ఆశలు లేనట్లే. రైతులకు ఆరుతడి పంటల సాగుచేస్తేనే మేలు. అందుకు అవసరమైన సలహాలు సూచనలు అందిస్తాం. ప్రస్తుతం బీపీటీతోపాటు పలు రకాల విత్తనాలను అందిస్తున్నాం. విత్తనాల కొనుగోలు పట్ల రైతులు ఆసక్తిని కనబరచడంలేదు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

☛ ఆరుగురికి స్వల్పగాయాలు


ప్రమాదానికి కారణమైన తూఫాన్ వాహనాన్ని రోడ్డు నుంచి దూరంగా తరలిస్తున్న దృశ్యం

రంగాపురం(బీబీనగర్), న్యూస్‌టుడే: పుట్టింట్లో జరిగే బోనాల వేడుకల్లో పాల్గొనేందుకు ఉత్సాహంగా వస్తున్న మహిళ రోడ్డు ప్రమాదానికి గురై మృతిచెందిన సంఘటన ఆదివారం సాయంత్రం బీబీనగర్ మండలం రంగాపురంలో చోటుచేసుకుంది. ఇదే ప్రమాదంలో మరో ఆరుగురు స్వల్పంగా గాయపడ్డారు. ఎస్సై సురేష్‌కుమార్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మండలం కరీమ్‌గూడకు చెందిన నల్లాల పద్మజ (38) మండలంలోని కొండమడుగు పరిధిలోని చత్రకానిగూడెంలోని పుట్టింటిలో జరిగే బోనాల వేడుకలకు వచ్చారు. ఇదే రోజు ఆడపడుచు ఇంట్లో కూడా బోనాల ఉత్సవాలు జరుగుతుండటంతో అక్కడి తన స్కూటీపై ఫకీర్‌గూడకు వెళ్లి ఆదివారం సాయంత్రం తిరిగి చత్రకానిగూడెం వెళ్తుండగా జాతీయ రహదారిపై బీబీనగర్ రంగాపురంలోని నిమ్స్ ముందు వెనకాలే వచ్చిన తూఫాన్ వాహనం ఢీకొట్టింది.


మృతురాలు పద్మజ (దాచిన చిత్రం)

ఈ ప్రమాదంలో తీవ్రగాయాలైన పద్మజను హైవే అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందారు. ప్రమాదం సమయంలో పక్కనే వస్తున్న ఇన్నోవా వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కన గుంతలో పడింది. ప్రమాదం జరిగిన సమయంలో ఇన్నోవాలో ఆరుగురు ప్రయాణికులు ఉన్నారు. వీరంతా స్వల్పంగా గాయపడ్డారు. వీరిని చికిత్స నిమ్మితం 108 అంబులెన్స్‌లో భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. సాయంత్రం సమయంలో ప్రమాదం జరగడంతో జాతీయ రహదారి 163పై వరంగల్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాల రాకపోకలకు సుమారు 30 నిమిషాలు అంతరాయం ఏర్పడింది. సీఐ అర్జునయ్య, ఎస్సై సురేష్‌కుమార్, సిబ్బందితో కలిసి టోల్‌ప్లాజా యంత్రాలతో రోడ్డుపై నిలిచిన వాహనాలను తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. సంఘటన స్థలాన్ని భువనగిరి గ్రామీణ సీఐ అర్జునయ్య పరిశీలించారు.


రహదారి పక్కన కందకంలో బోల్తా పడ్డ ఇన్నోవా కారును పరిశీలించి, వివరాలు సేకరిస్తున్న పోలీసులు

ఉమ్మడి నల్గొండ జిల్లాలో రహదారుల వివరాలు	రహదారులు	ఆర్అండ్‌బీ	రాష్ట్ర రహదారులు	నాలుగు వరుసలు	రెండు వరుసలు	ఒక వరుస	సీసీ	పక్క రోడ్లు
	దూరం (కిలోమీటర్లలో..)	3,463	346	28.43	748.387	2652	30	116

రాష్ట్ర ప్రభుత్వం రహదారుల అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపి నిధులు విడుదల చేసింది. ప్రజలూ ఏళ్లతరబడి తమ నిరీక్షణ.. కనిపించిన అధికారి, ప్రజాప్రతినిధులకు ఇచ్చిన వినతులకు మోక్షం లభించిందని సంబర పడ్డారు. రూ.కోట్లతో నిర్మించిన బాటలు మాత్రం గుత్తేదారులకు మూటలు మిగిల్చాయి. కానీ, నాణ్యత లోపంతో చేపట్టిన బీటీ, సీసీ రహదారుల్లో బీటీ, సీసీ, కంకర లేచిపోయి అధ్వానంగా మారాయి. సైడ్‌బర్మ్ కనిపించని పరిస్థితి. ఇటీవల కురిసిన వర్షాలకు గుంతలు ఏర్పడి పాత బాట ఉంటే బాగుండనే పరిస్థితిని తీసుకొస్తున్నాయి.

-న్యూస్‌టుడే బృందం

నల్గొండ పురపాలిక, న్యూస్‌టుడే: తెరాస ప్రభుత్వం అధికారంలో వచ్చాక రోడ్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది. అందులో భాగంగా రెండేళ్ల కిందట ఉమ్మడి నల్గొండ జిల్లాలో రహదారుల విస్తరణకు రూ.555 కోట్ల నిధులు మంజూరు చేసింది. మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రానికి రెండు వరుసల రోడ్డు నిర్మాణం కోసం 209 కి.మీ పనులకు రూ. 255 కోట్లు కేటాయించింది.

పల్లెదారుల విస్తరణకు 300 కిలోమీటర్లకు గాను రూ.300 కోట్లు మంజూరు చేసింది. ప్రస్తుతం 70 శాతం మేర పనులు పూర్తి అయినట్లు అధికారులు చెబుతున్నారు. కానీ, చాలా ప్రాంతాలలో నిర్మించిన రోడ్లపై బీటీ కొట్టుకుపోయి కంకర తేలి గుంతలు ఏర్పడ్డాయి. వీటి మరమ్మతుపై అధికారులు దృష్టిసారించాల్సి ఉంది.

ఇటీవల పూర్తిచేసిన నకిరేకల్-మూసీ ప్రాజెక్టు రహదారిలో విద్యుత్తు ఉపకేంద్రం వద్ద భారీగా కోతకు గురైన రోడ్డు



నాణ్యత కల్ల.. గుంతలే నిలువెల్లా

మరమ్మతులూ నాసిరకమే..!

మోత్కూరు, న్యూస్‌టుడే: మోత్కూరు నుంచి భువనగిరికి వెళ్లే ప్రధాన రహదారికి మోత్కూరు చెంతన పనకబండ వెళ్లే దారిలో నాణ్యత లేమితో బీటీ రోడ్డు గుంతలమయమైంది. రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోంది. ఇటీవల నిర్మించిన ఈ రోడ్డుకు గుంతలు పడిన చోట మరమ్మతులూ చేశారు. మళ్లీ అక్కడే గుంతలు తేలాయి. రోడ్డుపై వర్షపు నీటి ప్రవాహంతో రహదారి దెబ్బతిన్నదని ఆర్అండ్‌బీ శాఖ ఏఈ సురేందర్ పేర్కొన్నారు.

అస్తవ్యస్తం

నూతనకల్, న్యూస్‌టుడే : నూతనకల్ నుంచి చిల్పకుంట్ల మీదుగా వెంకేపల్లి వరకు గతేడాది నిర్మించిన బీటీరోడ్డుపై తారు లేయిపోయింది. గుంతలు ఏర్పడి కంకర తేలింది. నూతనకల్ శివారులోని తుమ్మలచెరువు వరద కాలువ కల్వర్టు,



తారులేచిపోతున్న నూతనకల్ మండలం చిల్పకుంట్ల-గుడితండ మధ్య బీటీ రోడ్డు

నూతనకల్‌లోని చిల్పకుంట్ల క్రాస్‌రోడ్డు వద్ద తారు వేయలేదు. చిల్పకుంట్ల-గుండితండా తారురోడ్డుకు 2015లో సీఆర్ఆర్ గ్రాంటు నుంచి రూ. 150 లక్షలు మంజూరు చేశారు. పనులును రెండు నెలల కిందట పూర్తిచేశారు. తారురోడ్డు నాణ్యతలేక తారు, చిన్నచిన్న కంకర లేచిపోతోంది. సూచికబోర్డులూ ఏర్పాటు చేయలేదు. అసంపూర్తి పనులను నాణ్యతతో పూర్తిచేస్తామని పంచాయతీ రాజ్ శాఖ డీఈ ప్రభాకర్ చెప్పారు.

నాణ్యత.. మూణ్నాళ్ల ముచ్చటే..!

ఆలేరు, న్యూస్‌టుడే: కోట్లాది రూపాయల నిధులతో చేపడుతున్న రహదారుల నిర్మాణం, అభివృద్ధి పనులు గుత్తేదారుల కక్కుర్తి, అధికారుల నిర్లక్ష్యం పుణ్యమాని మూన్నాళ్ల ముచ్చటగా మారతున్నాయి. 2016 జూన్‌లో ఆలేరు- కొలనుపాక మధ్య ఆర్అండ్‌బీ నిధులు రూ.4.6 కోట్ల అంచనాతో ఐదు కిలోమీటర్ల(కి.మీ.) పొడవునా రహదారి విస్తరణ పనులు చేపట్టారు. పనుల్లో నాణ్యత లోపించటం, సైడ్‌బర్మ్ పనుల్లో ఉపయోగించిన మట్టి నాసిరకంగా ఉండటంతో జూన్‌లో కురిసిన తొలకరి వర్షాలకే కల్వర్టుల వద్ద మట్టి కొట్టుకుపోయింది. నేటికీ మరమ్మతులు చేపట్టలేదు. రాత్రివేళ ప్రమాదాలు జరిగే పరిస్థితి నెలకొంది. కొట్టుకుపోయిన ప్రాంతంలో మట్టి పోయిస్తామని ఆర్అండ్‌బీ ఏఈ సురేందర్ తెలిపారు.



కల్వర్టు వద్ద కోసుకు పోయిన సైడ్‌బర్మ్ మట్టి

తుంగలో తొక్కిన నాణ్యత

చింతపల్లి, న్యూస్‌టుడే: చింతపల్లి నుంచి దేవరకొండ మండలంలోని పడమటిపల్లి(ఏడు కిలోమీటర్ల దూరం) వరకు గత ఏడాది రూ.14కోట్లు వెచ్చించి బీటీ రహదారి నిర్మించారు. ఏడాది గడవకముందే కంకర తేలింది. పనులు నాసిరకంగా జరగడంతో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు విస్తరించిన రహదారిపై పలు చోట్ల గుంతలు ఏర్పడ్డాయి. అధికలోడుతో ఇసుక లారీలు వెళ్తుండటంతో రోడ్డు దెబ్బతింటోందని ప్రత్యేక పీఆర్ఏఈ వెంకటేశ్వరరావు తెలిపారు.



చింతపల్లి సమీపంలో బీటీపై తేలిన కంకర

పరిశీలన

కొట్టుకుపోయిన బీటీ

మర్రిగూడ, న్యూస్‌టుడే: సరంపేట- ఇందుర్తి మధ్య నాలుగు కి.మీ మేర రూ. 1.25 కోట్లతో ఇటీవల నిర్మించిన బీటీ రోడ్డు జూన్‌లో కురిసిన తొలకరి వర్షాలకు కొట్టుకుపోయి గుంతలు ఏర్పడ్డాయి. రెండు నెలలు గడిచినా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టలేదు. మరమ్మతులు చేపట్టాలని గుత్తేదారును ఆదేశించామని పీఆర్ఏఈ పాష తెలిపారు.



వరదలకు కొట్టుకుపోయిన సరంపేట- ఇందుర్తి గ్రామాల మధ్య వేసిన పంచాయతీరాజ్ బీటీ రోడ్డు

రూ.3 కోట్ల దారి.. నెలలోనే కోతకు..

నకిరేకల్, న్యూస్‌టుడే: నకిరేకల్-మూసీ ప్రాజెక్టు రహదారిని నకిరేకల్ నుంచి మూడు కిలోమీటర్ల వరకు రూ.3 కోట్లతో రెండు వరుసలుగా విస్తరించారు. గతనెలలో పనులు పూర్తిచేశారు. రెండుసార్లు కురిసిన వర్షాలకు బీటీ రహదారి నిర్మించిన మట్టిరోడ్డు పదిచోట్ల కోతకు గురైంది. బీటీకూడా కొద్దిమేరలో కోతకు గురైంది. 3వ నెంబరు కిలోమీటరు సమీపంలో వంద అడుగుల పొడవునా.. తారు అప్పుడే లేచిపోతోంది. బీటీ రహదారికి ఇరువైపులా నిర్మించిన మట్టిరోడ్డు తరచూ కోతకు గురవుతోందని, మళ్లీ మరమ్మతులు చేయిస్తున్నామని ఆర్ఆండ్‌బీ నకిరేకల్ ఏఈ నాగమణి తెలిపారు.

ఎన్నాళ్లీ ఇక్కట్లు

చందంపేట: కృష్ణాపుష్కరాల్లో భాగంగా గత ఏడాది పోలేపల్లి స్టేజి నుంచి కాచరాజుపల్లి వరకు 30 కిలోమీటర్ల రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. రూ.34 కోట్ల వ్యయంతో చేపట్టిన రోడ్డు విస్తరణలో భాగంగా 66 కల్వర్టుల నిర్మించాల్సి ఉంది. 2016 జులై 30 నాటికి



కల్వర్టు కోసం తీసిన గుంతల దుస్థితి ఇలా

పనులు పూర్తిచేయాలి. నేరడుగొమ్ము గ్రామ సమీపంలో కల్వర్టుకోసం గుంతలు తీసి వదిలేయడంతో రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదు. రోడ్డు నిర్మాణం పూర్తయ్యిందని, కల్వర్టుల నిర్మాణానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని ఆర్అండ్‌బీ జేఈ మురళీకృష్ణ తెలిపారు.

అతుకుల బొంత...

పెద్దఅడిశర్లపల్లి: గత ఏడాది పుష్కర క్రతువులో భాగంగా చేపట్టిన నాగార్జునసాగర్- హైదరాబాద్ రాష్ట్ర రహదారి విస్తరణ పనులు అతుకులబొంతను తలపిస్తున్నాయి. నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో ఏడాదికే శిథిలావస్థకు చేరింది. ముఖ్యంగా పీఏపల్లి మండలంలోని అంగడిపేట స్టేజీ నుంచి రంగారెడ్డిగూడెం స్టేజీవరకు రహదారి అధ్వానంగా మారింది.

చిన్నవర్షానికే గుంతలు

దేవరకొండ: ముదిగొండ రోడ్డు నుంచి స్థానిక పోలీస్‌స్టేషన్ వరకు 2015 సంవత్సరంలో రూ.నాలుగు కోట్లతో బీటీ రహదారి నిర్మించారు. ప్రధాన రహదారిపై మురుగుకాల్వను నిర్మించకుండా చేతులెత్తేశారు. ఇక్కడ చిన్నపాటి వర్షానికే బీటీ కొట్టుకుపోయి గుంతలు ఏర్పడుతున్నాయి. 2017 ఏప్రిల్ నుంచి నేషనల్ హైవే అథారిటి వారికి ఈ ప్రధాన రహదారి అప్పగించామని, అందుకే మరమ్మతుల్లో కొంత జాప్యం నెలకొందని ఆర్అండ్‌బీ డీఈ ఖాజన్‌గౌడ్ వివరించారు.



మిర్యాలగూడలో..



నల్గొండలో మాట్లాడుతున్న జమియత్ ఉలమా హింద్ జిల్లా అధ్యక్షుడు మౌలానా హెహాసానొద్దీన్

భిన్నత్వంలో ఏకత్వానికి చిహ్నం భారతదేశం

దేశంలో శాంతి, సహృద్భావం, సౌభాగ్యం వెల్లివిరియాలని కాంక్షిస్తూ జమియత్ ఉలమా హింద్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆదివారం శాంతియాత్రలు నిర్వహించారు. భిన్నత్వంలో ఏకత్వానికి చిహ్నం భారతదేశం అని పేర్కొన్నారు. అనేక వర్గాల, మతాల వారి సహజీవనానికి మత విద్వేషం విఘాతం కలిగిస్తుందని నినదించారు.

– న్యూస్‌టుడే యంత్రాంగం



దేవరకొండలో..

మునుగోడు

గట్టుప్పలలో కొనసాగుతున్న దీక్షలు

గట్టుప్పల(చండూరు), న్యూస్‌టుడే: గట్టుప్పలను మండలంగా చేయాలని కోరుతూ గ్రామంలో చేపట్టిన నిరసన దీక్షలు ఆదివారం నాటికి 307వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అన్నీ విధాల అర్హత కలిగిన గట్టుప్పలను మండలంగా చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు ఇడెం కైలాసం, పోరెడ్డి మత్తారెడ్డి, ఆంజనేయులు, బాల్‌రెడ్డి, వెంకటేశం, మల్లేషం, వెంకటేశం, భిక్షం పాల్గొన్నారు.

పెద్దమునిగల్‌లో అంకాలమ్మ ఉత్సవాలు ప్రారంభం

నేరడుగొమ్ము(చందంపేట), న్యూస్‌టుడే: అంకాలమ్మ ఉత్సవాలు అంగరంగ వైభవంగా ఆదివారం పెద్దమునిగల్ గ్రామంలో ప్రారంభమయ్యాయి. ఏటా మూడ్రోజుల పాటు కొనసాగే ఉత్సవాల్లో భాగంగా ఆదివారం పెద్దమునిగల్ గ్రామంలోని మలిసేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి విగ్రహాన్ని గ్రామంలో వీధివీధినా ఊరేగింపుగా భక్తులు తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు.


ప్రకృతి వ్యవసాయంతో ఫలవంతమైన సాగు

- ఐదేళ్లుగా బత్తాయి తోటను సాగు చేస్తున్న విశ్రాంత ఇంజినీరు
- తక్కువ పెట్టుబడితో ఆరోగ్యవంతమైన దిగుబడి



పాల్వాయి నర్సింహారెడ్డి తోటలో ఏపుగా పెరిగిన బత్తాయి

అంగడిపేట(చండూరు), న్యూస్‌టుడే: అంగడిపేట గ్రామానికి చెందిన విశ్రాంత ఇంజినీరు పాల్వాయి నర్సింహారెడ్డి ప్రకృతి వ్యవసాయంతో బత్తాయి తోటను సాగు చేస్తున్నారు. రసాయన ఎరువులకు ప్రత్యామ్నాయంగా చెట్ల ఆకులు, ఆవు మూత్రం వంటి వాటితో తయారీ చేసిన జీవామృతాన్నే ఎరువుగా వాడుతూ ఫలవంతమైన వ్యవసాయం చేస్తున్నారు. దుక్కి దున్నేది మొదలు కాపుకు వచ్చే వరకు రసాయన ఎరువులు వాడే రైతులకు దీటుగా దిగుబడులు రాబడుతున్నారు. ఐదేళ్లుగా బత్తాయి తోటను విజయవంతంగా సాగు చేస్తున్నారు. రెండు ఆవులతోనే సహజ ఎరువును తయారీ చేస్తూ ఆరోగ్యవంతమైన పంటను తీస్తూ ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.



తోటలో పెంచుతున్న గోమాతలు

జీవామృతం తయారీ చేసుకోవాలి

ప్రకృతి వ్యవసాయంలో జీవామృతమే ఎరువుగా ఉంటుంది. దీనిని తయారు చేసుకోవడం తక్కువ ఖర్చుతో కూడుకున్న పని. ఎకరం వ్యవసాయానికి 5లీ. ఆవు మూత్రం, ఐదు కేజీల పేడ, 3 కేజీల బెల్లం, రెండు కేజీల పప్పు పిండి, అర కిలో పుట్టమన్నను వ్యవసాయ బావి వద్ద ఏర్పాటు చేసుకున్న ట్యాంకులో 200 లీటర్ల నీటితో కలిపి జీవామృతాన్ని తయారు చేయాలి. వ్యవసాయం ఆరంభంలో భూమిని శుద్ధి చేయటానికి భూమి మీద ఆరబెట్టిన ఆవు పేడను చల్లాలి. దీనిని ఘన జీవామృతం అంటారు. పొర మాదిరిగా ఘన జీవామృతం ఏర్పడుతోంది. భూమిలోని సూక్ష్మజీవులు భూమి లోపలి పొరల్లోకి వెళ్లి భూమి గుల్లబారి సారవంతంగా మారుతోంది. విత్తనాలు వేసిన తర్వాత మొక్కలు పెరిగేటపుడు జీవామృతాన్ని వేయాల్సి ఉంటుంది. అన్ని రకాల తోటలకు, కూరగాయాల సాగు, పత్తి చేనుకు కూడా జీవామృతాన్ని వాడొచ్చు. ట్యాంకు నుంచి జీవమృతాన్ని డ్రిప్ పద్ధతి ద్వారా కూడా పంపిణీ చేయొచ్చు. ప్రకృతి వ్యవసాయంలో మొక్కలకు, చేనుకు చీడ పీడలు సోకితే నిమాస్త్రం, బ్రహ్మాస్త్రం, దశకర్ణి వంటి పలురకాలు ప్రకృతి సిద్ధంగా తయారు చేసిన మందులను పిచికారి చేస్తారు.

ప్రకృతి సిద్ధ వ్యవసాయం చేయాలి:

– పాల్వాయి నర్సింహారెడ్డి,
విశ్రాంత ఇంజినీరు, రైతు, అంగడిపేట



వ్యవసాయం అంటే నాకు చాలా ఇష్టం. పంటలన్నీ రసాయన ఎరువులతో సాగు చేయటం ద్వారా భూమిలో సారం వెళ్లిపోయి మంచి సూక్ష్మజీవి చనిపోతుంది. ఫలితంగా భూములు నిస్సారవంతమవుతాయి. ప్రకృతి వ్యవసాయం చేయటం ద్వారా వచ్చే దిగుబడి ఆరోగ్యవంతమైనది, స్వచ్ఛతగా ఉంటుంది. వాటిని తినే వారికి వ్యాధులు కూడా సోకవు. ప్రకృతి వ్యవసాయం చేస్తే రైతులపైన పెట్టుబడి భారం తగ్గుతుంది.

ఆర్థిక సాయం అందజేత

ఉకోండి(మునుగోడు), న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని పేద ప్రజల కుటుంబాలకు అండగా ఉండి ఎల్లప్పుడు తమవంతుగా సహాయ సహకారాలు అందిస్తానని తెదేపా రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం



ఆర్థికసాయం అందజేస్తున్న తెదేపా రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి

మండలంలోని ఉకోండి గ్రామంలో తెదేపా క్రియాశీలక సభ్యుడు బొడిగే రాములు అనారోగ్యంతో మృతిచెందారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి హాజరై రాములు మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. అనంతరం ఆ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు బండారు నర్సింహ, మండల ప్రధాన కార్యదర్శి జక్కుల లోకేష్‌యాదవ్, యడవెల్లి సురేష్‌కుమార్, మల్లేష్, రాజు, యాదగిరిరెడ్డి పాల్గొన్నారు.

హరితహారం

అజిలాపురం (మర్రిగూడ), న్యూస్‌టుడే: హరితహారం కార్యక్రమంలో భాగంగా ఉపాధిహామి అధికారులు, సిబ్బంది, గ్రామస్థులు ఆదివారం మండలంలోని అజిలాపురం గ్రామంలో పెద్దసంఖ్యలో మొక్కలు నాటారు. గ్రామం నుంచి రంగారెడ్డి జిల్లా సరిహద్దు వరకు కిలోమీటర్‌మేర రోడ్డుకు ఇరువైపులా 850 మొక్కలు నాటారు.



అజిలాపురంలో మొక్కలు నాటుతున్న ఉపాధి కూలీలు

ఉపాధిహామీ కూలీలు గుంతలను తీసారు. గ్రామస్థులు ఎవరి ఇంటి ఎదుట ఉన్న మొక్కలను వారు దత్తత తీసుకొని సంరక్షించాలని సర్పంచి లాలునాయక్ సూచించారు. ఏపీవో రామచంద్రం, సర్పంచి లాలునాయక్, నర్సింహ, గ్రామస్థులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

(నిన్నటి ధరలు)
కిలో ఒక్కంటికి రూ.లలో

చౌటుప్పల్‌గ్రామీణం, న్యూస్‌టుడే: మార్కెట్ ధరల ప్రకారం.. టమాట 50, వంకాయ 40, దొండ 30, ఆలుగడ్డ 20, దోస 25, బెండ 40, గోకర 30, బీర 30, కాకర 40, సొర 10, క్యారెట్ 80, క్యాబేజీ 30, పచ్చిమిర్చి 60, చామగడ్డ 40, కీర 30, చిక్కుడు 40, పొట్లకాయ 30, మునగ 80, బిన్నీస్ 80, కంద 50, క్యాప్సికమ్ 60, బీట్‌రూట్ 30.

సినిమాలు

చౌటుప్పల్

అంజిరెడ్డి: జయ జానకి నాయక
శ్రీనివాస: ఫిదా

ముస్లింల శాంతి ర్యాలీ

చండూరు, న్యూస్‌టుడే: జమియత్ ఉలమా చండూరు ఆధ్వర్యంలో ముస్లింలు ఆదివారం చండూరులో శాంతి ర్యాలీ నిర్వహించారు. చౌరస్తాలో ర్యాలీని ఉద్దేశించి మత గురువులు ముజాయిద్దిన్, మౌలాన జావిద్ మాట్లాడుతూ ఇస్లాం అంటేనే శాంతి అని తెలిపారు. సర్వమతాలు, సాంస్కృతుల మేళవింపుగా ఉన్న భారత దేశంలో అందరు సురక్షితంగా సోదరభావంతో జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం దేశంలో కొంత మంది మతతత్వ శక్తుల కారణంగా ప్రశాంతతకు భంగం కల్గుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా శాంతి యాత్ర నిర్వహించడం ద్వారా దేశ ప్రజల్లో మత ద్వేశాలు లేకుండా నూతనుత్తేజం వస్తోందని తెలిపారు.



చండూరులో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న ముస్లింలు, స్థానిక నాయకులు


కోడి గిరిబాబు, కలిమికొండ జనార్దన్, సుదర్శన్, మల్లేష్, చంద్రశేఖర్, నారాయణ, దశరథ, లింగయ్య, జిన్నా, ఖమృద్ధిన్, షాదక్, హైమద్, యూసుఫ్, గౌస్ పాల్గొన్నారు.

రాంరెడ్డి సేవలు మరువలేనివి

చిన్నకొండూరు(చౌటుప్పల్‌గ్రామీణం), న్యూస్‌టుడే: పేదల ప్రజలకు పగిళ్ల రాంరెడ్డి చేసిన సేవలు మరులేనివని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని చిన్నకొండూరు గ్రామంలో ఆదివారం రాంరెడ్డి స్తూపంను ఎమ్మెల్యే ఆవిష్కరించి మాట్లాడారు. చిన్నకొండూరు గ్రామాభివృద్ధికి సర్పంచిగా, ఎంపీటీసీ సభ్యునిగా పని చేసి రాంరెడ్డి తన సేవలను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు పెద్దిటి బుచ్చిరెడ్డి, బూర్గు కృష్ణారెడ్డి, భూపాల్‌రెడ్డి, చింతపల్లి నర్సింహారెడ్డి, దామోదర్‌రెడ్డి, భూపల్‌రెడ్డి, యోగానందం, బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమానికి కృషి

గూడపూర్(మునుగోడు), న్యూస్‌టుడే: కార్మికుల సంక్షేమానికి తెరాస ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తూ పెద్దపీఠ వేస్తున్నట్లు ఆ పార్టీ కార్మిక విభాగం జిల్లా కార్యదర్శి దండు యాదయ్య అన్నారు. ఆదివారం మండలంలోని గూడపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తూ కార్మికుల హక్కులను కాలరాస్తున్నట్లు ఆరోపించారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు ఐతరాజు శ్రీశైలం, ఐతగోని మల్లేష్, పిట్టల కుమారస్వామి, రాజు పాల్గొన్నారు.



గూడపూర్ గ్రామంలో మాట్లాడుతున్న తెరాస కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి దండు యాదయ్య

ఊరూరా పాపన్నగౌడ్ జయంతి నిర్వహించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సైదులుగౌడ్

లక్కారం(చౌటుప్పల్‌గ్రామీణం), న్యూస్‌టుడే: ఈ నెల 18న సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలను ఊరురా ఘనంగా నిర్వహించాలని గౌడ సంఘం జిల్లా కార్య నిర్వాహక అధ్యక్షుడు ముప్పిడి సైదులుగౌడ్ పేర్కొన్నారు. మండలంలోని లక్కారం గ్రామంలో ఆదివారం నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. పాపన్న గౌడ్‌కు సంబంధించిన సాహిత్యంను కూడా గ్రామాల వారిగా పంపిణీ చేస్తామని తెలిపారు. బహుజన, అణగారిన కులాల అభివృద్ధికి శ్రామిక విధానాన్ని స్థాపించిన విప్లవకారుడు పాపన్నగౌడ్ అని కొనియాడారు. ఈ సమావేశంలో మండల గాడ సంఘం అధ్యక్షుడు కాయితి రమేష్‌గౌడ్, నాయకులు కొండూరు వెంకన్న, ఎరుకుల మల్లేశం, సైదులు, లక్ష్మయ్య, రమేష్, సత్యనారాయణ, బాలరాజు, అశోక్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తాపడి వ్యక్తికి తీవ్రగాయాలు

నాంపల్లి (మర్రిగూడ), న్యూస్‌టుడే: ట్రాక్టర్ బోల్తాపడి డ్రైవర్ తీవ్రంగా గాయపడిన సంఘటన ఆదివారం నాంపల్లి మండలం రాందాస్‌తండా పరిధిలో చోటు చేసుకుంది. ఏఎస్సై పి.దీవంతరావు తెలిపిన వివరాల ప్రకారం... నాంపల్లి మండలం ఎస్.డబ్ల్యూ.లింగోటం గ్రామానికి గిరి నాంపల్లి మండలం దేవత్‌పల్లి నుంచి ఇటుకలను చండూరుకు తీసుకెళ్లి అక్కడ అన్‌లోడ్‌చేసి తిరిగి వస్తున్న సమయంలో రాందాస్‌తండా శేషిలాటివాగు సమీపంలో అదుపుతప్పి ట్రాక్టర్ ఇంజిన్ పల్టీకొట్టింది. ఈ సంఘటనలో డ్రైవర్ ఇంజిన్‌కింద కూరుకుపోయాడు. విషయం తెలుసుకున్న పలువురు స్థానిక పోలీసులకు సమాచారమివ్వడంతో జేసీబీ సాయంతో ట్రాక్టర్ ఇంజిన్‌ను పైకిలేపి గాయపడిన డ్రైవర్‌ను వెంటనే 108 వాహనంలో నల్లగొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

మునుగోడు

కృష్ణాష్టమి వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

మర్రిగూడ, న్యూస్‌టుడే: ఈనెల 14న కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించడానికి స్థానిక సర్పంచి మాస నీలిమ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో వీధి దీపాలు ఏర్పాటు చేశారు. సాయంత్రం సమయంలో స్థానిక దుర్గామాత ఆలయంవద్ద గ్రామస్థులు ఉట్టికొట్టే కార్యక్రమం జరగనుందని సర్పంచి నీలిమ, అర్చకులు ఎల్వీ శర్మ తెలిపారు.

పరామర్శ

నాంపల్లి (మర్రిగూడ), న్యూస్‌టుడే: నాంపల్లి మండలం నేరళ్లపల్లి తెరాస గ్రామశాఖ అధ్యక్షుడు మాదగోని వెంకటయ్య(40) అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు. స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గ్రామానికి వెళ్లి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వెంకటయ్య పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషిచేశారని గుర్తు చేశారు. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.10వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. తెరాస మండల పార్టీ అధ్యక్షుడు పానగంటి వెంకన్నగౌడ్, నరేందర్‌రావు, రవీందర్‌రెడ్డి, జహంగీర్, వెంకట్‌రెడ్డి, రఘునందన్, కె.దుర్గయ్య, గణేష్ పాల్గొన్నారు.

దేశంలో శాంతి వాతావరణం నెలకొనాలి

సంస్థాన్ నారాయణపురం, న్యూస్‌టుడే: దేశంలో శాంతి వాతావరణం నెలకొనాలని ఎండీ గౌసొద్దీన్ ఖురేషి, మహెబూబియా మసీదు అధ్యక్షుడు ఫయాజ్, ముస్లీం మైనార్టీ నాయకుడు ఎండీ రహీం షరీఫ్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో జమితయ్ ఉలమాయె హింద్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లీం పెద్దలు మాట్లాడారు. సర్పంచి ఏర్పుల అంజమ్మ, కుమ్మరి అంజయ్య, నిజామొద్దీన్, హామీద్, మహ్మద్, నయీం షరీఫ్, బషీర్, ఖజా, ఫారూఖీ, ఇలియాస్, అమాన్, హజహార్, అల్తాప్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్యశిబిరం

నాంపల్లి (మర్రిగూడ), న్యూస్‌టుడే: నాంపల్లి మండలం తుంగపహాడ్ గ్రామంలో కర్నె ప్రభాకర్ యువసేన ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య


కంటి వైద్య పరీక్షలను నిర్వహిస్తున్న వైద్యులు

శిబిరం నిర్వహించారు. శిబిరానికి హాజరైన 104మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు. కర్నె ప్రభాకర్ యువసేన రాష్ట్ర అధ్యక్షుడు నారోజు కుమారస్వామి, వైద్యుడు మహేందర్‌రెడ్డి, మధు, శివ, శంకర్, సురేష్ పాల్గొన్నారు.

పద్మశాలి యువజన కమిటీ ఎన్నిక

చౌటుప్పల్, న్యూస్‌టుడే: చౌటుప్పల్ పద్మశాలి యువజన సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం జరిగింది. స్థానిక మార్కండేయ స్వామి దేవాలయం ఆవరణలో ఈ కార్యక్రమం నిర్వహించారు. పద్మశాలి మహాజన సంఘం అధ్యక్షుడు బడుగు యాదగిరి, అనువంశిక సంఘం అధ్యక్షుడు గోశిక స్వామి సమక్షంలో ఎన్నికల అధికారి బడుగు శ్రీరాములు నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షుడిగా గోశిక బాలనర్సింహ, ఉపాధ్యక్షులుగా గోశిక శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా గోశిక శ్రీకాంత్, సూరెపల్లి శివ, ప్రధాన కార్యదర్శిగా వనం హరికృష్ణ, సహ కార్యదర్శిగా జెల్లా విజయ్‌కుమార్, కోశాధికారిగా గంజి రాఘవ, కార్యవర్గ సభ్యులుగా గోలి శ్రీనివాస్, అమృతం అశోక్, బడుగు గంగాధర్, సుంచు రాజు, గోశిక ఆదిత్య పదవీ బాధ్యతలు స్వీకరించారు. ప్రమాణ స్వీకారోత్సవంలో శ్రీమార్కండేయ దేవాలయ కమిటీ అధ్యక్షుడు వనం ధనంజయ్య, ప్రతినిధులు గుర్రం నర్సింహ, తిరందాసు రామలింగం, బడుగు జయప్రకాశ్, వార్డు సభ్యుడు గోశిక కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

మీరూ స్పందించండి..

మునుగోడు నియోజకవర్గంలో మీరు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై స్పందించండి. వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు 'ఈనాడు' వేదికగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా సమస్యను ఫొటో తీసి, సంబంధిత వివరాలు క్లుప్తంగా రాసి వాట్సాప్ ద్వారా మాకు పంపించండి. వాట్సాప్ నెంబర్లు:

చండూరు: 80085 74384,
సంస్థాన్‌నారాయణపురం : 9848608700
చౌటుప్పల్ : 80085 74968
చౌటుప్పల్ గ్రామీణం: 80085 74387
మునుగోడు: 80085 66199
మర్రిగూడ: 8008574409

నిరుపయోగంగా కృష్ణా జలాల ట్యాంకు

సమస్య: మండల కేంద్రంలోని విద్యుత్తు ఉప కార్యాలయం ఎదుట ఉన్న కృష్ణా జలాల నీటి ట్యాంకులోకి గత పది రోజులుగా నీరు సరఫరా కాక నిరుపయోగంగా ఉంది. దీంతో కాలనీ వాసులు తాగునీటికి చాలా ఇబ్బందులు పడుతున్నారు.

పంపినవారు: యరసాని బాలమ్మ, మూడో వార్డు సభ్యురాలు, మునుగోడు.


మునుగోడులో విద్యుత్తు ఉపకార్యాలయం ఎదుట కృష్ణా జలాలు సరఫరా కాక నిరుపయోగంగా ఉన్న ట్యాంకు

సమాధానం : సమస్య పరిష్కారానికి కృషి చేస్తా.

సీతాకుమారి, ఎంపీడీవో, మునుగోడు.

సేకరణ: మునుగోడు,న్యూస్‌టుడే

విద్యుత్తు లోవోల్టేజితో ఇబ్బందులు

సమస్య: స్థానిక పద్మావతి కాలనీలోని 10కేవీ విద్యుత్తు నియంత్రిక మీద ఓవర్‌లోడ్ పడుతుండటంతో లోవోల్టిజీ సమస్య ఏర్పడుతోంది. విద్యుత్తు నియంత్రికను ఏర్పాటు చేయాలి.

పంపినవారు: వెంకన్న. చండూరు.

సమాధానం : త్వరలోనే సమస్య పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటాం.


పద్మావతి కాలనీలోని 10 కేవీ విద్యుత్తు నియంత్రిక

శ్రీనివాసులు, విద్యుత్తు ఏఈ, చండూరు.

సేకరణ: చండూరు, న్యూస్‌టుడే:

గేట్ వాల్వుపై మూతేది..?

సమస్య : మండల కేంద్రంలోని గుండ్లమిట్ట కాలనీలో రోడ్డుపై గేట్‌వాల్వుకు మూతలేదు. తరుచూ ఈ గుంతలో పడి ప్రమాదానికి గురవుతున్నారు. మూత ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించాలి.

పంపించినవారు: పొట్ట వెంకటేశం, కాలనీవాసుడు

సమాధానం: గేట్‌వాల్వుపై మూత ఏర్పాటు చేసి సమస్య పరిష్కరిస్తాం.

రామకృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి

సంస్థాన్ నారాయణపురం, న్యూస్‌టుడే:


నారాయణపురం గుండ్లమిట్ట కాలనీలో మూతలేని గేట్‌వాల్వు

నీటి వృధాను అరికట్టాలి

సమస్య: నాంపల్లి మండలం పస్నూరు-వెంకటంపేట గ్రామాల మధ్య కృష్ణా జలాలు నిత్యం వృధాగా పోతున్నాయి. గేట్‌వాల్వ్‌ల నుంచి నీరు లీకేజీ కాకుండా అరికట్టాలి.

పంపినవారు: నరహరి, పస్నూరు

సమాధానం: పరిశీలించి తగుచర్యలు తీసుకునేలా సంబంధిత శాఖ అధికారులకు తెలియజేస్తాం.


పస్నూరు వద్ద గేట్‌వాల్వ్ నుంచి వృధాగా పోతున్న కృష్ణాజలాలు

టి.హన్మంతప్రసాద్, ఎంపీడీవో, నాంపల్లి

సేకరణ: నాంపల్లి (మర్రిగూడ), న్యూస్‌టుడే

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బోనాలు

తంగడపల్లి(చౌటుప్పల్ గ్రామీణం), న్యూస్‌టుడే: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ వేడుకలు ప్రతికగా నిలుస్తాయని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని తంగడపల్లి ఊర ముత్యాలమ్మ, ఇంద్రపాల ముత్యాలమ్మ బోనాల సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యే అమ్మవారి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు పెద్దిటి బుచ్చిరెడ్డి, సర్పంచి ముటుకుల్లోజు దయాకరాచారి, అరిగె కిష్టయ్య, ముత్యం, యాదయ్య, ఈదయ్య, సత్యనారాయణ, నరేందర్‌రెడ్డి, బాలరాజు, కృష్ణ పాల్గొన్నారు.


తంగడపల్లిలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

మర్రిగూడ : శ్రీ కంఠమహేశ్వర స్వామి కాటమయ్య బోనాలు ఆదివారం మర్రిగూడలో ఘనంగా జరిగాయి. అమ్మవారికి నైవేద్యం సమర్పించి గ్రామాన్ని, తమ కుటుంబాలను చల్లగా చూడాలని అమ్మవారికి కానుకలు సమర్పించి మొక్కుకున్నారు. కాటమయ్య దేవాలయ కమిటీ సభ్యులు, గౌడ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

భీమనపల్లిలో...: గ్రామంలో ఆదివారం గ్రామ బోనాలను గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బోనాలను ఊరేగింపుగా ముత్యాలమ్మ దేవాలయం వద్దకు తీసుకువెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. సర్పంచి మునగాల అంతిరెడ్డి, విష్ణు, తిరుపతయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : మండల కేంద్రంలో ఆదివారం గౌడ సంఘం, గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో బోడాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. దీంతో సంస్థాన్‌లో బోడాల సందడి నెలకొంది. మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో డప్పు వాయిద్యాలతో శివ సత్తుల పూనకాల నడుమ బోనాలను ముత్యాలమ్మ దేవాలయం వద్దకు తీసుకెళ్లారు. దీంతో మండల కేంద్రంలో బోనాల సందడి నెలకొంది.


మర్రిగూడలో బోనాలతో వెళ్తున్న మహిళలు


నారాయణపురంలో బోనాలతో మహిళలు

కుంతియా సారథ్యంలో కాంగ్రెస్ బలోపేతం

చౌటుప్పల్, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలని ఆ పార్టీ ఇన్‌ఛార్జి కుంతియాను మునుగోడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి పాల్వాయి స్రవంతిరెడ్డి కోరారు. ఆదివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆమె నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో కుంతియాను కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. తెలంగాణలో పునాది స్థాయి నుంచి కాంగ్రెస్‌ను, ప్రజా సంఘాలను బలోపేతం చేసి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తేవడానికి సమష్టిగా కృషి చేయాలని కోరారు. నాయకులు కుంభం శ్రీనివాస్‌రెడ్డి, గుండు మల్లయ్య, వెంకట్‌రెడ్డి, రవీందర్, రవీందర్‌రెడ్డి, గౌస్‌ఖాన్ పాల్గొన్నారు.


తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి కుంతియాకు పుష్పగుచ్ఛం అందిస్తున్న మునుగోడు కాంగ్రెస్ ఇన్‌ఛార్జి పాల్వాయి స్రవంతి

ఆస్ట్రేలియా అంతర్జాతీయ సదస్సుకు 'వికాస్' విద్యార్థులు

సూర్యాపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ఆస్ట్రేలియాలో జరగనున్న అంతర్జాతీయ సదస్సుకు సూర్యాపేట మండలం రాయినిగూడెంలోని వికాస్ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్స్ సైన్సెస్‌కు చెందిన 12 మంది విద్యార్థులు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ ఆడెపు రమేష్ ప్రకటనలో తెలిపారు. అక్టోబరు 29 నుంచి 31వ తేదీ వరకు బ్రిస్‌బేన్ నగరంలో జరిగే ఇంటర్నేషనల్ సొసైటీ ఆఫ్ ఫార్మాకో ఎపిడియమాలజీ అంతర్జాతీయ సదస్సులో తమ విద్యార్థులు పత్ర సమర్పణ చేస్తారని పేర్కొన్నారు. వికాస్ కళాశాలలో ఫార్మాడి ఆరో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు నామిని వీణ, పెద్దిరెడ్డి లిరించి, పావని, నమ్రత, ప్రత్యూష, సంతోషి, మేరిశాంతి, ఉషాకిరణ్మయి, మంజునాథ్, చరణ్, అభిషేక్, దిలీప్ ఎంపికయ్యారని తెలిపారు.

EENADU CLASSIFIEDS

BUSINESS SERVICES

BUSINESS OFFER

శ్రీమారుతి క్యాండిల్స్: మైనపుఒత్తులు మీ ద్వారా తయారు చేయించి Byback తీసుకోబడును. రోజుకి 2,700/- సంపాదించుకునే అవకాశం. సంప్ర: 73580 90036, 73973 21499.

ప్లాస్టిక్ పరిశ్రమ - మెషిన్లు అమ్మకం. ఇంటివద్దనే సరుకు తయారీ, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం. నెలకు 20 వేలు పైగా ఆదాయం. 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. RJ ఎం॥ప్రై॥, ✆ 82978 57528.

తక్కువ పెట్టుబడితో ఇంట్లోనే ఉంటూ పేపర్ ప్లేట్స్ తయారుచేసే మెషిన్లు కలవు. ముడిసరకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు, Govt. రిజిస్ట్రేషన్. సాయి విగ్నేష్ ఏజెన్సీస్, ✆ 90302 18788.

థర్మాకోల్ & పేపర్ ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు పైగా ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్. స్కై ఇంజినీరింగ్ కం॥, ఉప్పల్, HYD. ✆ 81063 70234.

EDUCATION

Spot Admissions. B.Sc Agriculture (Maharastra)/ Rajasthan). Homeopathy, MBBS, Abroad. ✆ 89193 60407.

HEALTH CARE

AYURVEDIC

పురుషులకు మాత్రమే! ఆదివాసులు పూర్వకాలము నుండి అద్భుత వనమూలకల దివ్య ఔషదం నరాలకు శక్తి కలిగించి ధృడత్వాన్ని పెంచగలదు. వయస్సు పైబడిన వారు సైతం. 9989274075/9030102200.

For Advertisement Enquiry
Please Contact to
91770 09937
96528 85838

LAPROSCOPIC

TNR లాపరోస్కోపిక్ హాస్పిటల్. డా॥ T.నాగేశ్వరరావు (జనరల్ లాపరోస్కోపిక్ సర్జన్). అన్నిరకముల ఆపరేషన్‌లు చేయబడును. కడుపు నొప్పి, అపెండిసైటిస్, ఫైల్స్, హైడ్రోసిల్, హెర్నియా, లివర్ & కిడ్నీ వ్యాధులు. భాస్కర టాకీస్ సెంటర్, నల్లగొండ. సంప్ర॥ ✆ 99595 01027.

REAL ESTATE

HOUSE FOR SALE

16 లక్షలకే B.B.నగర్ దగ్గరలో గేటెడ్ కమ్యూనిటీలో 2BHK ఇంట్లో A/C, T.V ఫుల్ ఫర్నిష్డ్, విత్‌బ్యాంక్‌లోన్ మరియు EMI తో ఓపెన్ ప్లాట్స్ కలవు. Ph: 9059959696.

LAND FOR SALE

4 1/2 ఎకరముల వ్యవసాయ భూమి యాదగిరి గుట్ట మండలం, వరంగల్ హైవే నుండి 1 1/2 కి.మీ. (భావుపేట) గ్రామం, గుట్ట 8 కి.మీ. సింగిల్ బిట్టు వెంటనే అమ్మబడును. సంప్ర: 9849961224

PLOT FOR SALE

Hyd- సాగర్‌హైవే ఫేసింగ్ ఆదిభట్ల HMDA లేఅవుట్ LP No-00045/ LO/PLG/HMDA/ 2017, near TCS వండర్‌లా, BDL, అక్టోపస్ 60% లోన్స్. 9603444402.

సూర్యపేట్ జిల్లా కేతేపల్లి విలేజ్ NH/ 65(9) హైవే ఫేసింగ్ N/W, 810 గజాల ప్లాటు అమ్మబడును. Cont: 9348088088/ 8885888938

JOBS

Wanted Catering Boys in hyd 5 Star Hotels & Helpers, Security Guards sal: 12-16,000/- room +food + dress free ✆ 9248470647/ 8885200700.

Wanted Accountant cum Manager, Marketing Executives, TM Drivers & Tipper Drivers, JCB Operators to work & Stay for Crusher & RMC Plant in Narketpally. PH: 7729999725/ 31

Wanted Experienced Team Leader Sal(15k-20k) For Nalgonda & Miryalaguda & Collection Executives (Sal 10k-15k) For Suryapet For DDF Partner Of Bajaj Finance For 2 Wheeler; Contact: 7993769101/ 7207297354. mail: hr@padmasai.in

S.K.V.R కంపెనీలో పనిచేయుటకు BSc (కెమిస్ట్రీ), ITI ఆల్‌ట్రేడ్స్, హెల్పర్స్ ప్యాకింగ్ బాయ్స్ సూపర్‌వైజర్స్, లేడిటెలికాలర్స్ కావలెను. జీతం:10000 To 17000/-PM డైరెక్ట్ ✆ 9553650060/ 9553633437

10,000/- జీతం, 8 గంటల డ్యూటీ, మేళ్ళచెరువులో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. సబ్సిడీ మీల్స్. నో ఫీజ్. ✆ 93469 73791, 80995 93593.

Wanted teachers (E/M) high school hindi, IIT, maths at Nlg. Cell: 89859 25612, 83285 24789.

హోటల్ నందు **టిఫిన్‌మాస్టర్,** సౌత్‌ఇండియన్ దోసామాస్టర్ మరియు అసిస్టెంట్స్ అనుభవం కల్గినవారు వెంటనే కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 9177822472, 8886688442, 45.

నల్లగొండలోని సాయికిరణ్ మోటార్స్‌లో పనిచేయుటకు ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ మరియు స్పేర్స్ అసిస్టెంట్స్ కావలెను. Cell: 98486 26641.

భువనగిరిలోని సాయికిరణ్ మోటార్స్‌లో పనిచేయుటకు ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ మరియు స్పేర్స్ అసిస్టెంట్స్ కావలెను. సెల్: 98486 26646.

ఫీజులేదు Hyd లో ప్రముఖ MNC కంపెనీలకై హెల్పర్స్, ప్యాకింగ్‌బాయ్స్, సూ॥వైజర్స్ కా॥ జీ: 13-18 వేలు రూం + భోజనం ఫ్రీ. ESI + PF చదువు లేకున్నా జాబ్, ✆ 7330250599.

Hydలోని ప్రముఖ లి॥కం॥లకై హెల్పర్స్, ప్యాకర్స్, క్యాటరింగ్ బాయ్స్ అర్జెంటుగా కావలెను. జీ: 13-18 వేలు. రూం+మీల్స్ ఫ్రీ. చదువు లేకున్నా జాబ్ సంప్రదించండి. ✆ 9550082383

WANTED JOB

శ్రీరామకృష్ణ ఎంటర్‌ప్రైజెస్, సూర్యాపేట నందు పనిచేయుటకు అకౌంటెంట్ (F) కావలెను. Tally అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత. సంప్ర॥ 98485 95915.

TATA Super i ALE నడుపుటకు డ్రైవర్స్ కావలెను. అనుభవం గలవారు, తగిన లైసెన్స్‌తో సంప్ర॥ మానస ఏజెన్సీస్, Near: Water ట్యాంక్, సూర్యాపేట.

MARKETING / SALES

J.S.R. గ్రూప్ సన్‌సిటీ యాదగిరిగుట్ట, వరంగల్ హైవేలో రియల్ ఎస్టేట్ మార్కెటింగ్‌కు టీమ్‌లీడర్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం+కమీషన్+ఇన్సెంటీవ్స్ ఇవ్వబడును. Ph: 7799893899

FACULTY / TEACHERS

We Are Looking For Maths, English & Science Teachers For An English Medium School. Damaracharla 8008000361

DRIVERS

కేవలం Rs.30,000 డిపాజిట్ కట్టి UBERలో కారు యజమాని అవ్వండి. వెంటనే 040-39594688 పై కాల్ చేయండి.

SECURITY GUARDS

హైద్రాబాద్ చిట్యాల పరిసర ప్రాంతాలలో సెక్యూరిటీ గార్డ్స్ & సూపర్‌వైజర్స్ కావలెను. మంచిజీతం రూం+ ఫ్రీ భోజన వసతి కలదు. ✆ 9949946169/ 8885484777

TOURS & TRAVELS

Singapore & Malaysia @ 49,999/- Dubai & Abudabi @ 49,999/- Bangkok, Pattaya & Phuket @ 39,999/- Kakani Holidays P.Ltd., ✆ 97016 95555.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

యాదాద్రికి పెరిగిన భక్తుల రద్దీ

వసతులు లేక ఆరుబయటే విడిది



ఆలయ ప్రాంగణంలో భక్తుల కిటకిట

యాదగిరిగుట్ట పట్టణం, న్యూస్‌టుడే: యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఆదివారం భక్తజనసంద్రంగా మారింది. వరుసగా వచ్చిన సెలవుల నేపథ్యంలో రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు భారీగా తరలివచ్చి బాలాలయంలో శ్రీ స్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే సమీపంలో వివాహ శుభకార్యలకు వచ్చిన భక్తులు కూడా రావడంతో ఆలయానికి పోటేత్తారు. సుమారు 30 వేల మంది భక్తులు క్షేత్రాన్ని దర్శించుకున్నట్లు అంచనా. దీంతో ఎక్కడ చూసిన భక్తుల రద్దీ కనబడింది. శీఘ్ర, అతిశీఘ్ర, ధర్మదర్శన క్యూలైన్లు భక్తులతో కిక్కిరిసిపోయాయి. మరోపక్క సత్యనారాయణ స్వామి వ్రతాలు, నిత్యకల్యాణం, మొక్కు పూజల్లోనూ భక్తులు విశేషంగా పాల్గొన్నారు. భక్తుల రద్దీ నేపథ్యంలో ఆలయాన్ని అయితే ఆలయ విస్తరణ పనుల్లో భాగంగా గదులు, వసతుల కొరత ఏర్పడడం వర్షం కురుస్తుడడంతో భక్తులు ఇబ్బందులు పడ్డారు. కాగ ఆలయంలో నిత్యపూజలు కొనసాగాయి.



క్యూలైన్లో బారులు తీరిన భక్తులు

వివాహ వేడుకలకు హాజరైన ఆంధ్ర సీఎం చంద్రబాబు



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న ఏపీ సీఎం చంద్రబాబునాయుడు

భూదాన్‌పోచంపల్లి, న్యూస్‌టుడే: భూదాన్‌పోచంపల్లి జడ్పీటీసీ సభ్యుడు మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి కుమారుడు సూరజ్‌రెడ్డి వివాహం మాజీ మంత్రి పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి కుమార్తె సింధుజతో హైదరాబాద్‌లోని శంషాబాద్ ఎఎల్‌సీసీ కన్వెన్షన్‌లో ఆదివారం జరిగింది. వివాహవేడుకలను ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబునాయుడు, ప్రముఖ హీరో నందమూరి బాలకృష్ణ, నటుడు హరికృష్ణ, పత్తిపాటి పుల్లారావు, సుజనా చౌదరి, సీఎం రమేష్, మైసురారెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మంత్రి జగదీష్‌రెడ్డి, శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ నేతి విద్యాసాగర్‌రావు, ఎంపీలు గుత్తా సుఖేందర్‌రెడ్డి, బూర నర్సయ్యగౌడ్, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి, ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్‌రెడ్డి, గాదరి కిషోర్, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

జిల్లాస్థాయి కరాటే పోటీలు

నార్కట్‌పల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: జపాన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జిల్లాస్థాయి కరాటే పోటీలో ఆదివారం నార్కట్‌పల్లిలోని శ్రీవిద్యాపీఠ్ పాఠశాలలో నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా తెలంగాణ జేకేఎటీ చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ దాపోలు సుదర్శన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కరాటే నేర్చుకోవడంతో రోగాల బారి నుంచి తమను రక్షించుకోవచ్చన్నారు. అనంతరం ఎంపీపీ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, సీఏ విశ్వప్రసాద్ మాట్లాడారు. పోటీలో ప్రతిభ కనబరిచినవారికి నల్గొండ జిల్లా భాజపా కోశాధికారి బండారు ప్రసాద్ చేతుల మీదుగా పతకాలు, ధ్రువపత్రాలు, బెల్టులు బహూకరించారు. ఈ కార్యక్రమంలో జేకేఎజీ నవీన్‌రెడ్డి, చీఫ్ అడ్వైసర్ ఎలగందల సురేశ, జిల్లా వైస్ ప్రెసిడెంట్ అంతటి సోములు, బట్టు రామరావు, శివతేజ, నాగనవ్యశ్రీ, రోషన్ తదితరులు పాల్గొన్నారు.



జిల్లాస్థాయి కరాటే పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ తదితరులు

జిల్లా పాలనాధికారులకు ఎక్సలెన్స్ అవార్డులు

● 'హరితహారం'లో సూర్యాపేట, 'ఆరోగ్యలక్ష్మి'లో నల్గొండ కలెక్టర్లు ఎంపిక

సూర్యాపేట: వినూత్న పంథాలో ముందుకెళ్తూ.. తమదైనశైలిలో అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్న జిల్లా పాలనాధికారులకు రాష్ట్ర ప్రభుత్వం ఎక్సలెన్స్ అవార్డులను ప్రదానం చేసి వారిని మరింత ప్రోత్సహించనుంది. అయిదు విభాగాల్లో అవార్డులకు అధికారులను ఎంపిక చేసింది. అందులో భాగంగా వివిధ విభాగాల్లో అవార్డులు పొందిన 10 మంది ఐఏఎస్ అధికారుల జాబితాను రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం ప్రకటించింది. అందులో ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన కార్యక్రమాల అమల్లో విశేష ప్రతిభ కనబరిచిన సూర్యాపేట, నల్గొండ జిల్లాల పాలనాధికారులు ఉన్నారు. ఈ విభాగంగా హరితహారంలో సూర్యాపేట పాలనాధికారి సురేంద్ర మోహన్, వరంగల్ గ్రామీణ పాలనాధికారి ప్రశాంత్ జె పాటిల్‌లు సంయుక్తంగా ఎంపికయ్యారు. ఆరోగ్యలక్ష్మీ కార్యక్రమం అమల్లో ఉత్తమ ప్రతిభ చూపిన నల్గొండ జిల్లా పాలనాధికారి గౌరవ్ ఉప్పల్ అవార్డును పొందారు. ఈ కార్యక్రమం అమలు చేసినప్పటి నుంచి ఆయన వైద్యరంగంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ప్రభుత్వ వైద్యశాలల్లో సౌకర్యాల మెరుగు, గర్భిణులకు పీహెచ్‌సీల్లో కాన్పులు జరిగేలా చర్యలు తీసుకున్నారు. కార్యక్రమం అమల్లో అన్ని జిల్లాల పాలనాధికారుల కన్నా నల్గొండ కలెక్టరు ముందంజలో ఉండటంతో ఆయనకు ఈ అవార్డు వరించింది. అయితే ఈ అవార్డులు ఎప్పుడు అందజేస్తారో ప్రభుత్వం తెలపలేదు.

అవార్డుకు దోహదం చేసిన అంశాలివే...

హరితహారం విభాగంలో..

గ్రీన్ డే.. : సూర్యాపేట జిల్లా ఏర్పడిన సమయంలో కేవలం 3.3 శాతమే అటవీ ప్రాంతం ఉండేది. దీంతో వాతావరణ సమస్యలు అనేకం వచ్చేవి. అటవీ శాతాన్ని పెంచటానికి పాలనాధికారి చర్యలు ప్రారంభించారు. అందులో భాగంగా గత ఫిబ్రవరి నుంచి.. ప్రతి శుక్రవారాన్ని గ్రీన్‌డేగా ప్రకటించి మొక్కల సంరక్షణకు పూనుకున్నారు. ప్రస్తుతం అన్ని వర్గాల వారిని భాగస్వామ్యులుగా చేశారు.

☛ హరితహారం చేపట్టిన రెండేళ్లలో దాదాపు 1.50 కోట్ల మొక్కలు నాటారు. వాటిలో దాదాపు 85 శాతం మొక్కలను అంతర్జాలంతో అనుసంధానం చేశారు. మొదటి ఏడాది దాదాపు 90 లక్షల మొక్కలను సంరక్షించారు.

☛ మొక్కల సంరక్షణకు ప్రత్యేకంగా 'హరిత దళం' పేరిట ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఇది రాష్ట్రవ్యాప్తంగా పేరు తెచ్చుకుంది. దీనిని ఆదర్శంగా తీసుకున్న ప్రభుత్వం అన్ని జిల్లాల్లో గ్రీన్ బ్రిగేడియర్స్ పేరిట మొక్కల సంరక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. ఇది రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం అమలవుతోంది.

☛ ఈ ఏడాది హరితహారంలో భిన్నంగా దాదాపు 2 లక్షల ఆయుర్వేద మొక్కలను నాటించారు. జిల్లాలోని ఆయుర్వేద వైద్యులను ఇందులో భాగస్వామ్యులను చేసి చిన్నారులకు, ప్రజలకు ఉపయోగపడే మొక్కలను అందజేసేలా చర్యలు తీసుకున్నారు. వాటిని నాటించి సంరక్షణ బాధ్యతలను అప్పగించారు. త్వరలో 3 ఎకరాల్లో ఆయుర్వేద నర్సరీని ఏర్పాటు చేయనున్నారు.

☛ జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు వర్గాలు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు, జ్యుడీషియల్ వ్యవస్థను హరితహారంలో పాల్గొనేలా చేశారు. పారిశ్రామికవేత్తల నుంచి సేకరించిన సీఎస్ఆర్ నిధులతోనే మొక్కల సంరక్షణ చేపడుతున్నారు. అలాగే ప్రభుత్వం అధికారుల నిర్వహణ ఖర్చులకు కేటాయించే అడ్మినిస్ట్రేటివ్ ఫండ్‌ను మొక్కల సంరక్షణకు వ్యయం చేస్తున్నారు.

☛ మొదట పేదలకు పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. పండ్ల మొక్కల ప్రాధాన్యం వారికి తెలియపరిచి.. వాటిని సంరక్షించేలా తీసుకున్న ప్రయత్నం ఫలించింది. దాదాపు 10 నుంచి 20 లక్షల పండ్ల మొక్కలు ప్రస్తుతం పేదల ఇళ్లలో ఉన్నాయి. ఇలాంటి అంశాలను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం సూర్యాపేట పాలనాధికారి సురేంద్రమోహన్‌కు ఎక్సలెన్స్ అవార్డును ప్రకటించింది.

పేదలను భాగస్వామ్యులను చేయడం సంతోషంగా ఉంది:

సురేంద్ర మోహన్, పాలనాధికారి, సూర్యాపేట జిల్లా.

హరితహారం కార్యక్రమంలో నిరుపేదలను భాగస్వామ్యులుగా చేర్పినప్పుడు కలిగిన ఆనందం మాటల్లో చెప్పలేను. వారు పండ్లు తినటానికి అవస్థలు పడతారు. ఈ విషయాన్ని గమనించి అన్ని రకాల పండ్ల మొక్కలను పంపిణీ చేశాం. వారికి పోషికాహారంపై అవగాహన కల్పించి.. దానిలో తాజా పండ్ల ప్రాధాన్యతను వారికి అర్థమయ్యేలా తెలియజెప్పి మొక్కలను సంరక్షించేలా చేయడంలో విజయవంతమయ్యాం. అవార్డును హరితహారంలో నాతోపాటు కలిసి పనిచేసిన అన్ని వర్గాలకు అంకితమిస్తున్నా. ఇదే స్ఫూర్తితో మరిన్ని పనులు చేస్తా.

వర్ష'పాత లెక్కలు'..

(మొదటి పేజీ తరువాయి) గమనార్హం. తహసీల్దార్ కార్యాలయంలో ఉండే వర్షపాత నమోదు కేంద్రాల ద్వారా గ్రామాల్లోని వర్షపు లెక్కలు గణించడంపై గతం నుంచి వ్యతిరేకత ఉంది. అయినా అధికారులు పాత మూస పద్ధతిలోనే వెళ్లడంతో రైతులకు నష్టం వాటిల్లుతోంది.

ఆటోమేటిక్ యంత్రాల నిర్వహణ గాలికి

ప్రస్తుతం పాత మండలాల్లోని ఒక్కో తహసీల్దార్ కార్యాలయాల్లో ఒక్కో వర్షపాత నమోదు కేంద్రముంది. వీటితో పాటు మూడు జిల్లాల్లో మరో 118 ఆటోమేటిక్ వాతావరణ నమోదు కేంద్రాలున్నాయి. అయితే ఆ నమోదు కేంద్రాల నుంచి జిల్లా ప్రణాళిక కార్యాలయం (సీపీవో)కు సమాచారం చేరడం లేదు. వీటి సమాచారం సాంకేతిక యంత్రాల పరికరాలతో నేరుగా హైదరాబాద్‌లోని వాతావరణ కేంద్రంలో నమోదవుతుంది. జిల్లా అధికారులు కోరితే తప్ప ఈ సమాచారం అందని పరిస్థితి. మరోవైపు ప్రస్తుతమున్న సాధారణ వర్షపాత నమోదు కేంద్రాలు ఉన్నచోటే ఈ ఆటోమేటిక్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. దీంతో ఉన్న చోటే రెండు రెండు కేంద్రాలున్నాయి తప్పితే కొత్త మండలాల్లో వీటిని ఏర్పాటు చేయలేదు. ఆటోమేటిక్ కేంద్ర పర్యవేక్షణ అంతా హైదరాబాద్ నుంచే జరుగుతుండటంతో ఈ కేంద్రాలున్నాయో లేదో పని చేస్తున్నాయో లేదో అన్న విషయాలను స్థానిక అధికారులకు పట్టించుకోవడంలేదు.

రైతులకు తీరని నష్టం

రుతుపవనాల మందగమనంతో జులైలో మూడు జిల్లాల్లోనూ సాధారణ వర్షపాతం కంటే తక్కువగానే నమోదైనట్లు ఇటీవల భూగర్భ జల శాఖ తాజా నివేదికలో పేర్కొంది. వర్షాల విరామం (డ్రైస్పెల్) వల్ల ఇప్పటికే చాలా వరకు పత్తి, వరి లాంటి పంటలకు నష్టం జరిగింది. పరిస్థితి కొన్నాళ్లు ఇలాగే కొనసాగితే కరవు ఛాయలు ఏర్పడటం ఖాయం. వర్షాభావ పరిస్థితులను అంచనా వేయడం, కరవు పరిస్థితులను గుర్తించడంలో ప్రభుత్వం గతం నుంచి మండలాన్ని యూనిట్‌గా తీసుకుంటుంది. ఆయా మండలాల్లో కురిసిన వర్షాల గణాంకాలనే ఆధారంగా చేసుకొని వ్యవసాయ శాఖ అధికారులు ప్రభుత్వానికి నివేదికలు పంపిస్తారు. ఆ సీజన్‌లో పడాల్సిన సాధారణ వర్షపాతం, పడిన వర్షపాతాన్ని లెక్కించి ప్రభుత్వం కరవు మండలాలను ప్రకటిస్తుంది. కరవు మండలంగా ప్రకటించినపుడు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నుంచి ఉదార సాయం ఆ ప్రాంత రైతులకు అందుతుంది. ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాల వల్ల రైతులకు అందించే సాయంలో కోత పడే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం అమలు చేస్తోన్న పంటల బీమా పథకాన్ని సైతం మండలం యూనిట్‌గానే అమలు చేస్తున్నారు. భవిష్యత్తులో కరవు పరిస్థితులు ఏర్పడితే ఈ లెక్కలతో గందరగోళ పరిస్థితులు ఏర్పడటం ఖాయం. రెండేళ్ల క్రితం ఖరీఫ్‌లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడటంతో ఉమ్మడి జిల్లాలో 22 మండలాలను కరవు మండలాలుగా సర్కారు ప్రకటించింది. వాస్తవంగా జిల్లా అంతా కరవు పరిస్థితులే నెలకొన్నా ఈ గందరగోళ వాతావరణ గణాంకాల నమోదు కారణంగా కేవలం 22 మండలాలనే ప్రకటించారని రైతులు అప్పట్లో ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కొత్త మండలాల్లో వాతావరణ నమోదు కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు శాస్త్రీయ పద్ధతుల్లో వీటిని నివేదించేటట్లు చర్యలు తీసుకుంటే రైతులకు మేలు జరుగుతుంది.

గ్రామాల్లో ఏర్పాటు చేస్తే మేలు : ప్రతి పంచాయతీకి అధికార యంత్రాంగం తరఫున పంచాయతీ కార్యదర్శి, గ్రామ రెవెన్యూ అధికారులున్నారు. ప్రతి గ్రామ పంచాయతీ ఆవరణలో ఈ వర్షపాత నమోదు కేంద్రాలను ఏర్పాటు చేస్తే నమోదు ప్రక్రియ నిర్దిష్టంగా.. సమగ్రంగా జరిగే అవకాశముంది. సాంకేతిక సమాచారం కొత్త పుంతలు తొక్కుతున్న నేటి కాలంలో ఒక్కచోట పడిన వర్షపాతాన్ని మరోచోట అన్వయించడమేటని సాక్షాత్తు గణాంక శాఖ అధికారులే పెదవివిరుస్తున్నా సర్కారు ఆదేశాలు లేనిది తామూ ఏం చేయలేమని వారు వాదిస్తున్నారు.



మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం

ఏం జరుగుతుందో.. ఏమవుతుందో...

(మొదటి పేజీ తరువాయి) వరకు నిర్వహించలేదు. పరీక్షల కోసం విద్యార్థులు ఎదురుచూస్తున్నారు.

అయోమయంలో నాలుగో సెమిస్టర్ విద్యార్థులు: మహాత్మాగాంధీ యూనివర్సిటీ పరిధిలో బీఈడీ నాలుగో సెమిస్టర్ చదువుతున్న విద్యార్థులు ఆయోమయంలో ఉన్నారు. గతంలో సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించకపోవడంతో చాలామంది బ్యాక్‌లాగ్ సబ్జెక్టులు అలాగే మిగిలిపోయాయి. రెగ్యులర్ విద్యార్థులతో కలిపి బ్యాక్‌లాగ్ పరీక్షలను నిర్వహించాలనే నిబంధన ఉన్నా రెండేళ్లలో ఈ విధానంలో యూనివర్సిటీ అధికారులు సప్లిమెంటరీ పరీక్షలే జరపలేదు. ఇప్పుడు ప్రస్తుత సెమిస్టర్ సబ్జెక్టులతో పాటు బ్యాక్‌లాగ్ సబ్జెక్టుల కోసం పరీక్షలు నిర్వహించినా ఒక్కసారే ఉత్తీర్ణత సాధిస్తామా అనే సంశయంలో విద్యార్థులు ఉన్నారు.

ఆందోళనలో టెట్ అర్హత సాధించిన విద్యార్థులు: ఉమ్మడి నల్గొండ జిల్లాలో సుమారు 34 బీఈడీ కళాశాలలున్నాయి. వీటిలో ప్రస్తుతం నాలుగో సెమిస్టర్ చదువుతున్న విద్యార్థులు సుమారు 2,300మంది వరకు ఉన్నారు. వీరిలో సుమారు 300 మందికి పైగా విద్యార్థులు ఇటీవల ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)లో అర్హత సాధించినట్లు సమాచారం. ఇందులో చాలామందికి బీఈడీ ప్రథమ, ద్వితీయ, తృతీయ సెమిస్టర్లో బ్యాక్‌లాగ్ సబ్జెక్టులు ఉన్నట్లు తెలిసింది. మరికొద్ది రోజుల్లో నాలుగో సెమిస్టర్ పూర్తవుతుంది. బీఈడీలో బ్యాక్‌లాగ్ సబ్జెక్టులు అలానే ఉండే... యూనివర్సిటీ అధికారులు సప్లిమెంటరీ నిర్వహించకపోయే.. టెట్‌లో అర్హత సాధించాం. డీఎస్సీ నోటిఫికేషన్ పడితే మా పరిస్థితి ఏంటి... బ్యాక్‌లాగ్ సబ్జెక్టులు ఉంటే డీఎస్సీకి అనర్హులమవుతాం. అనే ఆందోళనలో విద్యార్థులు ఉన్నారు. బ్యాక్‌లాగ్ సబ్జెక్టుల కోసం సప్లిమెంటరీ పరీక్షలు ఎప్పుడు నిర్వహిస్తారు? నిర్వహించినా అన్నింటిలో ఒక్కసారికే ఉత్తీర్ణత సాధిస్తామా.. ఏం జరుగుతుందో.. ఏం అవుతుందో అనే నిరాశలో ప్రస్తుతం బీఈడీ విద్యార్థులు ఉన్నారు.

రెండో సెమిస్టర్ విద్యార్థుల ఇబ్బందులు

2016-18 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు ప్రస్తుతం రెండో సెమిస్టర్‌లో ఉన్న సంగతి విదితమే. అయితే ఈ ఏడాది మార్చిలో కావాల్సిన ప్రథమ సెమిస్టర్ పరీక్షలు నేటికి జరుగపోవడంతో వీరు సైతం ఆందోళనలో ఉన్నారు. ఈ ఏడాది అక్టోబర్‌లో ప్రథమ, ద్వితీయ సెమిస్టర్ పరీక్షలన్నీ ఒకేసారి నిర్వహిస్తే ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉంటుందని చెబుతున్నారు.

యూనివర్సిటీ అధికారుల అలసత్వం

శ్రీలత, బీఈడీ నాలుగో సెమిస్టర్

నేను ప్రస్తుతం నకిరేకల్‌లోని ఓ ప్రైవేటు బీఈడీ కళాశాలలో బీఈడీ నాలుగో సంవత్సరం చదువుతున్నాను. ఇటీవలే టెట్‌లో అర్హత సాధించాను. బీఈడీ రెండో సెమిస్టర్‌లో ఓ సబ్జెక్టు బ్యాక్‌లాగ్ ఉంది. సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించకపోవడంతో ఇంకా అందులో ఉత్తీర్ణత సాధించలేదు. త్వరలో నాలుగో సెమిస్టర్ పూర్తవనుంది. యూనివర్సిటీ అధికారులు అలసత్వం వీడకుంటే మున్ముందు మరిన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. ఇప్పటికైనా అధికారులు బ్యాక్‌లాగ్‌ల కోసం సప్లిమెంటరీ పరీక్షలను త్వరగా నిర్వహించి విద్యార్థులకు న్యాయం చేయాలి.

అక్టోబర్‌లో అన్ని పరీక్షలు

ఆకుల రవి, ఎంజీయూ పరీక్షల నియంత్రణ అధికారి

ఈ ఏడాది బీఈడీ మొదటి సెమిస్టర్ పరీక్షలను వివిధ కారణాలతో నిర్వహించలేకపోయాం. వాస్తవానికి మొదటి సెమిస్టర్ విద్యార్థులతో కలిపి రెండోసెమిస్టర్ విద్యార్థులకు బ్యాక్‌లాగ్ పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుంది. కానీ అలా జరగపోవడం వల్ల మొదటి, రెండో, మూడో సెమిస్టర్లో బ్యాక్‌లాగ్ సబ్జెక్టుల పరీక్షలను విద్యార్థులు రాయలేకపోయారు. వచ్చే అక్టోబర్‌లో జరిగే రెండో సెమిస్టర్ పరీక్షలప్పుడు మొదటి సెమిస్టర్ రెగ్యులర్, మొదటి సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలను నిర్వహిస్తాం. విద్యార్థులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.


కట్టకొమ్ముగూడెం వెళ్లు రోడ్డులో వెలిసిన వెంచర్

కొల్లగొడుతున్నారు.. 'కోట్లు' మేస్తున్నారు!

● కోదాడలో స్థిరాస్తి దందా

కోదాడ, న్యూస్‌టుడే: శరవేగంగా అభివృద్ధి చెందిన సూర్యాపేట జిల్లా కోదాడలో స్థిరాస్తి వ్యాపారులు అక్రమాలకు తెరలేపారు. పట్టణ పరిసరాల్లో అనుమతులు లేకుండా వ్యవసాయ భూముల్ని ప్లాట్లుగా మార్చి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. రూ.లక్షలకు కొనుగోలు చేసి రూ.కోట్లకు విక్రయిస్తూ పురపాలక సంఘ ఆదాయానికి గండి కొడుతున్నారు. పట్టణ ప్రణాళిక అధికారుల కనుసన్నల్లోనే ఈ వ్యవహారం మొత్తం జరుగుతోంది.

అక్రమ వెంచర్లు ఇవే: ★ కోదాడ పట్టణ శివారు కట్టకొమ్ముగూడెం రోడ్డులో 24, 26 వార్డుల మధ్యలో అనుమతులు లేకుండా ఎకరన్నర విస్తీర్ణంలో వెంచర్ ఏర్పాటు చేశారు. అందులో తారు రోడ్డు వేయాలని ప్రయత్నిస్తుండగా కొందరు అడ్డుకోవడంతో పనుల్ని నిలిపివేశారు. కోదాడకు ఆనుకుని ఉన్న ఆ ప్రాంతంలో ప్లాట్లుగా విభజించి గజం రూ.5 వేలు చొప్పున విక్రయించేందుకు సిద్ధమవుతున్నారు. పట్టణ ప్రణాళిక అధికారులు, కొందరు కౌన్సిలర్లు స్థిరాస్తి వ్యాపారుల వద్ద భారీ మొత్తంలో డబ్బులు ఆశించినట్లు సమాచారం. 'మొత్తాలు' చేతులు మారిన వెంటనే రెండుమూడు రోజుల్లో పనులు ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు.

★ కోదాడ శివారు శ్రీరంగాపురం గ్రామ సమీపంలో గుడిబండ రోడ్డు పెట్రోల్ బంక్ వెనుక భాగాన అనుమతులు లేకుండానే ఓ స్థిరాస్తి వ్యాపారి రెండు ఎకరాల్లో వెంచర్ వేసి ఇళ్లను నిర్మిస్తున్నారు. వీటిని విక్రయించడంతో పాటు ఈ వెంచర్‌లో ఖాళీ ప్లాట్లు కూడా అమ్ముతున్నారు. ఇటీవల కొందరు కౌన్సిలర్లు ఇది అక్రమమని అనుమతులు లేకుండా వెంచర్ వేయడం సరికాదని అడ్డుకున్నారు. సదరు వ్యాపారి అధికారులకు రూ.లక్షల్లో ముట్టచెప్పినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇక్కడ కూడా ఒక్కో గజం రూ.5 వేలు నుంచి రూ.6 వేల వరకు విక్రయిస్తున్నారు. శ్రీరంగాపురం సమీపంలో బైపాస్‌రోడ్డుకు, పట్టణ ప్రధాన రహదారికి మధ్యలో ఎకరన్నర విస్తీర్ణంలో వెంచర్ వేసి ప్లాట్లు అమ్ముకుంటున్నారు. నిబంధనల ప్రకారం లేఅవుట్‌లో పది శాతం భూమిని పురపాలక సంఘానికి రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంది. పట్టణంలో జోరుగా సాగుతున్న స్థిరాస్తి వ్యాపారానికి అధికారుల అండదండలు ఉన్నాయనే ఆరోపణలు వినవస్తున్నాయి. అనధికారిక లేఅవుట్లపై అధికారులు చర్యలు తీసుకోకపోవడం ఆరోపణలకు బలం చేకూరుస్తున్నాయి. పురపాలక సంఘ చట్టం 1965 సెక్షన్ 184, 185 ప్రకారం అనధికారిక లేఅవుట్ల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఇటీవల అనుమతి లేని లేఅవుట్లలో రాళ్లను తొలగించినట్లే తొలగించి చేతులు దులుపుకున్నారు. తిరిగి వ్యాపారం జరుగుతోంది.

అనుమతి లేని నిర్మాణాలు: పట్టణంలో అనుమతి లేకుండా నిర్మాణాలు చేస్తున్నారు. కోదాడ శివారు బైపాస్ రోడ్డులోని ఓ పాఠశాల భవనం ఎలాంటి అనుమతి లేకుండా నిర్మించారు. ఈ విషయమై పలువురు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదు. ఇంకా అక్రమ నిర్మాణాలు పట్టణంలో అనేకం ఉన్నాయి.

నోటీసులు జారీ చేశాం:

కందుల అమరేందర్‌రెడ్డి, పురపాలక సంఘ కమిషనర్

పట్టణంలో అనుమతి లేకుండా వెంచర్లు ఏర్పాటు చేసిన వారికి నోటీసులు జారీ చేశాము. 2015 తర్వాత అనుమతి లేని వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేస్తే ఇంటి నిర్మాణానికి పురపాలక సంఘ అనుమతులు నిలిపివేశాము. 2015కు ముందుగా అనుమతి లేని వెంచర్లలో కొనుగోలు చేసిన వారికి మాత్రం ప్రభుత్వ నిబంధనల మేరకు రెగ్యులరైజేషన్ కింద దరఖాస్తులు తీసుకున్నాము. అనుమతి లేని వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేయవద్దు.


కేఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో ఉద్యానవనం

అరుదైన మొక్కల పెంపకం

అరుదైన ఔషధ, ఎడారి మొక్కలు, కలబంధ, బ్రయోపెల్లిం, లెమన్ గ్రాస్, వట్టివేరు, జట్రోప, గురువింద, పెద్ద కలెంకాయ, పెద్ద ఉసిరి, నేల ఉసిరి, నల్లేరు, వావిలాకు, పూలమొక్కలు మందార, గన్నేరు, నూరువరహాలు, సన్నజాజి, పారిజాత, బిల్లగన్నేరు, మల్లె, సంపంగి, లిల్లితోపాటు మామిడి, నిమ్మ, రేగు, నేరేడు, చింత తదితర మొక్కలు విద్యార్థులకు ప్రత్యక్ష పాఠ్యాంశాలుగా కనిపిస్తున్నాయి. ప్రధానంగా డిగ్రీ విద్యార్థులకు వృక్షశాస్త్ర పాఠం బోర్ కొట్టకుండా ఉండాలంటే ప్రయోగాల ద్వారానే సాధ్యమవుతుంది. విద్యార్థులు పాఠ్యాంశానికి చెందిన మొక్కలను ప్రయోగశాలకు తీసుకెళ్లి మైక్రోస్కోప్ ద్వారా వాటి లక్షణాలు, నిర్మాణాలు తదితర అంశాలను సులభంగా అర్థం చేసుకుంటున్నారు.

ప్రయోగ పాఠం.. వికాసానికి బీజం

- ఔషధ మొక్కల గని కేఆర్ఆర్ డిగ్రీ కళాశాల
- పాఠ్యాంశాలను సులభంగా ఆకళింపు చేసుకుంటున్న విద్యార్థులు


నిమ్మగడ్డిని పరిశీలిస్తున్న వృక్షశాస్త్ర అధ్యాపకులు


ఉద్యానవనంలో మొక్కలపై పరిశోధనలు చేస్తున్న విద్యార్థినులు



నల్లేరు



వట్టివేర్లు

కోదాడ పట్టణం, న్యూస్‌టుడే: ప్రయోగపూర్వకంగా చెప్పే పాఠాలు విద్యార్థులకు వికాసాన్ని కలిగిస్తాయని ఆ కళాశాల అధ్యాపకులు భావిస్తున్నారు. ఇందుకు కఠోరంగా శ్రమించి వివిధ ప్రాంతాల నుంచి రకరకాల మొక్కలను తీసుకొచ్చి సువిశాలంగా ఉన్న కళాశాల ఆవరణలో నాటారు. ప్రస్తుతం సుమారు 200 మొక్కలు ఉండటం వల్ల కళాశాల ఉద్యానవనంగా మారింది. కాలక్షేపానికో, ప్రాంగణం అందంగా ఉండటానికో కాకుండా విద్యార్థుల చదువులకు ఉపయోగపడేలా మొక్కలను అపురూపంగా పెంచుతున్నారు. పాఠ్యాంశాల్లో ఉన్న ఔషధ మొక్కల స్వరూపాలు, కాండం, వేళ్లు, ఆకుల నిర్మాణాలు, అంతర్ నిర్మాణాలు, ప్రత్యుత్పత్తి, శాఖోత్పత్తి, ఆహార తయారీ, వాటి ఉపయోగాలు తదితర అంశాలను క్షుణ్ణంగా ప్రయోగాల ద్వారా తెలుసుకునేందుకు ఉద్దేశింపబడినవి. ఇది ఎక్కడో జరుగుతున్న ప్రక్రియ కాదు. కోదాడ పట్టణంలోని కేఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో మొక్కల పెంపకం జరుగుతోంది.

శాస్త్రీయ నామాలపై అవగాహన.. మొక్కలకు సాధారణ నామాలతోపాటు వృక్షశాస్త్రంలో శాస్త్రీయ నామాలు పెడుతుంటారు. విద్యార్థులకు శాస్త్రీయ నామాలు అంత తొందరగా ఒంటబట్టవు. అందుకోసం అధ్యాపకులు ఈ మొక్కల వద్ద శాస్త్రీయ నామాలతో బోర్డులు రాసి పెడుతున్నారు. విద్యార్థులు నిత్యం ఉద్యానవనంలో శాస్త్రీయ నామాలతో ఉన్న మొక్కలను గమనిస్తూ ఉండటంతో పాఠ్యాంశాలపై సమగ్రమైన పట్టు సాధిస్తున్నారు.

అరుదైన మొక్కలను చూస్తున్నాం

–నాగు, తృతీయ సంవత్సరం



వృక్షశాస్త్రంలో బయట ఎక్కడా కనిపించని మొక్కలకు సంబంధించిన పాఠాలు ఉన్నాయి. ఎడారులు, అడవుల్లో ఉండే మొక్కల గురించి ప్రత్యక్షంగా చూసి తెలుసుకోవడం అంత సులభం కాదు. కానీ మా కళాశాల అధ్యాపకులు రకరకాల మొక్కలు తెచ్చి వాటిని మా ద్వారానే పెంచుతూ పాఠాలు బోధిస్తున్నారు. మాకు ఎంతో ప్రయోజనకరంగా ఉంది.

ఔషధ మొక్కల ఉపయోగాలు తెలుసుకుంటున్నాం..


–ఉమారాణి, తృతీయ సంవత్సరం



మా కళాశాల ఉద్యానవనంలో ఉన్న ఔషధ మొక్కలను నిత్యం చూస్తూ అధ్యాపకుల ద్వారా వాటి ఉపయోగాలు తెలుసుకుంటున్నాం. మా ఇళ్లల్లోనూ వాటిని పెంచి మా కుటుంబ సభ్యులకు వచ్చే వ్యాధుల నివారణకు ఉపయోగించుకుంటున్నాం. మొక్కల పెంపకంపై ఆసక్తి పెరుగుతుంది.

సులభంగా పాఠ్యాంశంపై అవగాహన..

–పి.వి.లక్ష్మీనారాయణ, వృక్షశాస్త్ర విభాగాధిపతి



విజ్ఞానశాస్త్రంలో పాఠాలు ఉపన్యాస పద్ధతిలో బోధిస్తే విద్యార్థులకు ప్రయోజనం ఉండదు. గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం, తమ్మరలోని ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు జకోటియా వనం నుంచి పలు రకాల ఔషధ, ఏడారి మొక్కలు తెచ్చి నాటాం. మొక్కలను చూపిస్తూ పాఠాలు బోధిస్తున్నారు. విద్యార్థులకు ప్రయోగ పాఠాలు ఆసక్తిని పెంచుతున్నాయి.

అధ్యాపకుల కృషి మరువలేం..

–అర్వపల్లి శంకర్, ప్రిన్సిపల్



బీఎస్సీ, బీజడ్‌సీ విద్యార్థులకు వృక్షశాస్త్ర పాఠ్యాంశాల్లో ఉండే అరుదైన మొక్కల సేకరణ, వాటి పెంపకం విషయంలో అధ్యాపకుల కృషి ఎంతో ఉంది. నేడు 200 రకాల మొక్కలతో పలు రకాల చెట్లతో కళాశాల నందనవనంగా ఉంది. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు శ్రద్ధ తోడవటంతో ఎక్కడా లేని విధంగా మా కళాశాలలో ప్రయోగాల ద్వారా పాఠాల బోధన జరుగుతోంది.


గ్రంథాలయంలో పుస్తకాలు


గ్రంథాలయంలో దిన పత్రికల రీడింగ్ హాల్

విజ్ఞానం

జ్ఞాన నేస్తం

- అందుబాటులో 54 వేల పుస్తకాలు
- డిజిటలైజ్ చేయటంతో విద్యార్థులకు ఉపయుక్తం
- నల్గొండ ఎన్జీ కళాశాల గ్రంథాలయానికి ఘన కీర్తి

ఆ కళాశాల విద్యార్థులకు పుస్తకం కొనుక్కోవాల్సిన అవసరం లేదు. కంప్యూటర్ ద్వారా ఏ పుస్తకాన్నైనా చిటికెలో వెతుక్కునే అవకాశం.. అందుబాటులో అంతర్జాల సౌకర్యం, దినపత్రికలు చదువుకునేందుకు ప్రత్యేకమైన గది, కార్డు సిస్టం ద్వారా పుస్తకాల పంపిణీ, పోటీ పరీక్షలకు సంబంధించిన అనేక పుస్తకాలు, పూర్తిగా డిజిటలైజ్డ్ చేయబడి ఎంతోమందికి జ్ఞాన నేస్తంగా నిలుస్తోంది ప్రభుత్వ కళాశాల గ్రంథాలయం. తెలంగాణలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఎక్కడా లేని విధంగా సకల సౌకర్యాలతో అతి పెద్ద గ్రంథాలయంగా పేరు సంపాదించుకుని ఆదర్శంగా నిలుస్తున్న నల్గొండ నాగార్జున ప్రభుత్వ డిగ్రీ (ఎన్జీ) కళాశాల గ్రంథాలయంపై 'న్యూస్‌టుడే' కథనం

నల్గొండ టౌన్, న్యూస్‌టుడే:

నల్గొండ పట్టణంలోని ఎన్జీ కళాశాలకు గ్రంథాలయం తలమానికంగా నిలుస్తోంది. ఇక్కడి గ్రంథాలయంలో సుమారు 54 వేల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. వివిధ కోర్సులకు సంబంధించిన అకడమిక్ పుస్తకాలు, పోటీ పరీక్షల పుస్తకాలు, పీజీ ఎంట్రెన్స్ పుస్తకాలు, జర్నల్స్, తదితర ఎన్నో రకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. దీనిని ఉపయోగించుకుని ఇప్పటివరకు ఎంతోమంది విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించారంటే అతిశయోక్తి కాదు.

సాంకేతిక సొబగులు..

గ్రంథాలయం పూర్తిగా డిజిటలైజ్డ్ చేయబడింది. కళాశాలలో చదివే విద్యార్థులకు ఏ పుస్తకం కావాలన్నా కళాశాల కార్డుతో కంప్యూటర్ ద్వారా తీసుకోవచ్చు. గ్రంథాలయంలో ఏ పుస్తకం కావాలన్నా కంప్యూటర్‌లో చిటికెలో వెతుక్కునే అవకాశం ఉంది. ప్రతి విద్యార్థికి 15 రోజులకు 2 పుస్తకాల చొప్పున అందిస్తారు. ఇంట్లో ఉండి కూడా కళాశాల గ్రంథాలయంలోని అన్ని రకాల పుస్తకాలను అంతర్జాలం ద్వారా చదువుకోవచ్చు. ఈ సౌలభ్యం ప్రస్తుతం కళాశాల పీజీ విద్యార్థులకు, అధ్యాపకులకు మాత్రమే అందుబాటులో ఉంది. వీరికి లైబ్రరీ లాగిన్ ఐడీ, పాస్‌వర్డ్ ఇచ్చి అంతర్జాలం ద్వారా కళాశాల గ్రంథాలయంలోని జర్నల్స్, అకాడమి పుస్తకాలను చదువుకునే అవకాశం కల్పిస్తున్నారు. గ్రంథాలయంలో వివిధ కంప్యూటర్ల ద్వారా అవసరాన్ని బట్టి విద్యార్థులు అంతర్జాలం ఉపయోగించుకునే సౌలభ్యముంది.

దినపత్రికల రీడింగ్ హాల్..

ఎన్జీ కళాశాల గ్రంథాలయంలో విద్యార్థులు దినపత్రికలు చదువుకునేందుకు రీడింగ్ హాల్ ఉంది. ఇందులో నిత్యం సుమారు 24 దినపత్రికలను అందుబాటులో ఉంచుతారు. దినపత్రికల్లో ఏదైనా విద్యార్థులకు అవసరమైన సమాచారం వస్తే దాన్ని జిరాక్సు ద్వారా తీసుకునే వెసులుబాటు కల్పించారు. పుస్తకాలు, పత్రికలు చదువుకునేందుకు నిత్యం గ్రంథాలయానికి సుమారు 800 మంది విద్యార్థులు, అధ్యాపకులు వస్తుంటారు.

పోటీ పరీక్షలకు ప్రత్యేకమైన పుస్తకాలు..

గ్రంథాలయంలో వివిధ కోర్సులకు సంబంధించిన అకడమిక్ పుస్తకాలే కాకుండా పోటీ పరీక్షలకు అవసరమైనవి అందుబాటులో ఉన్నాయి. రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లోకెల్లా నల్గొండ ఎన్జీ కళాశాల గ్రంథాలయం అతిపెద్దది. గ్రంథాలయంలో ఎప్పటికప్పుడు అవసరాలకు అనుగుణంగా పుస్తకాలను అందుబాటులో ఉంచుతుండటం గమనార్హం.

అన్ని పుస్తకాలు లభిస్తున్నాయి

–సీహెచ్.రేణుక, బీజడ్‌జీ, తృతీయ సంవత్సరం



మా కళాశాలలోని గ్రంథాలయంలో అన్ని రకాల పుస్తకాలు దొరుకుతున్నాయి. కార్డు సిస్టం ద్వారా మాకు పుస్తకాలు అందిస్తున్నారు. డిగ్రీ మొదటి సంవత్సరం నుంచి గ్రంథాలయ సేవలు వినియోగించుకున్నాను. ఇక్కడి పుస్తకాలతోనే పరీక్షల్లో మంచి మార్కులు సాధించగలిగాను. నిత్యం ఒక్కసారైనా గ్రంథాలయానికి వచ్చి కాసేపు చదువుకుని వెళ్తాను. మా కళాశాల గ్రంథాలయం విద్యార్థులకు ఒక వరం.

నిత్యం దినపత్రికలు చదువుతా..

–కె.పుష్పలత, బీజడ్‌జీ, తృతీయ సంవత్సరం



మా కళాశాల గ్రంథాలయానికి ఎంతో పేరు ప్రఖ్యాతలు ఉన్నాయి. విద్యార్థులకు అవసరమయ్యే అన్ని పుస్తకాలు దొరుకుతాయి. అకడమిక్ పుస్తకాలే కాకుండా పోటీ పరీక్షలకు సబంధించిన పుస్తకాలు ఎన్నో ఉన్నాయి. మాకు కావాల్సిన పుస్తకాలను ఇక్కడే కాకుండా ఇంటికి తీసుకెళ్లి చదువుకుంటాం. కళాశాల గ్రంథాలయంలో దినపత్రికల రీడింగ్ హాల్ ప్రత్యేకమైంది. నిత్యం ఈ పత్రికలను చదివి అవసరమైన సమాచారాన్ని నోట్ చేసుకుంటాను.

విజ్ఞాన గని మా గ్రంథాలయం..

–ఆర్.నాగేందర్‌రెడ్డి, ఎన్జీ కళాశాల ప్రిన్సిపల్




మా కళాశాల గ్రంథాలయం విద్యార్థులకు విజ్ఞాన గని. ఇక్కడి గ్రంథాలయాన్ని ఉపయోగించుకుని ఎంతోమంది ఉన్నత ఉద్యోగాలు సాధించారు. గ్రంథాలయాన్ని ఇప్పటి వరకు అనేకమంది ఉన్నతాధికారులు, మంత్రులు, ఎమ్మెల్యేలు సందర్శించి ప్రశంసించారు. విద్యార్థులకు సంబంధించి అన్ని రకాల పుస్తకాలను గ్రంథాలయంలో అందుబాటులో ఉంచుతున్నాం. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ముందడుగు వేస్తాం.

శ్రీ క్రీడలంటే ఆ యువకుడికి చిన్న నాటినుంచి మక్కువ.. ఎక్కడ ఆటల పోటీలు జరుగుతున్నా అక్కడికి చేరుకుని తనివితీరా తిలకించడం సరదా.. తనకిష్టమైన ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్‌లో శిక్షణ పొంది జాతీయ స్థాయికి ఎదగాలన్నది ఆయన జీవిత లక్ష్యం.. ఓ వైపు చదువును కొనసాగిస్తూనే నిరంతరం శ్రమించారు. వివిధ క్రీడలతో పాటు పరుగు పందేల్లో రాణిస్తూ జాతీయ స్థాయిలో విజేతగా నిలిచారు. సెప్టెంబర్ నెలాఖరులో నేపాల్‌లో జరిగే అంతర్జాతీయ ఖోఖో పోటీలకు ఎంపికై తన చిరకాల స్వప్నాన్ని సాకారం చేసుకున్నారు. ఈ జట్టుకు ఆ యువకుడే కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు. మఠంపల్లికి చెందిన కర్నాటి తరుణ్‌రెడ్డి రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో ఖోఖో, వాలీబాల్, 800, 1,500 మీటర్ల పరుగు పందేల్లో స్వర్ణ, రజత పతకాలు, జ్ఞాపికలను సాధించారు. ప్రస్తుతం నల్గొండలోని డాన్‌బాస్కో అకాడమిలో డిగ్రీ చదువుతున్న తరుణ్.. ఖాళీ సమయాల్లో పరిసర పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు వాలీబాల్, ఖోఖో, అథ్లెటిక్స్‌లో ఉచితంగా శిక్షణ ఇస్తున్నారు. ప్రతి సంవత్సరం మఠంపల్లిలో తండ్రి కేసీరెడ్డి పేరుతో క్రీడలను నిర్వహిస్తూ గ్రామీణ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు.

-మఠంపల్లి, న్యూస్‌టుడే:

క్రీడావని


వాలీబాల్‌లో క్రీడాకారులకు శిక్షణ ఇస్తున్న తరుణ్‌రెడ్డి

ఆటల్లో ఆగని పరుగు

- పరుగు పందేల్లో పలుమార్లు ప్రథమ స్థానం
- నేపాల్‌లో జరిగే అంతర్జాతీయ ఖోఖో పోటీలకు ఎంపిక


800 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానంలో నిలిచిన తరుణ్‌రెడ్డి (ముందున్న వ్యక్తి), (పాత చిత్రం)

వివిధ క్రీడల్లో వరించిన విజయాలు

- 2012లో 31వ జాతీయస్థాయి మాన్ట్‌ఫోర్ట్ క్రీడల్లో తరుణ్‌రెడ్డి 800, 1,500 మీటర్ల పరుగు పందెంలో స్వర్ణ, రజత పతకాలను సాధించారు. వాలీబల్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించి విజయ తీరానికి నడిపించారు.
- 2013లో మహబూబ్‌నగర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి 800 మీటర్ల పరుగు పందెంలో విజయం సాధించారు.
- 2015లో నల్గొండలోని ఎంజీ విశ్వవిద్యాలయంలో జరిగిన క్రాస్‌కంట్రీలో పాల్గొని విజేతగా నిలిచారు.
- 2016లో నల్గొండలో జరిగిన ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో 400, 800 మీటర్ల పరుగులో రెండు, స్వర్ణ, ఒక రజత పతకాలను సాధించారు.
- 2016లో డాన్‌బాస్కో అకాడమి ఆధ్వర్యంలో నల్గొండలో జరిగిన తెలంగాణ టెన్నీస్, క్రికెట్ టోర్నమెంట్‌లో రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. అదే సంవత్సరం నవంబరులో వనపర్తి జిల్లాలో జరిగిన టోర్నమెంట్‌లో నల్గొండ జట్టు తరపున రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు.
- 2016 జనవరిలో నల్గొండ డాన్‌బాస్కో జిల్లాస్థాయి అథ్లెటిక్స్‌లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు.

2017లో తెలంగాణ రూరల్ ఒలింపిక్ అసోసియేషన్ తరపున జులై 29, 30, 31 తేదీల్లో యూపీలోని మతుర జిల్లా కేంద్రంలో జరిగిన జాతీయ స్థాయి ఖోఖో పోటీల్లో తరుణ్‌రెడ్డి కెప్టెన్‌గా ఉన్న జట్టు ప్రథమ స్థానంలో నిలిచి నేపాల్‌లో సెప్టెంబర్ నెలాఖరులో జరిగే అంతర్జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. డాన్‌బాస్కో అకాడమి సహకారంతోనే తాను క్రీడల్లో రాణించగలిగినట్లు తరుణ్ చెబుతున్నారు. సంస్థ డైరెక్టర్ ఫాదర్ బాలశౌరెడ్డి ఆర్థిక సహకారాన్నందించి ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు.


జాతీయస్థాయిలో జరిగిన వివిధ క్రీడల్లో సాధించిన పతకాలు, ప్రశంస పత్రాలతో తరుణ్‌రెడ్డి

- తండ్రి పేరిట స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు
- ఆదర్శంగా నిలుస్తున్న సోదరులు

మరుపురాని జ్ఞాపకం.. చెదరని సంకల్పం

మేళ్లచెరువు, న్యూస్‌టుడే: కొందరు ప్రభుత్వ ఉద్యోగులు అంకితభావంతో విధులు నిర్వర్తిస్తుంటారు. అదే ఉపాధ్యాయులైతే.. విద్యార్థుల్లో నెలకొన్న ప్రతిభకు తగిన ప్రోత్సాహం అందిస్తారు. భావి పౌరుల ఉజ్వల భవిష్యత్తు కోసం తపన పడుతుంటారు. వారికి ఇతోధికంగా సాయపడుతుంటారు. అలాంటి వారిలో ఒకరైన ఉపాధ్యాయుడు అకస్మాత్తుగా మృత్యుఒడిలోకి చేరిపోయారు. అయినా.. ఆయన ఆశయం నీరుగారలేదు. ఆశయ సాధనకు ఆయన వారసులే ముందడుగు వేశారు. గురువు జ్ఞాపకాలు అందరి మదినిండా ఉండాలని.. యేటా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

తండ్రి ఆశయ సాధనలో..

మేళ్లచెరువు మండల పరిషత్తు కార్యాలయంలో సూపరింటెండెంటుగా పనిచేస్తున్న జోగు శ్రీనివాస రెడ్డి, ఆయన సోదరుడు అరవింద్‌రెడ్డి తన తండ్రి దివంగత పిచ్చిరెడ్డి పేరిట యేటా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. పిచ్చిరెడ్డి స్వగ్రామం గరిడేపల్లి మండలం పొనుగోడు. పొనుగోడు, గడ్డిపల్లితో పాటు వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో 1988 వరకు ఉపాధ్యాయుడిగా పనిచేశారు. మఠంపల్లి, నేరేడుచర్ల మండలాల్లోనూ పిచ్చిరెడ్డి ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తించారు. ఆయన జిల్లా స్థాయి కబడ్డీ, వాలీబాల్ ఆటగాడు. ఆ సమయంలో క్రీడలు, ఎన్‌సీసీ వైపు విద్యార్థులను ఆకర్షితులను చేసేవారు. అదే సమయంలో తాను పనిచేసిన పాఠశాలల్లో కనీసం ఒక కళా వేదికనైనా ఏర్పాటు చేయాలని అనుకునేవారు. ఆ దిశగా ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ సమయంలోనే 1988లో ఆయన చనిపోయారు.

దాతృత్వం



రఘునాథపాలెం జడ్పీహెచ్ఎస్‌లో నిర్మించిన కళావేదిక



ఫౌండేషన్ అందించిన క్రీడా దుస్తులతో విద్యార్థులు

ఆకాంక్షలను నెరవేరుస్తూ..


ఆర్థికంగా ఉన్న కుటుంబం కావటంతో ఆయన కుమారులు తండ్రి ఆశయానికి భంగం కలగకుండా ముందడుగు వేశారు. ఒక్క కళా వేదికలే కాకుండా పేద పిల్లల విద్య కోసం సాయపడాలని నిర్ణయించుకున్నారు. అదే క్రమంలో.. 1994లో జోగు పిచ్చిరెడ్డి పేరిట స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేశారు. సంస్థ పేరిట 1996లో మఠంపల్లి మండలం రఘునాథపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో రూ.లక్షతో కళావేదిక నిర్మించారు. ఆ తర్వాత రూ.80 వేలతో గరిడేపల్లి మండలం పొనుగోడులో జోగు లచ్చమ్మ పేరుతో కళావేదిక నిర్మించారు. గరిడేపల్లి మండలం గడ్డిపల్లిలో రూ.80 వేలుతో ఇంకో కళావేదిక నిర్మించారు. ఆ తర్వాత హుజూర్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో రూ.2.20 లక్షలతో కళావేదిక నిర్మాణం పూర్తి చేశారు. ప్రస్తుతం ఆ కళావేదికలపై ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

విద్యార్థుల చదువులకు సాయపడుతూ..

- 1990 - 2012 వరకు జోగు పిచ్చిరెడ్డి ఫౌండేషన్ పేరిట విద్యార్థులకు ఉపకారవేతనాలు పంపిణీ చేశారు. ఏడు, పది తరగతుల్లో ప్రథమ, ద్వితీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక నగదు అందజేశారు.
- 15 సంవత్సరాల నుంచి ఇంటర్ చదివే ఉన్నత వర్గాల్లోని పేద పిల్లలకు ఏటా కళాశాల రుసుములు చెల్లిస్తున్నారు. యేటా ఇద్దరు చొప్పున ఇప్పటి వరకు 20 మందికి ఆర్థిక సాయం అందజేశారు.
- రెండేళ్ల నుంచి డిప్లొమా చేస్తున్న విద్యార్థులకు యేటా రూ.15 వేల చొప్పున అందిస్తున్నారు. ఒకరిది డిప్లొమా పూర్తయింది. మరో విద్యార్థి చదువుతున్నారు.
- క్రీడా పోటీల్లో పాల్గొనే విద్యార్థులకు క్రీడా దుస్తులను అందజేస్తున్నారు. ఏటా ఒక్కో తరగతికి ఇస్తున్నారు.
- నియోజకవర్గంలోని పలు దేవాలయాల అభివృద్ధికి ఆర్థిక సాయం చేస్తున్నారు.
- ఇటీవలే మేళ్లచెరువు మండల పరిషత్తు కార్యాలయంలో తన తండ్రి పిచ్చిరెడ్డి పేరిట రూ.60 వేలు వెచ్చించి కుర్చీలు, ఫ్యాన్లు అందజేశారు.

పేదలకు సాయం చేయాలన్నదే నాన్న ఆశయం

–శ్రీనివాసరెడ్డి, రవీందర్‌రెడ్డి




పేద పిల్లలకు సాయం చేయాలన్నదే మానాన్న ప్రధాన కోరిక. పాఠశాలల్లో కనీసం కళావేదిక లేకుంటే ఎలా అనేవారు. ఆయన మనసులోని కోరికను తీర్చుతున్నాం. ఆయన పనిచేసిన పాఠశాలల్లో ఈ కొరత ఉండొద్దని మేము అనుకున్నాం. మేళ్లచెరువు, నేరేడుచర్ల మండలాల్లో కళావేదికలు త్వరలోనే నిర్మిస్తాం. పేద పిల్లల చదువుల కోసం మా వంతుగా సాయం చేద్దామనుకున్నాం. కొంతమేర చేయగలుగుతున్నాం.



తెలంగాణ ప్రభుత్వం త్రిఫ్ట్ ఫండ్ పథకంతో చేనేతలకు చేయూతనిస్తోంది. గతంలోనే ఈ పథకం ఉన్నప్పటికీ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికుడి చెల్లించిన మొత్తానికి ప్రభుత్వం చెల్లించే 4 శాతం అదనపు మొత్తాన్ని ఏకంగా 16 శాతానికి పెంచింది. అంటే కార్మికుడు రూ.8 చెల్లిస్తే ప్రభుత్వం దానికి రూ.16 అదనంగా కలిపి బ్యాంకు సంయుక్త ఖాతాలో వేస్తోంది. దీంతో త్రిఫ్ట్‌ఫండ్ పథకం ప్రస్తుతం చేనేత కార్మికులకు మంచి పొదుపు పథకంగా మారింది. ఉమ్మడి జిల్లాలోని పలువురు జియోటాగింగ్ పొందిన కార్మికులు త్రిఫ్ట్ ఫండ్ పథకంలో చేరుతున్నారు. ఈనెల 7న జరిగే చేనేత జాతీయ దినోత్సవం, ఆగస్టు 15సందర్భంగా ఈ పథకాన్ని మరింతగా ప్రాధాన్యత కల్గిందిగా కార్మికుల్లోకి తీసుకెళ్లేందుకు అధికారులు కార్యక్రమాలను రూపొందిస్తున్నారు. కొంత మంది కార్మికులకు ప్రజాప్రతినిధుల చేతులుగా మీదుగా పథకం ఖాతాపుస్తకాలను అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

చండూరు, న్యూస్‌టుడే

త్రిఫ్ట్ ఫండ్ పథకంతో

చేనేతలకు చేయూత

● పొదుపు సొమ్ముకు రెండింతలు ప్రభుత్వ చెల్లింపు ● ఉమ్మడి జిల్లాలో ముమ్మరంగా చేపడుతున్న పథకం

చేనేత వృత్తిపైన ఆధారపడి జీవించే కార్మికులకు పొదుపును అలవరిచేందుకు, సాంఘిక భద్రత కల్పించటం ఈ పథకం ముఖ్య ఉద్దేశం. భవిష్యత్ అవసరాల కోసం పెద్దమొత్తంలో నిధులు సృష్టించడం ఈ పథకం లక్ష్యం. పథకంలో చేరాలంటే 18 ఏళ్లు పైబడి ఉండాలి. మగ్గం నేయటంతో పాటు అనుబంధంగా అంటే నమూనాలు, చిటికీలు కట్టడం, రంగులు అద్దటం వంటి పనులు చేసేవారు అర్హులుగా ఉంటారు. మగ్గం నేసే వారు ఖచ్చితంగా జియోటాగింగ్ సంఖ్యను పొంది ఉండాలి. ఒక ఇంట్లో మగ్గం నేసే వ్యక్తితో పాటు అనుబంధంగా మరొకరు అదనంగా పథకంలో చేరేందుకు వీలుటుంది.

ఎంపిక ఇలా ఉంటుంది..

ప్రభుత్వ లెక్కల ప్రకారంగా తీసుకుంటే ఉమ్మడి జిల్లాలో 6,951 మగ్గాలున్నాయి. నల్గొండ 1,918, యాదాద్రి 4,973, సూర్యాపేట 60 చేనేత, జౌళి శాఖ జిల్లా సహాయ సంచాలకుడికి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. సదరు దరఖాస్తును జిల్లా సహాయ సంచాలకుడు పరిశీలించిన తర్వాత పథకంలో చేరేందుకు ఆమోదం లభిస్తోంది. సదరు దరఖాస్తు దారుడు ఏదేని జాతీయ స్థాయి బ్యాంకు ఖాతాను కల్గి ఉండాలి. ప్రస్తుతం పథకాన్ని ఆయా గ్రామాల్లోని చేనేత సంఘాల పాలకవర్గం వారు చూసుకుంటున్నారు. కార్మికులు నేరుగా వారి వద్ద నుంచి దరఖాస్తులను పొందొచ్చు. తిరిగి వారికే దరఖాస్తులను అందజేస్తే వాటిని జిల్లా సహాయ సంచాలకుడికి పంపిస్తారు.

కార్మికులు సద్వినియోగం చేసుకోవాలి

సంజీవరావు, చేనేత, జౌళీ శాఖ జిల్లా సహాయ సంచాలకుడు. నల్గొండ



ప్రభుత్వం అందిస్తున్న త్రిఫ్ట్‌ఫండ్ పథకాన్ని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలి. పథకాన్ని ముమ్మరంగా అమలు చేస్తున్నాం. ఆయా గ్రామాల్లోని చేనేత సంఘాల వారు పథకానికి సంబంధించి సహాయ సహకారాలను అందిస్తున్నారు. ఈ పథకానికి చివరి తేది అంటూ ఏమి లేదు. ఎవరైనా చేరొచ్చు. పథకంలో చేరదలిచినవారు నేరుగా మమ్మల్ని సంప్రదించొచ్చు. ఏమైనా సందేహాలున్నా మావద్దకు వచ్చి నివృత్తి చేసుకోవచ్చు. ఇతర రాష్ట్రాలో ఎక్కడ లేని విధంగా కార్మికుడి 8శాతం వేతనానికి తెలంగాణ ప్రభుత్వం 16శాతం అందిస్తోంది.

ఇలా జమచేయాలి..

లబ్ధిదారుడి ఎంపిక పూర్తయిన తర్వాత పొదుపు ఖాతా గల జాతీయ బ్యాంకు నందు ఆర్‌డీ-1, ఆర్‌డీ-2 ఖాతాలు తెరువాలి. లబ్ధిదారులు తమ పొదుపు ఖాతా నుంచి 8శాతం నిర్ధారిత వేతనాన్ని ఉమ్మడి ఆర్‌డీ-1 ఖాతాకు ప్రతి నెల 15లోపున బదిలీ చేయాలి. 8శాతం వేతనానికి ప్రభుత్వం 16 శాతం వేతనాన్ని ఆర్‌డీ-2 ఖాతాలోకి బదిలీ చేయబడుతోంది. 36నెలల పాటు ఇలా పొదుపు చేసిన తర్వాతనే అట్టి పొదుపు డబ్బులను తిరిగి పొందే అవకాశం ఉంటుంది. మధ్యలో సదరు కార్మికుడు పొదుపు డబ్బులను జమ చేయకపోతే ప్రభుత్వం వేసే అదనపు 16శాతం డబ్బులు జమకావు. పొదుపు చేసిన డబ్బులను 36 నెలల కంటే ముందర తీసుకోవటానికి వీలుండదు. జిల్లా చేనేత, జౌళీ శాఖ జిల్లా సహాయకుడు, సదరు కార్మికుడికి కలిపి సంయుక్త ఖాతా ఉండటంతో తిరిగి డబ్బులు ఒక్కరే పొందటం కుదరదు. మధ్యలో లబ్ధిదారుడు మృతి చెందిదే నామినిగా ఉన్న వ్యక్తికి 36 నెలల తర్వాత పొదుపు డబ్బులను చెల్లిస్తారు.



చండూరులో చేనేత సంఘం ప్రధాన కార్యదర్శికి దరఖాస్తులను సమర్పిస్తున్న చేనేతలు

కార్మికుడి ఆదాయంలో 8శాతం చెల్లింపు

త్రిఫ్ట్‌ఫండ్‌లో కార్మికుడు చెల్లించే ప్రీమియం కార్మికుడి ఆదాయంలో 8శాతంగా నిర్ణయించారు. అంటే అతను సంపాధించే నెలవారి మొత్తం ఆదాయంలో 8శాతం పొదుపు ప్రీమియంగా ప్రభుత్వం నిర్ణయించింది. కార్మికుడు నెలకు రూ.10 వేల వరకు సంపాదిస్తున్నట్లుగా లెక్క గట్టి గరిష్ఠ ప్రీమియంగా నెలకు రూ.800లను నిర్ణయించారు. అంటే మగ్గం నేసే కార్మికుడు నెలకు తను సంపాందించిన దాంట్లో రూ.800 పొదుపు ఖాతాలో జమ చేసుకోవాలి. దీనికి మరో 1,600 ప్రభుత్వం జమ చేయటంతో సంయుక్త ఖాతాలో మొత్తం నెలకు రూ.2,400 వరకు డబ్బులు జమ చేయటం జరుగుతుంది. ప్రీమియాన్ని కనిష్ఠంగా రూ.400 వరకు చెల్లించుకునే వెసులుబాటు కూడా ఉంది. కార్మికుడు ఎంత ప్రీమియం చెల్లిస్తే అందుకు రెండింతలు ప్రభుత్వం జత చేసి సంయుక్త ఖాతాలో జమచేస్తోంది.

కొనసాగుతున్న ఎన్‌ఎస్‌ఎస్ శిక్షణ శిబిరం

ఎంజీయూ, న్యూస్‌టుడే: నల్గొండ పరిధిలోని అన్నెపర్తి ఎంజీ యూనివర్సిటీలో ఎంజీయూ ఎంపానల్డ్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో పాలమూరు, కాకతీయ, మహాత్మాగాంధీ యూనివర్సిటీ అధికారులకు నిర్వహిస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ శిక్షణ శిబిరం కొనసాగుతోంది. పాలమూరు యూనివర్సిటీ ఎన్‌ఎస్‌ఎస్ కో ఆర్డినేటర్ అనురాధరెడ్డి ఆదివారం హాజరై ఒత్తిడి ఎలా అధిగమించాలో వివరించారు. విద్యార్థులను ఎన్‌ఎస్‌ఎస్ వైపు ప్రోత్సహించేందుకు అధికారులు కృషి చేయాలని కోరారు. ఈటీఐ కోఆర్డినేటర్ ఆకుల రవి, ఎన్జీ కళాశాల విశ్రాంత అధ్యాపకుడు కేశవరెడ్డి, ప్రోగ్రాం అధికారులు రామకృష్ణ, అలీ, సంగీత, సత్యవతి, వెంకన్న, రాంరెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అనురాధరెడ్డి

మొక్కల పెంపకానికి ప్రాధాన్యమివ్వాలి

జి.యడవల్లి (కనగల్ గ్రామీణం), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం హరితవనంగా మార్చేందుకు ముందుకు రావాలని తెరాస రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి కోరారు. హరితహారంలో భాగంగా ఆదివారం జి.యడవల్లిలో మొక్కలు నాటారు. విచ్చలవిడిగా చెట్లను నరికివేయడంతో పర్యావరణ సమతుల్యం దెబ్బతిని తీవ్ర కరవు పరిస్థితులు ఏర్పాడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తు తరాలు కరవు, తాగునీటి సమస్యను దీటుగా ఎదుర్కోవాలంటే ఇప్పటినుంచే మొక్కల పెంపకానికి ప్రాధాన్యమివ్వాలని విజ్ఞప్తి చేశారు. తెరాస నాయకులు పోలోజు వెంకటాచారి, కర్నాటి మల్లేష్, పోలె వెంకటాద్రి, ఎస్కే లతీఫ్, గ్రామ శాఖ అధ్యక్షుడు కానుగు భూపతి, దాసరి వెంకన్న, గోనవాసు, బొడ్డుపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



జి.యడవల్లిలో మొక్కలు నాటుతున్న చాడ కిషన్‌రెడ్డి తదితరులు

పోలీసుల అదుపులో ఆర్పీ దందా సూత్రదారి అఫ్జల్...?

మరో ప్రధాన సూత్రదారి సాధు కోసం ఎస్పీపోలీసుల గాలింపు

మునుగోడు, న్యూస్‌టుడే: ఆర్పీ దందా పేరుతో రూ.లక్ష ఇస్తే రెండు నెలల్లో అదనంగా పది రెట్లు డబ్బులు ఎక్కువగా ఇస్తామని మునుగోడు మండలంలో రూ.లక్షలు వసూలు చేసి మోసగించిన వ్యక్తుల కోసం పోలీసులు పది రోజులుగా గాలింపు చర్యలు చేపట్టారు. ఆర్పీ దందాలో ప్రధానంగా ఇద్దరు సూత్రదారులుండగా వారిలో మునుగోడు మండలంలోని సింగారం గ్రామానికి చెందిన అఫ్జల్‌తో పాటు మరో నలుగురిని ఆదివారం మునుగోడు పోలీసులు పట్టుకొని విచారిస్తున్నట్లుగా విశ్వసనీయ సమాచారం. ఈ దందాలో ప్రధాన సూత్రదారి సాధు కోసం ఎస్పీ పోలీసులు 15 రోజులుగా ముమ్మరంగా గాలింపు చర్యలు చేపడుతున్నారు. సాధు దగ్గరి బంధువులను కొందరిని ఒక్కొక్కరిగా అదుపులోకి విచారిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఈ ఆర్పీ దందా మోసగాళ్ల నుంచి అమాయక ప్రజలు మునుగోడు మండలంతోపాటు నల్గొండ మండలం అన్నపర్తి, చిట్యాల, నార్కెట్‌పల్లి మండలాలకు చెందిన చాలా మంది బాధితులు రూ.లక్షలు వీరికి అంటగట్టినట్లు సమాచారం. ఆర్పీ దందా వ్యవహారంపై కొత్తగా వస్తున్న కథనాలతో జిల్లా పోలీసు యంత్రాంగం చాలా సీరియస్‌గా వ్యవహరిస్తున్నట్లుగా సమాచారం ఉంది. కాని ఆర్పీ దందాలో రూ.లక్షలు పోగొట్టుకున్న చాలా మంది బాధితులు మాత్రం నేటి వరకు ఎలాంటి ఫిర్యాదు ఇవ్వకపోవటంతో దందాలో ఎంత వసూలు చేసింది తేలటం కష్టంగా మారింది. ఇప్పటికే సాధు కాల్ డేటా సేకరించి అతను ఉన్న ప్రాంతాన్ని ట్రేస్ అవుట్ చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఈ ఆర్పీ దందాలో సాధు దొరికితేనే అసలు వ్యవసాయం బయటికి రానుంది. ఆర్పీ దందా వ్యవహారం నల్గొండ జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.



సమావేశంలో మాట్లాడుతున్న తెదేపా జిల్లా కన్వీనర్ కేతావత్ బిల్యానాయక్

నత్తనడకన డిండి ఎత్తిపోతల పనులు

☛ తెదేపా జిల్లా కన్వీనర్ కేతావత్ బిల్యానాయక్


దేవరకొండ, న్యూస్‌టుడే: తెరాస ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే డిండి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు పనులు నత్తనడకన సాగుతున్నాయని తెదేపా జిల్లా కన్వీనర్ కేతావత్ బిల్యానాయక్ అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య పార్టీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేవరకొండ నియోజకవర్గంలోని డిండి, చింతపల్లి, చందంపేట పరిసర ప్రాంతాల్లో తాగు, సాగునీటి సమస్య, ఫ్లోరైడ్ వంటి దీర్ఘకాలిక సమస్యలతో ప్రజలు అల్లాడుతున్నారన్నారు. డిండి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు నీటి లభ్యతపై ప్రభుత్వం ఇప్పటికీ స్పష్టత చూపడం లేదన్నారు. ఎన్నికల హామీలను ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పేరుతో ఏర్పాటు చేసిన సభ ఎన్నికల ప్రచార సభలా ఉందని విమర్శించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులు సమస్యలతో అల్లాడుతున్నారని, దవాఖానాలపై ప్రభుత్వం దృష్టిసారించాలని పేర్కొన్నారు. సమావేశంలో తెదేపా నాయకులు ఎం.ఏ.సమి, గాజుల మురళి, గాజుల రాజేష్, వస్కుల కృష్ణయ్య, ఒరుగంటి యాదయ్య, కడారి కిరణ్, ఎం.డి.ఇలియాస్‌పటేల్, లక్ష్మీకాంత్, నేనావత్ మోతిలాల్, నేనావత్ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

వెలిమినేడు భూ అక్రమాల్లో నిందితులను అరెస్టు చేయాలి

చిట్యాల,న్యూస్‌టుడే: రాంకీ వ్యవహారంలో నిందితులను గుర్తించి వెంటనే అరెస్టు చేయాలని స్థానిక జడ్పీటీసీ సభ్యుడు శేపూరి రవీందర్ అధికారులను డిమాండ్ చేశారు. చిట్యాలలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెరాస మండల నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. అక్రమాలన్నింటికీ సంస్థ ఏజెంట్లే బాధ్యత వహించాలని, అక్రమాలపై పూర్తి విచారణ జరిగే వరకు తమ భూముల్లో రైతులు పంటలు సాగుచేసుకోవాలని సర్పంచి మద్దెల మల్లయ్య సూచించారు. రాంకీ వ్యవహారంలో అధికారులు ఉదాసీన వైఖరిని విడనాడి రైతులకు న్యాయం చేయాలని తెరాస మండలాధ్యక్షుడు కాటం వెంకటేశం, మండల నాయకుడు రాచకొండ కృష్ణయ్యలు డిమాండ్ చేశారు. సమావేశంలో ఎంపీటీసీ సభ్యులు రెముడాల మల్లేష్, ఎద్దులపురి కృష్ణ, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పల్లపు బుద్ధుడు, నాయకులు గుండెబోయిన సైదులు, కర్నాటి ఉప్పల్‌వెంకట్‌రెడ్డి, బట్టు అయిలేష్, కోనేటి యాదగిరి, గంటెపాక స్వామి, కప్పల లింగయ్య, ఆకుల వెంకన్న పాల్గొన్నారు.

రక్షణకు చట్టం చేయాలి

భువనగిరి టౌన్, న్యూస్‌టుడే: కులాంతర వివాహం చేసుకున్న వారి రక్షణకు చట్టం చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షురాలు బొట్ల మౌనిక డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని బాబూ జగ్జీవన్‌రాం భవనంలో ఏర్పాటు చేసిన జిల్లా సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. కులాంతర వివాహాలు చేసుకున్న వారికి రక్షణ కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. దాడులు జరుగుతున్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న విధంగా కులాంతర వివాహాలు చేసుకున్న వారికి రూ.లక్ష ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. దంపతుల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి వారిని ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కుల దురహంకార హత్యలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సులో జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్పంగి స్వామి, నాయకులు అన్నంపట్ల కృష్ణ, మేకల రామస్వామి, శ్రీకాంత్, శ్రీలేఖ, నాగరాజు పాల్గొన్నారు.


మిర్యాలగూడలో భక్తులతో కిక్కిరిసిన ముత్యాలమ్మ ఆలయ ప్రాంగణం


నకిరేకల్‌లో బోనమెత్తిన ఎమ్మెల్యే వీరేశం కూతురు


నల్గొండ: జమ్మలగూడలో బోనమెత్తిన మహిళలు

బోనాల సందడి

జిల్లా వ్యాప్తంగా బోనమెత్తిన మహిళలు


గుట్టలో...


గుట్టలో ఆలయాల వద్ద పూజలు చేస్తున్న మహిళలు


నకిరేకల్‌లో..


మిర్యాలగూడలో..

జిల్లా వ్యాప్తంగా పలు గ్రామాల్లో బోనాల ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి గ్రామ శివార్లలోని ఆలయాల వద్దకు వెళ్లి మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. అందంగా అలంకరించిన బోనాలను తలపైన పెట్టుకొని ప్రదర్శనగా పోచమ్మ దేవాలయాల వద్దకు వెళ్లారు. వర్షం కురుస్తున్నప్పటికీ బోనాల జాతర సాగింది. ఆధ్యాత్మిక సందడిగా బోనాల పండుగ నెలకొంది.

– న్యూస్‌టుడే యంత్రాంగం


భూదాన్‌పోచంపల్లిలో బోనాలతో ఊరేగింపుగా వెళుతున్న మహిళలు

నల్గొండలో సినీ ప్రముఖుల సందడి


థియేటర్‌ను ప్రారంభిస్తున్న దర్శకుడు బోయపాటి శ్రీను, నటుడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నిర్మాత దిల్‌రాజు, జేసీ నారాయణరెడ్డి తదితరులు

నీలగిరి, న్యూస్‌టుడే: నల్గొండ పట్టణంలోని నటరాజ్ థియేటర్‌ను 'జయ జానకి నాయక' చిత్ర దర్శకుడు బోయపాటి శ్రీను, ప్రముఖ నిర్మాత దిల్‌రాజుతో కలిసి కథానాయకుడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ఆదివారం ప్రారంభించారు. నటరాజ్ థియేటర్‌ను పునరుద్ధరించి ఎస్‌వీసీ నటరాజ్‌గా మార్చి ప్రారంభించారు. వందలాది మంది అభిమానులు థియేటర్ సమీపంలోని భవనాలపైకి ఎక్కి చూశారు. దర్శకుడు బోయపాటి శ్రీను మాట్లాడుతూ యువతకు, సమాజానికి మంచి సందేశం ఇవ్వాలనే ఉద్దేశంతో 'జయ జానకి నాయక' చిత్రాన్ని రూపొందించామని పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల అభిమానులు బాగా ఆదరిస్తున్నారన్నారు. ప్రధాన పట్టణాల్లో సైతం మంచి సినిమా హాళ్లు ఉండాలని.. ఆధునిక పరిజ్ఞానంతో ఎస్‌వీసీ నటరాజ్ సినిమా హాల్‌ను పునరుద్ధరించామని ప్రముఖ నిర్మాత దిల్‌రాజు చెప్పారు. 'జయ జానకి నాయక' చిత్ర నిర్మాత రవీందర్‌రెడ్డి, జేసీ నారాయణరెడ్డి, నల్గొండ ఆర్డీఓ వెంకటాచారి, చిలుకల గోవర్ధన్, పారేపల్లి వేణుగోపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.


సినీ ప్రముఖులను చూసేందుకు నటరాజ్ థియేటర్ సమీపంలోని భవనంపైకి ఎక్కిన అభిమానులు

'పేట'లో జయ జానకి నాయక చిత్ర యూనిట్ సందడి

కుడకుడరోడ్డు, న్యూస్‌టుడే: 'జయ జానకి నాయక' చిత్ర బృందం ఆదివారం సూర్యాపేటలో సందడి చేసింది. ఆ చిత్రం ప్రదర్శిస్తున్న తేజ మూవీమ్యాక్స్ థియేటర్‌లో అభిమానులు, ప్రేక్షకుల సమక్షంలో కథానాయక, నాయికలు బెల్లంకొండ సాయిశ్రీనివాస్, ప్రగ్యా జైశ్వాల్, నిర్మాత మిర్యాల రవీందర్‌రెడ్డితో కలిసి దర్శకుడు బోయపాటి శ్రీనివాస్ కేక్ కేశారు. కథానాయకుడు, నాయికలు ప్రేక్షక అభిమానులను ఉద్దేశించి మాట్లాడి అలరించారు. దర్శకుడు బోయపాటి మాట్లాడుతూ.. జయ జానకి నాయకను ప్రేక్షకులు అభిమానించడం గర్వంగా ఉందన్నారు. ఈ చిత్రం అన్ని వర్గాల ప్రజలకు నచ్చేవిధంగా చిత్రీకరించినట్లు పేర్కొన్నారు. చిత్ర నిర్మాత మిర్యాల రవీందర్‌రెడ్డి సూర్యాపేట వాసి కావడంతో సినీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని చిత్ర బృందానికి ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో తెదేపా జిల్లా కన్వీనర్ పటేల్ రమేష్‌రెడ్డి, మద్ది శ్రీనివాస్, రేపాల పాండురంగ, కొండపల్లి దిలీప్‌రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిపూడి వెంకటేశ్వర్‌రావు, కొణతం జగదీష్‌రెడ్డి, రఫీ, అనిల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సూర్యాపేట తేజ మూవీమాక్స్‌లో మాట్లాడుతున్న దర్శకుడు బోయపాటి శ్రీను, చిత్రంలో ప్రగ్యా జైశ్వాల్, బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మిర్యాల రవీందర్‌రెడ్డి

ఉమ్మడి జిల్లాలో పంద్రాగస్టు అతిథులు వీరే..

సూర్యాపేటకు జగదీష్‌రెడ్డి, నల్గొండకు నేతి, యాదాద్రికి సునీత

భువనగిరి, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రాల్లో నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరయ్యే మంత్రులు, ప్రజాప్రతినిధులను రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లా కేంద్రాల్లో ప్రభుత్వం ప్రకటించిన అతిథులు జెండావందనం చేయడంతో పాటు గౌరవవందనాన్ని స్వీకరిస్తారు. నల్గొండ జిల్లాకేంద్రంలో శాసనమండలి ఉపాధ్యక్షుడు నేతి విద్యాసాగర్, సూర్యాపేటలో విద్యుత్తు, ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి జి.జగదీష్‌రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లాకేంద్రంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం స్వీకరిస్తారు. వేడుకల్లో పాల్గొని ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు పంపిణీ చేస్తారు. ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీసింగ్ ఉత్తర్వులు జారీ చేశారు.



ఆధునిక కాలంలో సార్వభౌమ దేశాలన్నింటిలోనూ కేంద్ర బ్యాంక్‌ను ఒక ముఖ్య ద్రవ్య సంస్థగా భావిస్తున్నారు. ఆ దేశాల్లో జరిగే అన్ని బ్యాంకింగ్ కార్యకలాపాలను అది నియంత్రిస్తుంది. దేశ ఆర్థిక విధానాలను అమలు పరచడంలో కేంద్ర బ్యాంకు ప్రముఖ పాత్ర వహిస్తుంది. మన దేశంలో స్వాతంత్ర్యానంతరం ప్రణాళికాబద్ధమైన ఆర్థికాభివృద్ధిని త్వరితగతిన సాధించడానికి ప్రభుత్వ స్వాధీనంలో ఉండే కేంద్ర బ్యాంక్ అవసరమని భావించి, ఆర్‌బీఐని ఏర్పాటు చేశారు.

ప్రతిభ

అంతిమ రుణదాత ఎవరు...?

జనరల్ స్టడీస్

ఇండియన్ ఎకానమీ

భారత రిజర్వ్ బ్యాంక్, ద్రవ్య విధానం

ఆర్థిక వ్యవస్థ ఉత్పాదక రంగంలో అవసరమైన పెట్టుబడులను పొదుపు ద్వారా సమీకరించడంలో బ్యాంకులు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలకు అవసరమైన పెట్టుబడులను అందించడానికి వాణిజ్య బ్యాంకులు పరపతిని సృష్టిస్తున్నాయి. ఈ ప్రక్రియలో అప్పుడప్పుడు వ్యాపార కార్యకలాపాల్లో వచ్చే ఒడిదొడుకుల ఫలితంగా వ్యాపార చక్రాలు ఏర్పడతాయి. ద్రవ్యోల్బణం, నిరుద్యోగ సమస్యలు కూడా తలెత్తుతాయి. ధరల స్థాయుల్లోని ఒడిదొడుకులను అదుపులో పెట్టడానికి పరపతి, ద్రవ్య పరిమాణాలను నియంత్రించడం అవసరం. కాగితపు ద్రవ్యం, దాని మార్పిడి రేటును స్థిరీకరించడం కూడా అవసరం. తద్వారా మొత్తం బ్యాంకింగ్ వ్యవస్థ, ద్రవ్య వ్యవస్థ చివరికి ఆర్థికాభివృద్ధికి దారితీయాలి. దీన్ని సాధించడానికి, బ్యాంకింగ్ వ్యవస్థను నియంత్రించడానికి అధికారం కలిగి ఉన్న అత్యున్నత సంస్థ అవసరం. భారతదేశంలో భారత రిజర్వ్ బ్యాంక్ అనే కేంద్ర బ్యాంకు ఈ కార్యకలాపాలను నిర్వహిస్తుంది.

పుట్టు పూర్వోత్తరాలు

మొట్టమొదటి కేంద్ర బ్యాంక్ 1656 లో స్వీడన్ రిక్స్ బ్యాంకు స్థాపనతో మొదలైనా, కేంద్ర బ్యాంక్ అనే భావన ఈ మధ్యకాలంలో బాగా ప్రసిద్ధి చెందింది. 1694 లో స్థాపించిన 'బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్' ఒక కేంద్ర బ్యాంక్ నిర్వహించాల్సిన అన్ని విధులను నిర్వహించింది. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్‌ను అనుసరించి 19 వ శతాబ్దంలో యూరప్‌లో మరెన్నో కేంద్ర బ్యాంకులు పుట్టుకొచ్చాయి.

1800 లో స్థాపించిన 'బ్యాంక్ ఆఫ్ ఫ్రాన్స్' దేశ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన అన్ని కార్యకలాపాలను నిర్వహించింది. బ్యాంక్ ఆఫ్ నెదర్లాండ్స్‌ను 1814 లో, 'బ్యాంక్ ఆఫ్ రష్యా'ను 1860 లో ఏర్పాటు చేశారు. దేశీయ ద్రవ్య పద్ధతిని క్రమపరచడానికి 1882 లో 'బ్యాంక్ ఆఫ్ జపాన్'ను స్థాపించారు. 'ఇటలీ సెంట్రల్ బ్యాంకు' 1893 లో ఏర్పడగా, స్విస్ జాతీయ బ్యాంకు 1907 లో స్థాపితమైంది. ప్రపంచంలో అతి పెద్ద పెట్టుబడిదారీ దేశమైన అమెరికాలో 'ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్'ను 1913 లో, కెనడాలో 1934 లో స్థాపించారు.

1920 లో బ్రెస్సెల్స్‌లో జరిగిన అంతర్జాతీయ విత్త సమావేశంలో కేంద్ర బ్యాంకు లేని దేశాల్లో వీలైనంత తొందర్లో కేంద్ర బ్యాంకులను స్థాపించాలని తీర్మానించారు. దీనికి అనుగుణంగా చాలా దేశాల్లో కేంద్ర బ్యాంకులను స్థాపించారు.

కేంద్ర బ్యాంకు నిర్వచనం

కేంద్ర బ్యాంకు నిర్వచనం అది నిర్వహించే విధులను అనుసరించి ఉంటుంది. కేంద్ర బ్యాంకు విధులు వివిధ దేశాల్లో వివిధ రకాలుగా ఉంటాయి. ఒకే దేశంలో వివిధ కాలాల్లో వివిధ రకాలుగా ఉంటాయి. అందువల్ల కేంద్ర బ్యాంకుకు అందరికీ ఆమోదయోగ్యమైన నిర్వచనాన్ని ఇవ్వడం కష్టం.

- కేంద్ర బ్యాంకు ప్రధానమైన విధి స్థిరత్వాన్ని కాపాడటం. అంటే ద్రవ్య ప్రవాహాన్ని నియంత్రించడం. - కిచ్, ఎల్‌కిన్
- ప్రజల శ్రేయస్సు దృష్ట్యా ఆర్థిక వ్యవస్థలోని ద్రవ్య పరిమాణాల పెరుగుదల, తరుగుదలను అజమాయిషీ చేయడం కేంద్ర బ్యాంకు ముఖ్య విధి - కెంట్
- కేంద్ర బ్యాంకు అనేది వాణిజ్య బ్యాంకులకు అంతిమంగా రుణాలిచ్చి ఆదుకునే వ్యవస్థ - హాత్రే
- ద్రవ్య విధానాన్ని అమలు పరచడం కేంద్ర బ్యాంకు ముఖ్యవిధి - సేయర్స్
- కేంద్ర బ్యాంకు ద్రవ్య, బ్యాంకింగ్ నిర్మాణంలో శిఖరం ఆక్రమిస్తున్న బ్యాంకు. ఇది కరెన్సీ నోట్లను జారీ చేయడంలో గుత్తాధిపత్యాన్ని కలిగి ఉండటంతోపాటు అంతిమ రుణదాతగా వ్యవహరిస్తుంది - డికాక్

భారత రిజర్వ్ బ్యాంక్

- ☆ భారతదేశ కేంద్ర బ్యాంక్ రిజర్వ్ బ్యాంక్. దీన్ని RBI చట్టం 1934 కు అనుగుణంగా 1935 ఏప్రిల్ 1 న రూ. 5 కోట్ల మూలధనంతో వాటాదార్ల బ్యాంకుగా (Share holders bank) స్థాపించారు.
- ☆ 1949 జనవరి 1 న రిజర్వ్ బ్యాంక్‌ను జాతీయం చేశారు. ప్రారంభంలో రిజర్వ్ బ్యాంక్ కేంద్ర కార్యాలయం కలకత్తాలో ఉండేది. 1937 లో దీన్ని శాశ్వతంగా ముంబయికి మార్చారు. సమర్థవంతంగా విధులను నిర్వహించడానికి వీలుగా కోల్‌కతా, దిల్లీ, బెంగళూరు, నాగ్‌పుర్, చెన్నై, హైదరాబాద్, పట్నా నగరాల్లో శాఖలను ఏర్పాటు చేశారు. రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. నలుగురికి మించకుండా ఉపగవర్నర్లు ఉంటారు. ఆర్‌బీఐ ప్రస్తుత గవర్నర్ ఉర్జిత్ పటేల్.

ఆర్‌బీఐ లక్ష్యాలు

ఎ) కరెన్సీని క్రమబద్ధం చేయడం

బి) ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య స్థిరత్వాన్ని, సుస్థిరతను సాధించడం

సి) పటిష్టమైన ద్రవ్య విధానాన్ని అమలుపరుస్తూ, పరపతిని నియంత్రించడం ద్వారా ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం.

డి) దేశంలో వాణిజ్య బ్యాంకులకు స్నేహితుడిగా, తత్వవేత్తగా, మార్గదర్శకుడిగా వ్యవహరించడం.

ఇ) దేశవ్యాప్తంగా ఒకే రీతిలో పరపతి విధానాన్ని అమలు చేయడం.

ఎఫ్) దేశ ఆర్థిక, కోశ విధానాల్లో ప్రభుత్వానికి సలహాదారుగా వ్యవహరించడం.

ఆర్‌బీఐ విధులు

ఆదర్శమైన ఒక కేంద్ర బ్యాంక్ నిర్వహించే అన్ని ప్రాచీన, ఆధునిక విధులను భారత రిజర్వ్ బ్యాంక్ నిర్వహిస్తుంది. భారత రిజర్వ్ బ్యాంక్ చట్టం 1934 ప్రకారం ఆర్‌బీఐ ఈ కింది విధులను నిర్వహిస్తుంది.

1. ద్రవ్యాన్ని ముద్రించి, చలామణి చేసే గుత్తాధిపత్యం:

భారత రిజర్వ్ బ్యాంక్ చట్టం 1934 సెక్షన్ 22 ప్రకారం కరెన్సీ నోట్లను ముద్రించే గుత్తాధిపత్య అధికారం భారత రిజర్వ్ బ్యాంకుకు ఉంటుంది. రెండు రూపాయల కరెన్సీ నుంచి రూ. 2 వేల నోట్ల వరకు ఆర్‌బీఐ ముద్రించి, పంపిణీ చేస్తుంది.

- ☆ ఒక రూపాయి నోటు, ఒక రూపాయి నాణేలను భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ జారీ చేసినా, వాటి పంపిణీ బాధ్యత మాత్రం ఆర్‌బీఐదే.
- ☆ 1956 కు ముందు ఆర్‌బీఐ కరెన్సీ నోట్ల జారీకి అనుపాత నిల్వల పద్ధతిని పాటించింది. 1956 లో అనుపాత నిల్వల పద్ధతిని రద్దు చేసి, 'కనిష్ఠ నిల్వల పద్ధతి' (Minimum Reserve System) ప్రవేశపెట్టింది.
- ☆ కరెన్సీ జారీకి రూ. 400 కోట్లు కనీస నిల్వలుగా నిర్ణయించారు. ఇందులో రూ. 200 కోట్ల మేర బంగారం, రూ. 200 కోట్ల విదేశీ మారక ద్రవ్యం ఉండాలి. 1957 లో కరెన్సీ నిల్వల పరిమాణాన్ని రూ. 400 కోట్ల నుంచి రూ. 200 కోట్లకు తగ్గించారు. ఇందులో రూ. 115 కోట్ల మేరకు బంగారం నిల్వలు, రూ. 85 కోట్ల మేరకు విదేశీ మారక ద్రవ్యం ఉండాలి.

2. ప్రభుత్వ బ్యాంకు:

ఆర్‌బీఐ నిర్వహించే రెండో ముఖ్య విధి- ప్రభుత్వ బ్యాంకుగా వ్యవహరించడం. కేంద్ర ప్రభుత్వానికి, జమ్మూ కశ్మీర్ రాష్ట్రాన్ని మినహాయించి మిగిలిన అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రభుత్వ బ్యాంకుగా, ప్రభుత్వ ఏజెంటుగా ఇది వ్యవహరిస్తుంది. ఆర్థిక, ద్రవ్య విధానాల విషయాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సలహాదారుగా ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తరపున రుణాలను స్వీకరిస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు 90 రోజుల కాలపరిమితితో స్వల్పకాలిక రుణాలను మంజూరు చేస్తుంది. వీటిని 'వేస్ అండ్ మీన్స్' అడ్వాన్స్ అంటారు. కొన్ని అత్యవసర పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఓవర్ డ్రాఫ్టు సౌకర్యాన్ని కూడా కల్పిస్తుంది.

3. బ్యాంకులకు బ్యాంకు:

వాణిజ్య బ్యాంకులకు నాయకత్వం వహించి, వాటి కార్యకలాపాలను నియంత్రిస్తుంది. వాణిజ్య బ్యాంకులు తమ లావాదేవీలను ఎప్పటికప్పుడు ఆర్‌బీఐకి పంపాల్సి ఉంటుంది. ఒక కొత్త బ్యాంకు ఆవిర్భవించాలన్నా, ఒక కొత్త శాఖను ఏర్పాటు చేయాలన్నా వాణిజ్య బ్యాంకులు ఆర్‌బీఐ నుంచి లైసెన్సు పొందాల్సి ఉంటుంది.

4. అంతిమ రుణదాత:

అర్హత కలిగిన బిల్లులను రీ-డిస్కౌంట్ చేయటం ద్వారా గానీ, అర్హమైన సెక్యూరిటీల మీద రుణాలు, అడ్వాన్సుల రూపంలో వాణిజ్య బ్యాంకులు రిజర్వ్ బ్యాంక్ నుంచి ఆర్థిక సహాయం పొందవచ్చు. బ్యాంకింగ్ వ్యవస్థలో సంక్షోభం ఏర్పడే పరిస్థితుల్లో వాణిజ్య బ్యాంకులను ఆదుకోవటానికి ఆర్‌బీఐ అందుబాటులో ఉంటుంది. అందుకే ఆర్‌బీఐని అంతిమ రుణదాత అంటారు.

5. పరపతి నియంత్రణ ద్వారా ఆర్థిక స్థిరత్వం:

వాణిజ్య బ్యాంకులు సృష్టించే పరపతి పరిమాణం ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యోల్బణ, ప్రతిద్రవ్యోల్బణానికి దారితీసి ఒడిదొడుకులు ఏర్పడవచ్చు. పరిమాణాత్మక, గుణాత్మక పరపతి నియంత్రణ సాధనాలను ఉపయోగించడం ద్వారా ఆర్‌బీఐ పరపతి నియంత్రణ చేస్తుంది.

6. అంతర్జాతీయ ద్రవ్యనిధుల పరిరక్షణ:

విదేశీ ద్రవ్య వ్యవహారాలన్నీ ఆర్‌బీఐ ద్వారానే నడుస్తాయి. అంతర్జాతీయ చెల్లింపుల శేషంలో ఏర్పడే లోటును పూరించడానికి విదేశీ మారకంగా ఉపయోగించే బంగారు నిల్వలను, విదేశీమారక ద్రవ్య నిల్వలను పరిరక్షించడం ఆర్‌బీఐ విధుల్లో ఒకటి.

7. క్లియరింగ్ హౌస్‌ల నిర్వహణ:

బ్యాంకుల నిత్యావసరాల్లో పనులను సులభతరం చేసే నిమిత్తం కొన్ని ముఖ్య కేంద్రాల్లో ఆర్‌బీఐ క్లియరింగ్ హౌస్‌లను నిర్వహిస్తోంది. క్లియరింగ్ హౌస్‌ల ద్వారా జరిగిన వ్యవహారాల వల్ల ఏయే వాణిజ్య బ్యాంకులు ఎక్కువ రుణాలు ఇస్తున్నాయో ఆర్‌బీఐకి తెలుస్తుంది.

8. పర్యవేక్షక విధులు:

భారతదేశ బ్యాంకింగ్ వ్యవస్థలో రిజర్వ్ బ్యాంకు శిఖరాగ్ర సంస్థ. బ్యాంకింగ్ సంస్థలపై నియంత్రణ, పర్యవేక్షణ ద్వారా డిపాజిటర్ల ప్రయోజనాలను కాపాడుతుంది. ఆర్థిక వ్యవస్థలో మోసపూరిత కార్యకలాపాల నియంత్రణకు అవసరమైన విధివిధానాలను అమలుపరచడం ద్వారా బ్యాంకు నిధులు సమర్థవంతంగా ఆర్థికాభివృద్ధికి ఉపయోగపడేలా చూస్తుంది.

9. అభివృద్ధిపరమైన విధులు:

భారతీయ రిజర్వ్ బ్యాంక్ అనేక అభివృద్ధిపరమైన, ప్రగతి పూర్వకమైన విధులను నిర్వహిస్తుంది. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి, అవస్థాపన సౌకర్యాల కల్పనకు ప్రత్యక్షంగా, పరోక్షంగా అవసరమైన చర్యలను ఆర్‌బీఐ చేపడుతుంది.

- ☆ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి కోసం 1963 లో వ్యవసాయ పునఃవిత్త కార్పొరేషన్‌ను, 1982 లో నాబార్డ్‌ను స్థాపించారు.
- ☆ పారిశ్రామికాభివృద్ధి సాధించడానికి 1948 లో భారత పారిశ్రామిక విత్త కార్పొరేషన్‌ను, 1953 లో రాష్ట్ర విత్త కార్పొరేషన్‌లు, 1964 లో భారత పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు (ఐడీబీఐ), భారతదేశ యూనిట్ ట్రస్ట్ (యూటీఐ)ను ఆర్‌బీఐ స్థాపించింది.



రచయిత
-సి.హెచ్.వెంకట్ రెడ్డి
అసిస్టెంట్ ప్రొఫెసర్

ఆర్‌బీఐ ద్రవ్యవిధానం

ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య పరిమాణం ముఖ్యంగా పరపతి రూపంలో బ్యాంకులు సృష్టించే ద్రవ్యం ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుంది. కానీ, అదే సమయంలో ద్రవ్యోల్బణం, స్పెక్యులేటివ్ కార్యకలాపాలకు, ఆదాయ అసమానతలు పెరగడానికి, వ్యాపార చక్రాలు ఏర్పడటానికి ద్రవ్య పరిమాణం కారణం అవుతుంది. కాబట్టి ఈ సమస్యలను అధిగమించి, నిర్దిష్ట లక్ష్యాలను సాధించడానికి భారత రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య విధానాన్ని అమలు చేస్తుంది.

ద్రవ్య విధానం ముఖ్య లక్ష్యాలు:

ఎ) ధరల స్థాయి నియంత్రణ, వ్యాపార చక్రాల నియంత్రణ

బి) సంపూర్ణ ఉద్యోగిత సాధించడం

సి) త్వరిత ఆర్థికాభివృద్ధికి తోడ్పడటం

డి) ఆదాయ అసమానతలు తగ్గించడం

ఇ) విదేశీ మారకపు రేట్ల స్థిరత్వానికి కృషి చేయడం

ఎఫ్) చెల్లింపుల శేషంలో సమతౌల్యం సాధించడం

జి) ప్రాంతీయ సమానాభివృద్ధికి కృషి చేయడం

ద్రవ్య విధాన/ పరపతి నియంత్రణ సాధనాలు

రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య పరిమాణం, ఉపయోగాలను నియంత్రించడానికి చేపట్టే విధానాన్నే 'ద్రవ్యవిధానం' అంటారు. ద్రవ్య విధాన సాధనాలు లేదా పరపతి నియంత్రణ సాధనాలు రెండు రకాలు: అవి.

1. పరిమాణాత్మక పరపతి నియంత్రణ సాధనాలు
2. గుణాత్మక పరపతి నియంత్రణ సాధనాలు

- ☆ పరిమాణాత్మక పరపతి నియంత్రణలో భాగంగా రిజర్వ్ బ్యాంక్ దేశంలో పరపతి పరిమాణాన్ని, ద్రవ్య సరఫరాను నియంత్రిస్తుంది.
- ☆ గుణాత్మక పరపతి విధానం అంటే పరపతి, ద్రవ్య సరఫరా ఉపయోగాన్ని నియంత్రించడం. దీనికోసం మార్జిన్లను మార్చడం, విచక్షణాత్మక వడ్డీరేటు, వినియోగదారుల పరపతి నియంత్రణ, పరపతి రేషనింగ్, నైతికోద్బోధ, ప్రత్యక్ష చర్యలు లాంటి విధానాలను ఆర్‌బీఐ పాటిస్తుంది.

IBPS - RRBs Recruitment

No. of Questions: 80 **Maximum Marks: 80** **Time: 45 Mts.**

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

Reasoning Ability

Directions (1-5): In each of the following questions, relationship between different elements is shown in the statements. The statements are followed by two Conclusions numbered I and II. Study the Conclusions based on the given statements and mark the appropriate answer: Give answer

1) If both the Conclusion I and Conclusion II are true
2) If either Conclusion I or Conclusion II is true
3) If neither Conclusion I nor Conclusion II is true
4) If only Conclusion I is true
5) If only Conclusion II is true

1. Statements: $A \le R \le N = G \ge T > S$

Conclusions: I. $A < S$ II. $A = S$

(2 - 3):

Statements: $C > R \le E = T$; $R < Y$; $U \ge E$

2. Conclusions: I. $C > Y$ II. $U \ge Y$

3. Conclusions: I. $U \ge R$ II. $T \le U$

(4-5):

Statements: $P \ge R = B \le S$; $C \le B > Z$

4. Conclusions: I. $Z = P$ II. $S \le Z$

5. Conclusions: I. $C < S$ II. $C = S$

Directions (6 - 7): These questions are based on the position of English alphabets.

6. Four of the following five are alike in a certain way and so form a group. Which is the one that does not belong to the group?

1) LOJ 2) FID 3) RUP 4) ILN 5) CFA

7. Which of the following will be the next letter in the following letter series?

B C E H L ?

1) Q 2) P 3) O 4) Cannot be determined 5) None of these

Directions (8 - 10): Study the following information to answer the given questions:

A building has seven floors numbered one to seven, in such a way that the ground floor is numbered one, the floor above it, number two and so on such that the topmost floor is numbered seven. One out of seven people viz. A, B, C, D, E, F and G lives on each floor. A lives on fourth floor. E lives on the floor immediately below F's floor. F does not live on the second or the seventh floor. C does not live on an odd numbered floor. B does not live on a floor immediately above or below C's floor. D does not live on the top-most floor. G does not live on any floor below E's floor.

8. Who lives on the topmost floor?

1) B 2) C 3) E 4) G 5) Cannot be determined

9. Who lives immediately above D's floor?

1) A 2) B 3) C 4) F 5) G

10. Four of the following five are alike in a certain way and so form a group. Which is the one that does not belong to that group?

1) F 2) D 3) B 4) G 5) C

Directions (11 - 15): Study the following information to answer the given questions:

In a Group of 5, each person has an exclusive and different preference (has/ likes) for a pen, a watch and a car. Pen preferences are



Parker, Lamy, Pointer, Lexi and Cello. Car preferences are WagonR, Swift, Santro, Mica and City. Watch preferences are Timex, Titan, Fastrack, Samay and Citizen. Suman has Mica and Parker but does not prefer among watches -Titan or Fastrack. The one who has Swift, likes Fastrack. Mrudula has preference for City, Cello and Citizen. Amit has preference for Lamy and Timex. Veena prefers WagonR and Lexi. Harsh's preference for a watch is not Titan.

11. Which watch is Suman's preference?

1) Titan 2) Fastrack 3) Samay 4) Cannot be determined 5) None of these

12. Which pen is Harsh's preference?

1) Lamy 2) Pointer 3) Lexi 4) Cannot be determined 5) None of these

13. Which watch is Harsh's preference?

1) Samay 2) Fastrack 3) Timex 4) Cannot be determined 5) None of these

14. Who's preference is Swift?

1) Harsh 2) Amit 3) Veena 4) Cannot be determined 5) None of these

15. Which watch is Veena's preference?

1) Samay 2) Fastrack 3) Titan 4) Cannot be determined 5) None of these

Directions (16 - 18): In each question below is given a statement followed by two assumptions numbered I and II. An assumption is something supposed or taken for granted. You have to consider the statement and the following assumptions and decide which of the assumptions is implicit in the statement. Give answer

1) If only assumption I is implicit.
2) If only assumption II is implicit.
3) If either assumption I or II is implicit.
4) If neither assumption I nor II is implicit.
5) If both assumptions I and II are implicit.

16. Statement: Please send an official letter rather than semiofficial on this subject this time.

Assumptions:

I. The format and emphasis of different types of letters is different.

II. We can send different types of letters on the same subject.

17. Statement: Please check the availability of 2 tickets from Delhi to Lucknow.

Assumptions:

I. Person checking knows the desired mode of travel.

II. Person checking knows the details of the person travelling.

18. Statement: If you want to increase your writing speed, use 0.7 pen.

Assumptions:

I. There are different types of pens available.

II. The person being told understands what is 0.7 pen.

Directions (19 - 20): Each of the questions below consists of a question and two statements numbered I and II given below it. You have to decide whether the data provided in the statements are sufficient to answer the question. Read both the statements and Give answer

1) If the data in statement I alone is sufficient to answer the question, while the data in statement II alone is not sufficient to answer the question.
2) If the data in statement II alone is sufficient to answer the question, while the data in statement I alone is not sufficient to answer the question.
3) If the data either in statement I alone or in statement II alone is sufficient to answer the question.
4) If the data in both the statements I and II together are not sufficient to answer the question.
5) If the data in both the statements I and II together are necessary to answer the question.

19. On which day was Yasir born? (His date of birth is February 29)

I. He was born between year 2005 and 2011.

II. He will complete 4 years on February 29, 2012.

20. Out of 64 students, 38 play both chess and cricket. How many students play only chess?

I. Out of 64 students, 22 students don't play any game. 4 students play only cricket.

II. Out of 64 students, 20 are girls and 10 of them don't play any game.

Directions (21 - 25): Study the following information carefully and answer the questions given below:

Nine persons – P, Q, R, S, T, U, V, W and X - are seated in a straight line facing north but not necessarily in the same order. T sits fourth to the left of W. Neither T nor W sits at the extreme ends of the line. Only one person sits between X and R. Neither X nor R is an immediate neighbour of W. P sits second to the right of X. Only two persons sit between P and S. Q is not an immediate neighbour of S or P. V is not an immediate neighbour of X.

21. What is the position of V with respect to Q?

1) Fifth to the right
2) Immediate neighbour
3) Second to the right
4) Third to the right
5) Other than those given as options

22. Which of the following represents persons seated at two extreme ends of the line?

1) S, R 2) Q, S 3) R, P 4) X, Q 5) V, X

23. How many persons are seated between R and P?

1) One 2) Two 3) Three 4) Four 5) None

24. If T is related to V and Q is related to P in a certain way, to which of the following would X be related to following the same pattern?

1) Q 2) T 3) R 4) S 5) W

25. Who amongst the following sits exactly in the middle of the persons who sits seventh from the left and the person who sits sixth from the right?

1) P 2) Q 3) T 4) S 5) V

Directions (26 - 30): Study the following information carefully and answer the questions given below :

Seven persons namely, M, N, O, P, Q, R and S attended seminars in seven different cities viz, London, Paris, Bangkok, New York, Madrid, Tokyo and Seoul on seven different days of the same week starting from Monday to Sunday, but not necessarily in the same order. S attended Seminar on Wednesday. Only one person attended Seminar between S and the person who attended Seminar in Seoul. Only three persons attended Seminars between R and the person who attended Seminar in Seoul. Only one person attended Seminar between Q and the person who attended Seminar in Seoul. O attended Seminar immediately before P. Only two persons attended Seminars between P and the person who attended Seminar in Bangkok. M did not attend Seminar on Saturday. M attended Seminar immediately before the person who attended Seminar in Tokyo. N attended Seminar immediately before the person who attended Seminar in London. O did not attend Seminar in New York. N attended Seminar in Madrid but not on Monday.

26. Four of the following five are alike in a certain way as per the given arrangement and hence form a group. Which is the one that does not belong to that group?

1) O – Wednesday 2) N – Friday 3) M - Thursday 4) Q – Saturday 5) S - Tuesday

27. Which of the following represents the day on which N attended a Seminar?

1) Saturday 2) Sunday 3) Thursday 4) Tuesday
5) Other than those given as options

28. Who amongst the following attended Seminar in Seoul?

1) M 2) O 3) Either M or P 4) P 5) Cannot be determined

29. Which of the following combinations of Day-Person-City is definitely true?

1) Monday – Q – Bangkok
2) Friday – M – London
3) Saturday – R – Tokyo
4) Tuesday – N – Madrid
5) Thursday – O – Paris

30. Which of the following statements is true as per the given arrangement?

1) The one who attended Seminar in New York attended on Tuesday.
2) N attended Seminar on Saturday immediately after P.
3) M attended Seminar exactly between S and O
4) P attended Seminar on Tuesday in Paris
5) None of the given statements is true

Key

1-3	7-1	13-2	19-3	25-1
2-3	8-4	14-1	20-1	26-3
3-1	9-3	15-3	21-5	27-1
4-3	10-5	16-5	22-2	28-4
5-2	11-3	17-1	23-3	29-5
6-4	12-2	18-5	24-4	30-2.

(మిగతా ప్రశ్నలు రేపటి పేజీల్లో)

Mail your feedback to..
pratibhadesk@eenadu.net

హాయ్! బుజ్జీ!!

కృష్ణా ముకుందా మురారీ!

చిన్ని కన్నయ్య పుట్టిన రోజు కృష్ణాష్టమి. ఈ పండగ వచ్చిందంటే మన దేశమంతా సందడే సందడి. వీధి వీధినా ఉట్లు కొడుతూ, గోపాలుణ్ని భక్తిగా ఆరాధిస్తూ అన్ని చోట్లా వేడుకలే. ఈ సందర్భంగా కృష్ణుడికి సంబంధించిన కొన్ని విశేషాలు తెలుసుకుందామా!



ఎత్తైన గుడి!

- ప్రపంచంలోనే ఎత్తైన కృష్ణుడి గుడిగా 'బృందావన చంద్రోదయ మందిర్' రికార్డులకెక్కింది.
- దీని ఎత్తు 700 అడుగులు అంటే దాదాపు 70 అంతస్తుల భవనమంత ఎత్తు.
- ఇదున్నది ఉత్తర్‌ప్రదేశ్‌లోని బృందావన్‌లో.
- 2014లో ప్రారంభమైన దీని నిర్మాణం మరికొంత కాలంలోనే పూర్తికానుంది.
- పండగ సందర్భంగా ఇక్కడి రాధాకృష్ణుల విగ్రహ మూర్తులకు భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తారు.



శ్రీకృష్ణునికీ ఉందో మ్యూజియం

- ఈ మ్యూజియం పేరు 'శ్రీకృష్ణ సంగ్రహాలయ్.'
- హరియాణాలోని కురుక్షేత్రలో ఉంది.
- రకరకాల కృష్ణుడి ప్రతిమల్ని ఇక్కడ చూడొచ్చు. కళాకారులు వేసిన కళాఖండాలు ఓవైపు కనువిందు చేస్తాయి. శిలలతో చెక్కిన శిల్పాలొకవైపు; మట్టి, కంచుతో తయారుచేసిన రకరకాల విగ్రహాలు మరోవైపు దర్శనమిస్తాయి.
- అర్జునుడికి కృష్ణుడు భగవద్గీతను బోధించడం, అంపశయ్యపై ఉన్న భీష్ముడు... లాంటి మహాభారతంలోని సన్నివేశాలు ఇక్కడ నిలువెత్తు బొమ్మల రూపంలో కనువిందుచేస్తాయి.

మీకు తెలుసా?

- ఈ పండగను మనతోపాటు నేపాల్, బంగ్లాదేశ్, ఫిజి, పాకిస్థాన్... దేశాల్లోనూ చేసుకుంటారు.

చేత వెన్నముద్ద!

- చిన్ని కృష్ణుడి వెన్న ముద్ద తమిళనాడులోని మహాబలిపురంలో ఉంది.
- వాస్తవానికి ఇది ఓ పెద్ద రాయి. దీని పేరే 'కృష్ణుని వెన్న ముద్ద'.
- కన్నయ్య ఓసారి అమ్మ మజ్జిగ కుండలోని వెన్నముద్దను దొంగిలించి తెచ్చాడని, అదే ఇక్కడ రాయి రూపంలో మారిందని చెబుతారు.



- దాదాపు ఆరు మీటర్ల ఎత్తు, ఐదు మీటర్ల వెడల్పు ఉన్న ఇది 250 టన్నులకు పైగా బరువుంటుందట.
- పూర్తిగా ఏటవాలు ప్రదేశంలో కొంచెం మాత్రమే భూమిపై ఆనుకుని ఉంటుందిది. చూస్తే అమ్మో కిందికి దొర్లి పడిపోతుందేమోనని భయమేస్తుంది. అలా ఎప్పుడైనా జారిపోతుందేమోనని దీన్ని ఇక్కడి నుంచి కదల్చడానికి చాలా ప్రయత్నించారు. 1908లో ఒకసారి ఏడు ఏనుగులతో దీన్ని పక్కకి లాగించారు. అంతకంటే ముందు పల్లవ రాజైన నరసింహ వర్మన్ సైతం దీన్ని జరిపించేందుకు ప్రయత్నించారు. అయితే 1200 ఏళ్లుగా ఇది ఒక్క అంగుళమైనా కదలకుండా అలానే ఉంది.



ఐదు తేడాలు కనుక్కోండి





కలలుకంటూ కూర్చుంటే పని అణువంతైనా ముందుకు సాగదు, కష్టపడితేనే పూర్తవుతుంది
- భగవద్గీత

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- flute = వేణువు
- నవనీతం = తాజావెన్న

నవ్వుల జల్లులు!

మొదటివ్యక్తి: నాలుగో నెంబరు ప్లాట్‌ఫారానికి ఎలా వెళ్లాలండీ?
రెండో వ్యక్తి: ప్లాట్‌ఫారం టిక్కెట్టు కొనుక్కుని!
- ***దండెం రాజయ్య,*** *డోర్నకల్*

టీచర్: గోపీ అదేంటి? సగం పుస్తకం చింపేశావు?
గోపి: మీరే కదా టీచర్ పొదుపుగా ఉండాలన్నారు. అందుకే మరో సగం ఇంట్లో దాచా.
- ***ఎం. లింగమూర్తి,*** *నల్లగొండ*

చిలిపి ప్రశ్న

వేగంగా పరిగెత్తే నది?
- రెడ్డి రామలక్ష్మి, కాకినాడ

చెప్పగలరా?

మాటలో ఉన్నా కానీ ఆటలో లేను,
ధరంలో ఉన్నా కానీ వరంలో లేను,
ఆవులో ఉన్నా కానీ ఆకులో లేను,
పాడులో ఉన్నా కానీ పాములో లేను.
ఇంతకీ నేనెవరో చెప్పగలరా?

కృష్ణయ్య నామాలు

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

L	H	R	S	H	I	K	E	S	H	A
Y	M	A	F	X	Y	T	Q	Y	Q	P
Z	U	L	C	T	R	V	K	A	H	A
F	R	Z	L	Y	G	N	D	M	R	R
P	L	M	U	K	U	N	D	A	D	M
T	I	G	N	L	I	T	D	L	B	A
Z	D	G	F	V	M	O	A	V	L	D
X	H	L	O	C	M	R	Z	R	D	H
K	A	G	G	A	Y	K	R	L	G	A
L	R	Q	D	C	N	R	M	D	G	V
M	A	D	H	U	S	U	D	A	N	A

GOVINDA, MUKUNDA, HRSHIKESHA, MADHAVA, MURLIDHARA, ACYUTA, DAMODARA, MADHUSUDAN

కిట్టయ్యవే అన్నీ!

ఇక్కడున్న సినిమా పేర్లు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి.

శ్రీకృష్ణ పాండవీయం, శ్రీకృష్ణ విజయం, శ్రీకృష్ణ సత్య, శ్రీకృష్ణమాయ, శ్రీకృష్ణతులాభారం, కృష్ణ లీలలు. ముకుంద, మురారి, గోపాల గోపాల, కన్నయ్యకిట్టయ్య, శ్రీకృష్ణార్జునయుద్ధము

గో	శ్రీ	కృ	ష్ణ	స	త్య	శ్రీ	ము
పా	కృ	ష్ణ	కు	క	ణి	రా	ద్ధ
ల	ష్ణ	లీ	య	న్న	రి	శ్రీ	యు
గో	తు	ల	మా	య్య	ము	కృ	న
పా	లా	లు	ష్ణ	కి	కుం	ష్ణ	ర్జు
ల	భా	రా	కృ	ట్ట	ద	వి	ష్ణా
రు	రం	ధ	శ్రీ	య్య	స	జ	కృ
శ్రీ	కృ	ష్ణ	పాం	డ	వీ	యం	శ్రీ

జవాబులు: **చిలిపిప్రశ్న:** గంగా! **చెప్పగలరా:** మాధవుడు
ఐదు తేడాలు కనుక్కోండి: మురళి, నెమలీక, వెన్న, కుండ, కడియం

అంగన్‌వాడీల బలోపేతానికి కృషి



మాట్లాడుతున్న మాలె శరణ్యారెడ్డి

నాగార్జునసాగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయడానికి కృషి చేయనున్నట్లు మహిళ, స్త్రీ, శిశు సంక్షేమ సూర్యాపేట, నల్గొండ జిల్లాల ఆర్గనైజర్ మాలె శరణ్యారెడ్డి అన్నారు. ఆదివారం సాగర్‌లో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళ, స్త్రీ, శిశు సంక్షేమశాఖ అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తుందన్నారు. రాష్ట్రంలో సొంత భవనాలు లేని అంగన్‌వాడీ కేంద్రాలకు త్వరలోనే నూతన భవనాలను ఏర్పాటు చేయడం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అంగన్‌వాడీ నిర్వహణ విషయంలో అంగన్‌వాడీ కార్యకర్తలు కచ్చితంగా సమయపాలను పాటించాలని, పిల్లలకు పోషకాహారం అందచేయడంలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు తమపై నమ్మకం ఉంచి పెద్ద బాధ్యతను అప్పగించినందకు నిజాయితీగా పనిచేసి నమ్మకాన్ని రుజువు చేసుకుంటామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా తయారు చేయడానికి ముఖ్యమంత్రి ఇరవైనాల్గు గంటలు కృషి చేస్తుంటే కాంగ్రెసు నాయకులు అడ్డుపడుతూ, అర్థంలేని ఆరోపణలు చేయడం వారి అజ్ఞానాన్ని తెలియచేస్తుందని, కాంగ్రెసు నాయకులు ముఖ్యమంత్రి, తెరాస నాయకులపై లేనిపోని ఆరోపణలు చేస్తే తగిన గుణపాఠం చేపుతామని అన్నారు. ఈ సమావేశంలో తెరాస నాయకులు ఎడవల్లి విజయేందర్‌రెడ్డి, కర్ణ బ్రహ్మానందరెడ్డి, ఎక్కలూరి శ్రీనివాసరెడ్డి, సుధీర్‌కుమార్, వల్లభరెడ్డి, శేఖరాచారి, మసీదురాము, లక్ష్మణ్, మందశాంత, రమేష్‌గౌడ్, విజయ, చాంద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: స్పెషల్ ఆరాధన శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా ద్వారకలోని శ్రీకృష్ణ ఆలయ విశేషాలు, బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ ప్రత్యేక ప్రవచనం 'శ్రీకృష్ణ శరణంమమ', 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: స్పెషల్ శుభమస్తు: అనుకున్నపనులు జయప్రదం కావాలంటే శ్రీకృష్ణుడిని ఎలా పూజించాలి...? బ్రహ్మశ్రీ చాగంటి విశేష ప్రవచనం? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: ఆడుతూ పాడుతూ... (శ్రీకాంత్, గాయత్రి).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ అభి'రుచి': ఘుమఘుమలు 'గసగసాలరైస్', మీచేతివంట 'మూంగ్‌దాల్ కోఫ్తాకర్రీ', 'కొబ్బరి పెసరపొంగలి', జస్ట్ ఎమినిట్ 'పల్లీపోహ' తయారు చేసే విధానం. ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00:వసంతం(డైలీ సీరియల్), 04-30: ఢీ 10 (సుప్రీండాన్స్‌షో) (రిపీట్), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఆలీతో సరదాగా: హీరోయిన్ రకుల్‌ప్రీత్‌సింగ్‌తో.., 10-30: సినీవారం: (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 మైకేల్ మదన్ కామరాజు రిపీట్
01:15 ది బ్రేకప్ కన్సల్టెంట్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యో రామ రిపీట్
03:30 హంగామా రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 ఈ-జంక్షన్
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యో రామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
- ★ డా.ఈటీవీ – (ఉ.6:30, 11:00, మ. 3:30, సా. 7:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 11:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా. 5:00, రా. 10:30)
- ★ అమృతం (ఉ.8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ – (ఉ.8:30, మ. 01:00, రా. 8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, మ. 03:00, సా. 4:00, రా. 9:00)
- ★ ఆయుష్ (ఉ.9:30)
- ★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (ఉ.10:00)
- ★ అందరికి ఆరోగ్యం (ఉ.10:30)
- ★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
- ★ హెల్దీ డయాబెటిక్ - (మ. 1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (మ. 2:00, రా. 7:00)
- ★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (మ. 2:30, రా. 9:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: ముద్దమందారం (ప్రదీప్, పూర్ణిమ), 10-00: మార్నింగ్ షో: గోవుల గోపన్న (ఏఎన్నార్), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: శ్రీవారికి ప్రేమలేఖ (నరేశ్, పూర్ణిమ), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: అనుబంధం (ఏఎన్నార్, సుజాత), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: శ్రీకృష్ణావతారం (ఎన్టీఆర్), 10-00: సెకండ్‌షో: అమాయకుడు కాదు అసాధ్యుడు (కృష్ణ).

ఈటీవీ అభిరుచి

కృష్ణాష్టమి స్పెషల్

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోవా ఉండల పాయసం & చుక్కకూర పెరుగు వడలు, ఉ.6.30: టేస్ట్ ఆఫ్ ఇండియా - తిల్ గుల్ వాడి & మటర్ కారాంజీ, ఉ.7.00: వావ్ ఏమి రుచి – టమోట సాస్ & ఇటాలియన్ పాస్తా, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – అంజీర్ కొబ్బరి బర్ఫీ & పప్పు చెక్కలు, ఉ.9.30: మమ్మీస్ కిచెన్ – రాగి లడ్డులు, ఉ.9.45: ప్రముఖ గేయ రచయిత రఘు కుంచె తో "చట్‌పట్" – జామకాయ పచ్చడి, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – బ్రౌన్ రైస్ కిరాన్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – రాగి కుడుములు, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - వెన్న ఉండలు & శ్రీ ఖండ్, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - అంజీర్ ఆల్మండ్ కి కట్లీ, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – అటుకుల ప్రసాదం విత్ జబర్దస్త్ ఆర్టిస్ట్ నిహాంత్, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - ధనియ బర్ఫీ, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - అరికెల పాయసం, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (స్కివర్స్ స్పెషల్) – చికెన్ పెప్పర్ స్కివర్స్ & ఫ్లావర్డ్ యోగర్ట్ అసోర్టెడ్ వెజిటబుల్స్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఓట్స్ పాయసం, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – ట్రెస్ లిచి, మ.2.15, రా.10.30: చెఫ్స్ స్పెషల్ – మెంతి పులిహోర, మ.2.30: చోటా షెఫ్ – స్వీట్ పోహా, మ.3.15: ఈవారం – మిక్స్డ్ రవ్వ కిచిడి, సా.5.15: స్నాక్స్ – చిట్టి ఆవడలు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ కృష్ణాలయం, ఉడిపి, కర్ణాటక, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ కృష్ణాలయం, ఉడిపి, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం,10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 14-08-2017

SVBC: **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం - నిత్య పూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తోమాలసేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - శివుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 గోపాలుడే గోవిందుడు, 03-30 విష్ణుపురాణం, **సాయంత్రం:** 04-30 శ్రీమహాలక్ష్మి వైశిష్ట్యం - మైలవరపు శ్రీనివాసరావు, 05-00 లైవ్ ఎస్.డి.సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 భక్తిచైతన్యం, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 శ్రీకృష్ణ ఆలయ వైభవం, 09-30 శ్రీ కృష్ణతత్వం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీకృష్ణ జయంతి - వద్దిపర్తి.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీశివసహస్రం, 06-30 నమకంచమకం, 07-00 అర్చన, 07-30 శ్రావణసోమవార వైభవం (లైవ్), 08-00 పుణ్యక్షేత్రం, 08-30 లక్ష్మీవైభవం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శివస్తోత్రం, 05-30 శ్రీశివసహస్రం, 06-00 నమకంచమకం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 భజరే నందబాలం, 08-30 హరే రామ.. హరే కృష్ణ, 09-00 శ్రీకృష్ణతత్వం, 09-30 ద్వారక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు: **ఉదయం:** 07-30 ఓంకారం, 08-00 సినిమా: తడాఖా, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్‌రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: బాబు బంగారం.

మా: **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు, 08-30 ఫన్‌టైమ్, 09-00 సినిమా: చూడాలని ఉంది, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్‌బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌బాస్ రిపీట్, 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్‌బాస్, 10-30 బిగ్‌బాస్ రిపీట్.

GEMINI: **ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: మేజర్ చంద్రకాంత్, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావు (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: శౌర్యం, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వునాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు. 10-00 సినిమా: పటాస్.

HBO: **ఉదయం:** 06-00 ఎనీగివెన్ సన్‌డే, 08-22 ఎంపైర్ ఆఫ్ ది సన్, 11-04 10000 బీసీ, 12-59 విస్కీ ట్యాంగో ఫాక్స్‌ట్రాట్, **మధ్యాహ్నం:** 12-14 గెట్ స్మార్ట్, 02-47 కుంగ్ ఫూ పాండా, **సాయంత్రం:** 04-21 13 అవర్స్, **రాత్రి:** 09-00 మిషన్ ఇంపాజిబుల్ రోగ్ నేషన్, 11-22 షావొలిన్ సాకర్.


పత్తిని ప్రస్తుతం ఆశిస్తున్న తెగుళ్లు - నివారణ చర్యలు

ప్రస్తుతం పత్తిని ఆశిస్తున్న తెగుళ్లను గుర్తించి, నివారణకు చర్యలు చేపట్టడం ద్వారా అధిక దిగుబడులు పొందే అవకాశం ఉందని వైరా కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ జే.హేమంత్ కుమార్, డాక్టర్ ఎన్.కిశోర్‌కుమార్ తెలిపారు.

వేరుకుళ్లు తెగులు: భూమిలో తేమ అధికంగా ఉన్నప్పుడు, వర్షం బాగా పడి ముంపునకు గురైనప్పుడు ఈ తెగులు వ్యాప్తి చెంది, లేతాకులు పసుపు రంగుకు మారి ఎండిపోతాయి. ఈ తెగులు పంట అన్ని దశల్లో ఆశిస్తుంది. అర్ధంతరంగా మొక్క పూర్తిగా ఎండిపోవటం దీని లక్షణం. ఒక్క రోజులోనే మొక్క ఎండిపోతుంది. తెగులు తీవ్రమైనప్పుడు వ్యాధి సోకిన మొక్కలు పొలంలో గుంపులుగా ఎండిపోతాయి. దీని నివారణకు, ముందు జాగ్రత్త చర్యగా.. వేసవి కాలంలో పొలాన్ని లోతుగా దున్నాలి. పొలంలో సేంద్రియ పదార్థాన్ని, పశువుల ఎరువును ఎక్కువగా వాడాలి. సిఫారసు మేరకు పొటాష్ ఎరువులను తప్పక వాడాలి. కిలో విత్తనానికి 2 గ్రా. కార్బండజిమ్ లేదా 10 గ్రా. ట్రైకోడెర్మావిరిడితో విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి. కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా. లేదా కార్బండాజిమ్ 1 గ్రా. లీటరు నీటికి కలిపిన ద్రావణాన్ని తెగులు సోకిన మొక్కల మొదళ్ల చుట్టూ నేలపై పోయాలి. అంతర పంటల సాగుతో కూడా తెగులు తీవ్రతను తగ్గించవచ్చు. పత్తి విత్తే సమయాన్ని మార్చి కూడా తెగుళ్ల బారి నుంచి పంటలను కాపాడుకోవచ్చు.

ఎండు తెగులు: పత్తిని ఆశించే ఎండు తెగులుకు ఫ్యుజేరియం, వర్టిసీలియం వంటి శిలీంద్రాలు ప్రధాన కారణం. పంటను ఫ్యుజేరియం వడలు తెగులు ఆశించినప్పుడు తెగులు సోకిన మొక్కల ఆకులు వాడిపోయి మొదట ఈనెల మధ్య పసుపు రంగుకు తర్వాత ఎర్రగా మారి ఆకుల కింది నుంచి పైకి ఎండుకుంటూ రాలిపోతాయి. ఈ తెగులు పుష్పించే దశలో ఎక్కువగా కన్పిస్తుంది. కాండాన్ని చీల్చి చూస్తే లోపల నల్లని బూజుతో చారలు కన్పిస్తాయి.

ఆకుమచ్చ తెగులు: పత్తి పంటను ఆశించే తెగుళ్లలో ఆకుమచ్చ తెగులు ప్రధానమైనది.



పత్తి ఆకుపై బ్యాక్టీరియా తెగులు మచ్చలు

ఆల్టర్‌నేరియా, సెర్కోస్పోరా, హెల్మింథోస్పోరియం, శిలీంద్రజాతులు, జాంతోమోనాస్ ఆకుముడత బ్యాక్టీరియా నల్లమచ్చ తెగులు, బ్యాక్టీరియా ఆకుమాడు తెగులు ప్రధానమైనవి.

ఆల్టర్‌నేరియా ఆకుమచ్చ తెగులు: ఆశించిన మొక్కల ఆకుల మీద గోధుమరంగు మచ్చలు వలయాకారపు సుడులుగా ఏర్పడతాయి. తెగులు ఉధృతి అధికంగా ఉన్నప్పుడు తర్వాత దశలో కాయల మీద కూడా మచ్చలు ఏర్పడతాయి.

సెర్కోస్పోరా ఆకుమచ్చ తెగులు: ఆకుల మీద ముదురు గోధుమ రంగులో గుండ్రని మచ్చలు ఏర్పడి చుట్టూ ఎరుపు రంగు కలిగి మధ్యభాగం తెల్లగా ఉంటుంది. ఈ తెగులు ఎక్కువగా ముదురు ఆకుల మీద పంట చివరి దశలో కన్పిస్తుంది.

హెల్మింథో స్పోరియం ఆకుమచ్చ తెగులు: ఈ తెగులు సోకిన ఆకుల మీద తేలికపాటి గోధుమరంగు గుండ్రని మచ్చలు ఏర్పడి, మధ్య భాగం బూడిద రంగుతో, చుట్టూ ఎర్రటి అంచులు ఏర్పడతాయి. తెగులు తీవ్రమైనప్పుడు వ్యాధి సోకిన ఆకుల మధ్యలో ఆకారం లేనటువంటి తూటాల వంటి రంధ్రాలతో రాలిపోతాయి.

ఆకుమచ్చ తెగుళ్ల అదుపు: తెగులు ఆశించిన భాగాలను పీకి నాశనం చేయాలి. లీటరు నీటికి ప్రొపికొనజోల్ 1 మి.లీ. లేదా కాప్టాన్ + హెక్సాకొనజోల్ 1 గ్రా. 2-3 సార్లు 15 రోజుల వ్యవధిలో పిచికారీ చేయాలి. పొలాన్ని ఎప్పటికప్పుడు కలుపు మొక్కలు లేకుండా శుభ్రంగా ఉంచాలి. తప్పనిసరిగా నత్రజని పొటాష్ ఎరువులను సిఫారసు మేరకు అందించాలి.

బ్యాక్టీరియా నల్లమచ్చ తెగులు: మొక్క వివిధ దశల్లో వివిధ రూపాల్లో కన్పిస్తుంది. ఆకులపై కోణీయాకారంలో నూనె రంగు మచ్చలు ఏర్పడి తర్వాత నల్లగా మారి మూడో దశలో ఆకుల ఆనెల ద్వారా తెగులు వ్యాపించి నల్లగా మారుతుంది. తెగులు ఉధృతంగా ఉన్నప్పుడు కొమ్మలకు కూడా వ్యాపించి కొమ్మలు నల్లగా మారతాయి. దీనినే బ్లాక్ ఆర్మ్ అని పిలుస్తారు. తెగులు ఉధృతి ఎక్కువైతే ఆకు పండి రాలిపోతుంది. తెగులు పువ్వులకు, కాయలకు సోకినప్పుడు పరిపక్వత చెందకుండానే రాలిపోతాయి.

ఈ తెగులు నివారణకు.. తెగులు సోకిన మొక్కలను, పీకి నాశనం చేయాలి. పొలంలో కలుపు మొక్కలు లేకుండా చూడాలి. కిలో విత్తనానికి 10 గ్రా. సుడోమోనాస్ ఫ్లోరెసెన్స్‌తో విత్తనశుద్ధి చేయాలి. ఉధృతిని బట్టి 3-4 సార్లు 15 రోజుల వ్యవధిలో 10 లీ. నీటికి స్ట్రెప్టోసైక్లిన్ లేదా పోషామైసిన్ 1 గ్రా., + కాపర్ ఆక్సీక్లోరైడ్ 30 గ్రా. కలిపి పిచికారీ చేయాలి.

–న్యూస్‌టుడే, ఖమ్మం (వ్యవసాయం)



..తమరి రాక మాకెంతో సంతోషం సుమండీ

- నూతన జిల్లా కేంద్రాల్లో రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహాలు
- భువనగిరి, సూర్యాపేటకు మంజూరు
- రూ.2.20 కోట్ల చొప్పున కేటాయింపు

భువనగిరిలో నైజాం కాలంలో నిర్మితమైన అతిథి గృహ భవనం



భువనగిరి, న్యూస్‌టుడే

కొత్తగా ఏర్పాటైన జిల్లా కేంద్రాల్లో నూతన అతిథి గృహాల నిర్మాణానికి ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఈ మేరకు నిధులు కూడా మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయగా రహదారులు, భవనాల శాఖ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 14 జిల్లాల్లో వీటి నిర్మాణానికి సదరు శాఖ జీవో ఆర్టీ నెంబర్ 319 ద్వారా రూ. 36.20 కోట్లు మంజూరు చేస్తూ గత జూన్‌లో ఉత్తర్వులు జారీ చేసింది. భువనగిరి, సూర్యాపేట జిల్లా కేంద్రాల్లో నూతన అతిథిగృహాల నిర్మాణాలకు రూ. 2.20 కోట్ల చొప్పున నిధులు కేటాయించారు. ఆధునిక హంగులతో ఇవి నిర్మితం కానున్నాయి. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అధికారులు స్థల సేకరణ, ప్రతిపాదనలు సిద్ధంచేసే పనిలో నిమగ్నమయ్యారు. రెవెన్యూ డివిజన్ కేంద్రాలుగా ఉన్న భువనగిరి, సూర్యాపేటలో ఇప్పటికే ఆర్‌అండ్‌బీ అతిథిగృహాలు ఉన్నాయి. జిల్లా కేంద్రాలుగా మారడం, జాతీయ రహదారిపై ఉన్నందున ప్రముఖుల రాకపోకలు తరుచూ ఉంటుండడంతో అదనంగా వీటిని నిర్మించాలని ప్రభుత్వం సంకల్పించింది. ఆయా ప్రాంతాల్లో సదరు శాఖకు సొంత స్థలాలు ఉన్నందున వాటిల్లోనే నిర్మించేందుకు ఆ శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. త్వరలోనే టెండర్లు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

నాలుగు సూట్లతో..

భువనగిరి, సూర్యాపేటలో నాలుగు సూట్లతో అతిథిగృహాలను నిర్మించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. విశాల ప్రాంగణంలో అన్ని వసతులతో నిర్మాణాలు చేపట్టనున్నారు. ఇందుకు సంబంధించిన డిజైన్లు, అంచనాలను తయారు చేస్తున్నారు.

★ భువనగిరిలో నైజాం కాలంలోనే సుమారు నాలుగు ఎకరాల స్థలంలో ఇన్‌స్పెక్షన్ బంగ్లా నిర్మితమైంది. విశాలమైన డైనింగ్ హాల్, అధునాతమైన రెండు సూట్లు ఉన్నాయి. పురాతన భవనం అయినప్పటికీ కొద్దిపాటి మరమ్మతులతో ఆధునిక వసతులతో సుందరంగా తీర్చిదిద్దారు. ఆవరణలో మొక్కలు నాటడంతో పచ్చదనంతో ఆహ్లాదకరంగా ఉంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎక్కడా ఇలాంటి వసతులున్న భవనం లేదు. పాతదాని జోలికి వెళ్లకుండా అదనంగా ప్రభుత్వం మంజూరు చేసిన నాలుగు సూట్ల భవన నిర్మాణానికి అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. అతిథి గృహానికి ఉన్న రెండెకరాల స్థలంలో ముందు భాగాన కొత్త దాని నిర్మాణానికి ప్రతిపాదించినట్లు ఆర్‌అండ్‌బీ భువనగిరి డీఈ సత్యనారాయణరెడ్డి 'న్యూస్‌టుడే'కు తెలిపారు. యాదాద్రి పుణ్యక్షేత్రం మార్గమధ్యలో ఉండడం, హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారిపై ఉండడంతో వీఐపీల తాకిడి అధికంగా ఉన్నందున అదనంగా భవనం నిర్మించక తప్పడం లేదన్నారు. రూ. 2.20 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసినప్పటికీ ఈ నిధులు సరిపోనందున అదనంగా మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు.

★ సూర్యాపేటలో ప్రస్తుత ఆర్‌అండ్‌బీ అతిథిగృహం సరిపోవడంలేదు. సుమారు ఎకరం స్థలంలో ఉంది. ప్రస్తుతానికి రెండు సూట్లు ఉన్నాయి. అదే స్థలంలో ప్రభుత్వం కేటాయించిన నిధులతో నాలుగు సూట్ల భవనాన్ని నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపినట్లు అక్కడి డీఈ మహిపాల్‌రెడ్డి తెలిపారు. ప్రస్తుత భవనాన్ని కూల్చివేసి కొత్త భవనాన్ని నిర్మించేందుకు ప్రతిపాదించారు. టెండర్లు పూర్తయి గుత్తేదారుతో ఒప్పందం కుదిరిన నాటి నుంచి ఏడాదిలోపు అతిథి గృహాలు రూపొందనున్నాయి.


సూర్యాపేటలోని ఆర్ అండ్ బీ అతిథిగృహం




నీటి కళ.. మూసీ ఇలా

637 అడుగులకు పెరిగిన నీటిమట్టం

మూసీ ప్రాజెక్టు (కేతేపల్లి), న్యూస్‌టుడే: జిల్లాలో నాగార్జునసాగర్ తర్వాత రెండో పెద్ద జలాశయంగా ఉన్న మూసీ జలాశయం నీటి మట్టం ఆదివారం 637 అడుగులకు చేరుకుంది. ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు 5000 క్యూసెక్కుల వరదనీరు జలాశయంలోకి వచ్చి చేరుతోంది. మూసీ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 645 అడుగులు. జలాశయం పూర్తిస్థాయి నీటినిలువ సామర్థ్యం 4.4 టీఎంసీలు కాగా ప్రస్తుతం 2.4 టీఎంసీల నీరు జలాశయంలోకి చేరిందని మూసీ ప్రాజెక్టు ఇంజినీర్ ఎన్. రమేష్ తెలిపారు. మరో రెండు టీఎంసీల నీరువస్తే ప్రాజెక్టు పూర్తిగా నిండుతుంది. ప్రాజెక్టులో నీటిమట్టం పెరుగుతుండటంతో నీటిపారుదల శాఖ అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. మూసీ నిండుతుండడంతో ఆయకట్టు రైతుల్లో ఆనందం వ్యక్తమవుతుంది.



637 అడుగులకు చేరిన మూసీ నీటిమట్టం



వర్షపునీటితో కళకళలాడుతున్న మూసీ జలాశయం

నూతన జిల్లాల్లో ఎస్పీ భవన నిర్మాణాలకు శ్రీకారం

నల్గొండ పురపాలిక ,న్యూస్‌టుడే: రాష్ట్ర పోలీస్ శాఖను పటిష్ఠపరచాలనే ఉద్దేశంతో నూతనంగా పోలీస్ భవన నిర్మాణాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలంగాణ రాష్ట్ర పోలీస్ గృహనిర్మాణ సంస్థ ఛైర్మన్ కె.దామోదర్ అన్నారు. ఆదివారం నల్గొండలోని ఎస్పీ కార్యాలయ సమావేశ మందిరంలో విలేకరులతో మాట్లాడారు. కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లాల్లో ఎస్పీ కార్యాలయాలతో పాటు అవసరమైన ప్రాంతాల్లో ఠాణాల భవన నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. రూ. 12కోట్లతో సూర్యాపేట, సిరిసిల్ల, మెదక్ ఎస్పీ కార్యాలయాలను నిర్మించేందుకు టెండర్ల ప్రక్రియ ప్రారంభించినట్లు పేర్కొన్నారు. సూర్యాపేటలో స్థల సమస్య నెలకుందన్నారు. రూ. 15 కోట్లతో రామగుండం, సిద్ధిపేట కమిషనర్ కార్యాలయ భవనాలను నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని చెప్పారు. నల్గొండ జిల్లాలో రూ. 12 కోట్లతో నూతన పోలీస్‌సేషన్ల నిర్మాణాలు, 10 విశ్రాంతి గదులు ఏర్పాటుచేశామని వెల్లడించారు. పోలీసులు నివాసం ఉండేందుకు క్వార్టర్లకు మరమ్మతులు చేయడంతోపాటు కొన్నిచోట్ల కొత్తగా నిర్మించేందుకు ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేస్తుందన్నారు. సమావేశంలో ఏఆర్ ఓఎస్‌డీ శ్రీనివాసరావు, కార్పొరేషన్ ఈఈ తులసీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దామోదర్

సాగరమంతా సందడి



హిల్‌కాలనీ లాంచీ స్టేషన్ వద్ద పర్యాటకులు

నాగార్జునసాగర్, న్యూస్‌టుడే: నాగార్జునసాగర్ హిల్‌కాలనీ లాంచీస్టేషన్ వద్ద ఆదివారం పర్యాటకులతో సందడి నెలకొంది. శనివారం నుంచి వరుసగా నాలుగురోజులు సెలవు దినాలు రావడంతో సాగర్ సందర్శనకు వచ్చే పర్యాటకుల సంఖ్య అధికమైంది. ఆదివారం నాగార్జునకొండను సందర్శించిన పర్యాటకులలో హైదరాబాదును వచ్చిన వారు అధిక సంఖ్యలో ఉన్నారు. హిల్‌కాలనీ లాంచీ స్టేషన్ నుంచి నాగార్జునకొండకు తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ లాంచీలను మూడు ట్రిప్పులను నిర్వహించారు. ఆకాశమంతా మబ్బులు పడటంతో వాతావరణం ఆహ్లాదకరంగా ఉండటంతో పర్యాటకులు జలాశయం వద్ద స్వీయ చిత్రాలు తీసుకోవడం కనిపించింది. ఆదివారం పర్యాటక సంస్థకు రూ. 75వేల ఆదాయం వచ్చింది. ఆదివారం ఉదయం నుంచి సాగర్‌లో వర్షం చిరుజల్లు పడుతుండటంతో లాంచీ స్టేషన్ వద్ద పర్యాటకులు కూర్చోవడానికి ఇక్కట్లు పడ్డారు. మరుగుదొడ్ల సౌకర్యం లేక ఇబ్బందులు కొనసాగాయి. పర్యాటకులు వచ్చి వాహనాలతో డౌన్‌పార్కు ముత్యాలమ్మ దేవాలయం మైదానం నిండిపోయింది.



స్వీయ చిత్రం తీసుకుంటున్న పర్యాటకురాలు



నాగార్జునకొండకు కుటుంబసభ్యులతో వెళ్తున్న పర్యాటకులు